ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**


సోమవారము, మార్చి 17, 2008

12 వ శా. స. XIII స. వాల్యూం -- V నంబరు -- 1

శక సంవత్సరము - 1929, ఫాల్గుణం - 27

**MONDAY, THE 17TH MARCH, 2008**

**12 L.A. XIII S. VOL-- V No. - 1**

**27 - Phalgun, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాధ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ.సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదమూడవ సమావేశము : ఇరవై ఐదవరోజు)
**సోమవారము, మార్చి 17, 2008**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధము-1)

3. ప్రకటన

బి.జె.పి. శాసనసభ్యుడు శ్రీ జి. కిషన్ రెడ్డి అరెస్టు మరియు విడుదల గురించి

4. 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై పన్నెండవరోజు ఓటింగు

5. వివరణ

ఎస్సి., ఎస్టి., బిసి., మైనారిటీస్, మహిళ, వికలాంగుల కార్పొరేషన్ల లబ్దిదారుల కోసం ప్రతిపాదించిన మార్జిన్‌మనీ రుణం మాఫీపై - గౌరవ ముఖ్యమంత్రి గారి వివరణ

6. 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై పన్నెండవరోజు ఓటింగు(కొనసాగింపు)

----------------

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానములను గురించి

MR. SPEAKER: Adjournment motions have been received today.

The first adjournment motion given notice of by Sri Errabelli Dayakar Rao Garu and others regarding non-filling up of vacant posts of Village Secretaries and to take measures to regularise the services of NMRs, part-time Bill Collectors, Village Servants, who are working years together in Gram Panchayats in the State, is disallowed.

The second adjournment motion given notice of by Sri Nomula Narsimahaih Garu and others regarding non-payment of salaries and wages months together to the workers who are working as NMRs, part-time and full-time contingent workers in Gram Panchayats in the State, is disallowed.

The third adjournment motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding regularisation of the services of the employees who have completed five years of service and are working as NMRs, daily wages, part-time, contingent and Bill Collectors in Gram Panchayats, is disallowed.

The fourth adjournment motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding the delay in the sanctioned schemes for the modernisation of slaughter houses in the twin cities of Hyderabad and Secunderabad, is disallowed.

The fifth adjournment motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to evolve an action plan to find a permanent solution for remunerative price to the agricultural produce to prevent the ryots from falling a prey to agricultural debts finally leading to their suicides, is disallowed.

The sixth adjournment motion given notice of by Sri Komoreddi Ramlu Garu regarding payment of stipend to all junior advocates on par with the Karnataka Government and providing house sites to the deserving lawyers, establishment of a sub-Court at Metpalli and Supreme Court Bench at Hydeabad, is disallowed.

The last adjournment motion given notice of by Sri L.Raja Rao Garu regarding non-distribution of state wealth to all communities and all regions equally causing severe despair among the people in the State, is disallowed.

Very wide ranging issues have come up with adjournment motions.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)ః ఈనాడు 70 వేల మంది పని చేస్తున్నారు, వీళ్లంతా అట్టడుగున వున్న వాళ్లే . మీ నియోజకవర్గంలో, మా నియోజకవర్గంలో ఊడుస్తున్నారు, పారిశుద్ధ్యం పనులు చేస్తున్నారు. వీరి పట్ల ప్రభుత్వానికి ఏమైనా కన్‌సర్న్ వుందా? ప్రభుత్వానికి సీరియస్‌నెస్సే లేదు.

SRI AKBARUDDIN OWAISI (Chandrayangutta): Sir, the Chengicherla Slaughter House is being privatized. Earlier, amount was sanctioned for modernization of the slaughter house. Now, it is proposed to be leased out to private firms as in the case of

GMR Company. How can the poor people go there? Please arrange to call a meeting with the Minister for MA&UD and Animal Husbandry.

MR.SPEAKER: Your concern is about the minority youth being employed in that activity. The Minister would be replying today on the demands. On that aspect you can seek clarification from the Minister and he will confirm on that.

శ్రీ చాడ వెంకటరెడ్డి (ఇందుర్తి) : సార్, గ్రామ పంచాయతీలలో స్వీపర్స్, కారోబార్స్ తదితరులు చాలా మంది చాలా సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు, వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు.

SRI AKBARUDDIN OWAISI: Sir, it is not a minorities' issue. Minister for Municipal Administration & Urban Development and Minister for Animal Husbandry may call for a meeting to discuss the Chengi Cherla Slaughter House issue.

MR.SPEAKER: You can raise this issue in the Zero Hour.

శ్రీ చాడ వెంకట రెడ్డి : గ్రామ పంచాయితీలలో పని చేసే వాళ్లంతా సమ్మెలో వున్నారు. గ్రామాలలో పారిశుధ్ద్యం దెబ్బతిన్నది. మంచినీటి సరఫరా లేదు. అంతా అస్తవ్యస్థంగా వుంది.

శ్రీ యం . ఏ. గఫూర్(కర్నూల్) : కనీసం ఈ ప్రభుత్వం పిలిచి చర్చలు చేయాలి కదా సార్! గ్రామాలలో పారిశుధ్ద్యం దెబ్బతిన్నది, గ్రామాలన్నీ గందరగోళంగా తయారయ్యాయి. ఎన్నో పోస్టులు ఖాళీగా వున్నాయి.

మిష్టర్ స్పీకర్ : డిమాండ్స్‌లో మాట్లాడండి. That relates to a policy matter. Regulalrisation is a policy related matter issue. You can raise it in the Budget.

శ్రీ చాడ వెంకట రెడ్డి : వాళ్లకు జీతాలు కూడా లేవు.

మిష్టర్ స్పీకర్ : నేను సబ్జెక్టులోకి పోవడం లేదు. డిమాండ్స్‌లో దీనిపై మాట్లాడే స్కోప్ వుంది. Kindly avail it. If you want any specific discussion, you can raise it under rule 344.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, సభలో మంత్రులెవరైనా వున్నారా, ఏమిఅన్యాయం సార్ ఇది?

మిష్టర్ స్పీకర్ : గత వారం రోజుల నుంచి మీరంతా యస్టీ, యస్సీ, బిసి, మైనారిటీ, మహిళా శిశు, వికలాంగుల సంక్షేమం సంబంధించిన డిమాండ్స్‌పై చర్చ జరిపారు కదా, వాటికి ఈరోజు రిప్లై ఉంటుంది. దయచేసి సహకరించండి.

SRI NOMULA NARSIMHAIAH: We are more concerned about that. కానీ ఈ గ్రామ పంచాయతీలలో పని చేసే వారి విషయం గురించి ప్రభుత్వాన్ని చెప్పమనండి.

శ్రీ యం . ఏ . గఫూర్ : ఒక స్టేట్‌మెంటు ఇవ్వమనండి. ఏదో ఒకటి సభకు చెప్పాలి కదా సార్. సభకు రావడం కేవలం ప్రతిపక్షాలకు మాత్రమే బాధ్యత వుందా? మంత్రులకు వచ్చే బాధ్యత లేదా? మంత్రులు ఎవ్వరూ రాలేదు సార్? సంబంధిత మంత్రిగారిని పిలిపించండి సార్.

MR.SPEAKER: You can give me a notice. We will take it up under some means like rule 344 or I will examine that. Kindly give me a notice on that.

శ్రీ నోముల నర్సింహయ్య : కనీసం చర్చలకైనా పిలవాలి కదా సార్. చెయ్యి గుర్తు పెట్టుకుని ఆనాడు మేనిఫెస్టోలో చెప్పారు సార్.

(ఈ దశలో టిడిపి సభ్యులు – ఉద్యోగుల గోడు పట్టదు, ప్రభుత్వానికి చేటు తప్పదు, గ్రామ పంచాయతీ ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలి, వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలి – అని రాసి వున్న బ్యానర్లను సభలో ప్రదర్శించారు. )

(అదే విధంగా సిపిఐ మరియు సిపియం పార్టీ సభ్యులు – గ్రామ పంచాయతీ ఉద్యోగులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత ఇవ్వండి – అ రాసి వున్న బ్యానర్లను సభలో ప్రదర్శిస్తూ వెల్ లోకి వచ్చారు. )

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ): గత పది రోజుల నుంచి 70 వేల మంది సమ్మె చేస్తున్నారు సార్, వారి న్యాయమైన డిమాండ్లపైన .

శ్రీ యం . ఏ . గఫూర్ : కనీసం మీ పర్మిషన్ తీసుకొని, సంబంధిత మంత్రిగారు వచ్చి సభలో చెప్పాలి కదా సార్ ఈ ఇష్యూ మీద . ప్రభుత్వానికి, మంత్రులకు ఏమీ పట్టదు. సభను విశ్వాసంలోకి తీసుకోరు.

మిస్టర్ స్పీకర్ : రంగారెడ్డిగారూ, బయట సమ్మె చేస్తున్నారు కనుక ఇక్కడ సమ్మె చేస్తామంటే ఎలా?

శ్రీ యం . ఏ . గఫూర్ : సమ్మె కాదు సార్, ఇది ఆందోళన . గవర్నమెంటుకు పట్టాలి కదా .

మిస్టర్ స్పీకర్ : ఈ అంశంపై ఎప్పుడు, ఏవిధంగా మాట్లాడడానికి స్కోపుందో చూపించాను.

శ్రీ యం . ఏ . గఫూర్ : సార్, ఇది రాష్ట్ర శాసనసభ, ఇక్కడ చెప్పాలి కదా . ముందు సంబంధిత మంత్రిగారిని పిలిపించండి.

MR.SPEAKER: I have a suggestion on this. Since three or four political parties are interested in this, kindly meet me in my chamber in tea-break. దీన్ని ఏవిధంగా టేకప్ చేయాలో మీతో మాట్లాడి టేకప్ చేస్తాను.

(ఈ దశలో సిపియం, సిపిఐ మరియు తెలుగుదేశం పార్టీ సభ్యులు వచ్చి పోడియం దగ్గర కూర్చున్నారు. )

శ్రీ యం . ఏ . గఫూర్ : గ్రామాలలో చాలా తీవ్రమైన సమస్యలున్నాయి, మంత్రిగారు ఏదో ఒకటి చెప్పాలి కదా . సంబంధిత మంత్రిగారిని సభకు పిలిపించండి. ప్రభుత్వానికి బాధ్యత లేదా? జీతాల్లేవు సార్ వాళ్లకు .

( ఆర్థిక శాఖ మరియు శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రిగారు పై అంశంపై స్పందిస్తారు, మీరంతా వెళ్లి కూర్చోండని గౌరవ సభాపతి చేసిన సూచన మేరకు – పోడియం దగ్గర వున్న సిపియం, సిపిఐ మరియు తెలుగు దేశం పార్టీ సభ్యులు వెనక్కి వెళ్లి తమ తమ సీట్లలో ఆశీనులయ్యారు. )

ఉ. 8.40

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వారు లేవనెత్తిన సమస్యకు ప్రాధాన్యత లేదని ఎవరూ అనడం లేదు. ఇది రాత్రికి రాత్రి వచ్చింది కాదు. కొంత కాలంగా ఈ సమస్య ఉంది. ప్రభుత్వం కూడా ఆలోచిస్తుంది ఒక్కటే. వాళ్లు ఈ సభ దృష్టికి ఇప్పుడే తీసుకొచ్చారు.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచే అంతరాయం)

వారం రోజుల నుండి ఉద్యమం నడుపుతుంటే మీకు తెలియదా అని అంటున్నారు. నేను వారిని ఒక ప్రశ్న వేస్తే వారు ఇబ్బంది పడతారు. వారం నుండి ఉద్యమం చేస్తుంటే వారికి తెలియదా? ఇవ్వాల్టి వరకూ గుర్తులేదా? అందుచేత, అవన్నీ వద్దు. మనందరికీ తెలిసిందే! సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేస్తాము. సంబంధిత మంత్రి గారు వచ్చిన తరువాత, నేను వారికి విషయం చెప్పి, అవసరమైతే ముఖ్యమంత్రి గారితో కూడా మాట్లాడి మీ దగ్గరకు వస్తాను. మీరు టైం ఫిక్స్ చేసిన తరువాత, మాట్లాడుకుంటే వారు ఆశించిన ప్రయోజనం ఉంటుంది. అవసరం అనుకుంటే వారికి చెప్పి మీటింగ్ ఏర్పాటు చేయడానికి నాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. వాళ్లు మీటింగ్ కోరుతున్నారు కాబట్టి పంచాయత్ రాజ్ మినిస్టర్‌తో మీటింగ్ ఏర్పాటు చేస్తాము.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, Minister has not said anything about our issue. They have become unemployed since last four years. The Government is proposing to lease out the Chengicharla Slaughter house to private persons.

MR. SPEAKER: That relates to the Minister for Municipal Administration and Urban Development.

SRI AKBARUDDIN OWAISI: A meeting can be convened by the Minister for Municipal Administration and Minister for Animal Husbandry to sort out the issue. Earlier, the MCH has passed a resolution and the required amount was sanctioned.

MR. SPEAKER: The Hon'ble Ministers can have a meeting with the Hon'ble Members regarding the slaughter house.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, వారు చెప్పినట్లుగా నేను మీటింగ్ పెట్టడానికి ప్రయత్నం చేస్తాను.

(INTERRUPTIONS FROM SRI KOMIREDDI RAMLU)

MR. SPEAKER: Bringing the Supreme Court here and taking the High Court to Metpalli cannot be sorted out in a meeting.

(INTERRUPTIONS FROM SRI KOMIREDDI RAMLU)

Ramulu garu, that cannot happen.

SRI KOMIREDDI RAMLU: Law Minister may have a meeting Sir.

MR.SPEAKER: He will always welcome you. We will sort it out.

SRI KOMIREDDI RAMLU: They came to you chamber Sir.

MR.SPEAKER: I will sit with you and sort it out. Don't worry.

SRI KOMIREDDI RAMLU: Thank you Sir.

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## కరీంనగర్ జిల్లాలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థలో అవినీతి చర్యలు

ప్రశ్న నెం. 211(9293)

శ్రీ కొమిరెడ్డి రాములు – గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ టెక్నాలజీ మిషన్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ. వ్యవసాయ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీలోను, సబ్సిడీ రేట్లపై వర్మి కంపోస్టు, వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ఎరువుల సరఫరా కోసం, ప్రతి తోటల కోసం ఉద్దేశించిన పథకాల అమలులోను విత్తన కంపెనీలకు లైసెన్సు నవీకరణ ధృవపత్రాలు, లైసెన్సుల జారీలోను కరీంనగర్ జిల్లా ఎ.డి.ఎ ప్రాంత పరిధిలోని అధికారులు అవినీతి కార్యకరాలపాలకు పాల్పడుతున్న విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**వ్యవసాయ, వ్యవసాయ టెక్నాలజీ మిషన్ శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి)**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SRI KOMIREDDY RAMLU: At the outset let me thank the Minister for Agriculture since the entire issue was solved after the question was raised. Now my specific request is-- I have also discussed with him in fact and he has to give two agricultural buildings with 100% contribution from the funding from the Government. He said that he will be giving it.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అగ్రికల్చర్ ఆఫీసర్స్‌కు సంబంధించి మండలాలలో బిల్డింగ్స్ లేవని, నాలుగు వందల బిల్డింగ్స్ మంజూరు చెయ్యడం జరిగింది. మంజూరు చేసి రెండేళ్లు అయ్యింది. అందులో కొన్ని పూర్తి అయ్యాయి, కొన్ని పూర్తి కాలేదు. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ నుండి సగం డబ్బు రిలీజ్ చేసి జిల్లా కలెక్టర్లకు పంపించడం జరిగింది. మిగిలిన సగం డబ్బు, ఎం.ఎల్.ఏ ఫండ్స నుండో లేక ఎం.పి ఫండ్స్ నుండో లేక జిల్లా కలెక్టర్ల ఫండ్స్‌తో మొబిలైజ్ చేసుకోమని చెప్పడం జరిగింది. కొంత మంది ఎం.ఎల్.ఏలు బాగా శ్రద్ధ తీసుకొని చేశారు. ఇంకా కొన్ని చోట్ల చేయవలసిన అవసరం ఉంది. I appeal to all the MLAs. నాట్ ఓన్లీ అగ్రికల్చర్ ఆఫీసర్స్ బిల్డింగ్స్, ఏ.డి.ఎ బిల్డింగ్స్ కూడా చెయ్యాలి. కొన్ని జిల్లాలలో జె.డి.ఎ బిల్డింగ్స్ కూడా లేవు. వాటి కోసం

బడ్జెట్‌లో పది కోట్ల రూపాయల డబ్బు కేటాయించాము. కాబట్టి ఏ విధమైన ఇబ్బంది లేదు. భవనాలు లేనటువంటి ప్రతి మండలంలో ఏర్పాటు చేయవచ్చు. యాభై శాతం డబ్బు మేము ఇస్తాము, యాభై శాతం వారు మొబిలైజ్ చేసుకోవచ్చు.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు) : అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం రైతులకు పెద్ద పీట వేసి అన్ని విధాలుగా ముందుకు వెళ్తుంది. "ఆత్మ'' అనే ప్రోగ్రామ్ పెట్టాము. దీంట్లో ఎంతవరకూ సక్సెస్ అయ్యారు? ఎన్ని ఫలితాలు వచ్చాయి? వర్మీ కంపోస్ట్ ఏదైతే ఉందో, దానికి సంబంధించి ఒక యూనిట్‌కు నాలుగు వేల అయిదు వందల రూపాయలు ఇస్తున్నాము, రైతు పదిహేను వందల రూపాయలు పెట్టుకుంటున్నాడు. ఆ 1500 రూపాయలు కూడా సబ్సిడీ క్రింద ఇచ్చి పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టే ఉద్దేశ్యం ఉందా? సబ్సిడీ మీద ఎరువులు, వ్యవసాయ పరికరాలు ఇస్తున్నాము. దీనికి రాష్ట్ర బడ్జెట్‌లో ఎంత కేటాయించాము? సబ్సిడీ మీద మెటీరియల్ సప్లై చేస్తున్నాము. అవి రైతులందరికీ రావడం లేదు. కొంతమందికి మాత్రమే వస్తున్నాయి. ప్రతి ఒక్క రైతుకీ ఇవ్వగలుగుతామా లేదా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

MR. SPEAKER: Gradual deviation! Let us try to stop it.

SRI N. RAGHUVEERA REDDY: It is not actually a deviation. ప్రశ్నలో ఉంది. యాక్చువల్ మెంబర్ డీవియేట్ అయ్యారు. ఇతను యాక్చువల్ క్వశ్చన్‌కి సంబంధించి అడిగారు. మెయిన్‌గా రైతు లకు ట్రైనింగ్స్ ఇవ్వడం, ఎక్స్‌పోజర్స్ విజిట్స్, రైతుల ఉత్పాదకతను పెంచి, క్వాలిటీని పెంచి, ఖర్చులు తగ్గించేటువంటి కార్యక్రమాలే ఈ " ఆత్మ " ప్రోగ్రామ్. 1996 లో భారతప్రభుత్వం దీనికి నిధులు మంజూరు చేసింది. 2005-06 నుండి 14 జిల్లాలలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సంవత్సరం నుండి 6 జిల్లాలలో మొత్తం 22 జిల్లాలలో ఈ ప్రోగ్రామ్ జరుగుతుంది. ఈ ఇయర్‌కి 29 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసాము. ఇటీవలే రీజనల్ కాన్ఫరెన్సెస్ కూడా అయ్యాయి. ఈ అత్మ అనేది కేవలం అగ్రికల్చర్‌కు మాత్రమే సంబంధం కాదు. హార్టికల్చర్ అన్నీ వస్తాయి. అగ్రికల్చర్ అండ్ అలైడ్ డిపార్ట్‌మెంట్స్ ఈ ఆత్మ కార్యక్రమంలో భాగమవుతాయి. దీనికి కలెక్టర్ గారు ఛైర్మన్‌గా ఉంటారు. ఇక్కడ నుండి డబ్బులు వాళ్లకు పంపించడం జరుగుతోంది. ఈ రీజనల్ కాన్ఫరెన్సెస్‌లో మాకు మంచి అడ్వైజెస్, ఫీడ్‌బ్యాక్ కూడా వచ్చింది. పర్మినెంట్‌గా, మండల లెవల్‌లో మూడవ సోమవారం ఆత్మకు సంబంధించి సమావేశం ఖచ్చితంగా జరగాలి. అక్కడున్నటువంటి రైతులు, మిగిలిన అధికారులతో ఈ సమావేశం జరగాలి.

(శ్రీ నోముల నర్సింహయ్యచే అంతరాయం)

రైట్ ! ఇందులో తప్పు ఏముంది? What is wrong in it? మైక్ తీసుకొని నువ్వు క్వశ్చన్ అడుగు. క్రాస్ టాక్ ఎందుకు? నీకు ధైర్యం ఉంటే ప్రశ్న అడుగు. నేను చెబుతాను.

అధ్యక్షా, డివిజనల్ లెవల్‌లో ప్రతి నాల్గవ సోమవారం, అక్కడి అధికారులతో సమావేశం జరగాలి. గ్రాస్‌రూట్ లెవల్ నుండి పై వరకూ, even రీసెర్చ్ ఫలితాలన్నీ వాళ్లకు చేరేవరకూ కార్యక్రమాలు చెయ్యడం ఈ " ఆత్మ " ఉద్దేశ్యం. తప్పకుండా ఇది మంచి ఫలితాలు ఇస్తుంది. 2006-07 నుండి ఈ కార్యక్రమం స్టార్ట్ చేశాము. దీనిని స్ట్రీమ్ లైన్ చెయ్యడం జరుగుతుందని సభ్యులకు మనవిచేస్తున్నాను. అదే విధంగా వర్మీ కంపోస్ట్ గురించి అడిగారు. I am assuring the House, ఈ సంవత్సరం ప్రతి పంచాయతీకి ఒక వర్మీ కంపోస్ట్ యూనిట్ కొత్తగా ఇవ్వబోతున్నాము. సబ్సిడీ రివైజ్ చెయ్యమని సభ్యులు అడిగారు. అటువంటి

రిప్రజెంటేషన్స్ కూడా ఉన్నాయి. డెఫినెట్‌గా, సంబంధిత అధికారులతో సమావేశాలు పెట్టి సబ్సిడీని ఎక్కువ ఇచ్చే ప్రయత్నం చేస్తాము. అదే విధంగా వ్యవసాయ పరికరాల గురించి పోయిన రెండు సంవత్సరాలు బాగా చేశాము. ఈ సంవత్సరం సరిగ్గా చెయ్యలేకపోయాము. ఎందుకంటే, కూలీ రేట్లు బాగా పరిగాయి. మిగిలిన అన్ని విషయాలలో రైతులకు ఖర్చు తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. Thanks to National Rural Employment Guarantee Programme. ఇది ఎఫెక్టివ్‌గా జరగడంతో కూలీ రేట్లు బాగా పెరిగాయి. రైతులకు నిజంగానే భారం అవుతుంది. దానిని తగ్గించే ప్రయత్నమే మెకనైజేషన్. మొన్ననే మెదక్ జిల్లా నుండి రైతులు వచ్చారు.

ఉ.8.50

చెరకును హార్వెస్ట్ చేయడానికి కూలీలు దొరకడంలేదని చెరకు రైతులు చెపుతున్నారు. చెరకు కోత కోసినందుకు కోసినదానిలో సగం చెరకును కూలీలు తీసుకెళతామని, సగం రైతుకు ఇస్తామంటున్నారు. దీనిని గమనించిన తరువాత పెద్దఎత్తున మెకనైజేషన్ చేయాలని నిర్ణయించాం. చెరకు, వరి కోతకు కావలసిన యంత్రాలు విదేశాలనుంచి అయినా దిగుమతి చేసుకోవాలని నిర్ణయించాం. అందుకోసం అనగా మెకనైజేషన్ కోసం 500 కోట్ల రూపాయలు ఇవ్వడానికి తయారుగా ఉన్నాం. మెకనైజేషన్ గురించి శాసనసభ్యులందరూ రైతులకు అవగాహన కల్పించాలని కోరుతున్నాను. రైతు చైతన్యయాత్రలు, రైతు సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కలిగించడానికి మేం చర్యలు తీసుకుంటున్నాం. ల్యాండ్ ప్రిపరేషన్ గానీ, ప్లాంట్ ప్రొటెక్షన్‌గానీ, హార్వెస్టర్ల విషయంలో గానీ రైతులకు కావలసిన వాటన్నింటికీ కావలసిన నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయించామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి మంత్రిగారు అన్ని చెప్పారు. వారు చెప్పిన ఆత్మ పథకం గురించి ఇప్పటిదాకా వ్యవసాయాధికారులు గానీ, మీరు నియమించిన ఆదర్శ రైతులు గానీ ప్రచారం చేయలేదు. ఈ కార్యక్రమాన్ని 2006లో ప్రారంభించామని చెపుతున్నారు. వారు చెప్పిన సమాధానంలో విషయం ఏమీ లేదు. మీరు చెప్పినవన్నీ నామమాత్రంగా ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రజలు డెబ్బై శాతం వ్యవసాయ రంగంపైననే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ వారికి కావలసిన ప్రయోజనాలు కలగడంలేదు. ఆ విషయం మీకు అర్థమైందా? ఇపుడు వారు సమాధానమిస్తూ ఆత్మ గురించి, సబ్సిడీ గురించి చెప్పారు. అసలు మండల స్థాయిలోని వ్యవసాయాధికారులు గ్రామస్థాయిలో ఉన్న ప్రజాప్రతినిధులతో ఒక సమావేశం నిర్వహించి వారికి కావలసిన ఏమిటి, మనం ఏమి ఇస్తున్నాం, ఎప్పుడు ఇస్తున్నామనేది తెలియజేస్తే బాగుంటుంది. వ్యవసాయదారులకు విత్తనాలు ఇస్తున్నామంటున్నారు. విత్తనాలు రైతులు ఎప్పుడు ఇస్తున్నారు. రైతులకు జూన్‌లో ఇవ్వవలసినవి సెప్టెంబర్‌లో, అక్టోబర్‌లో ఇస్తున్నారు. విత్తనం వేసే సమయంలో ఇవ్వకుండా తరువాత పెసలు ఇసే పప్పు కాచుకుని తాగుతారు. వేరుశనగ విత్తనాలు ఎపుడు ఇచ్చారు? మంత్రిగారికి వ్యవసాయం గురించి విశేషమైన ప్రతిభ ఉంది. కానీ వారి శాఖ గురించి వారికి సరైన అవగాహన లేదు. విత్తనాలు సరైన కాలంలో టైం బౌండ్ కార్యక్రమం ప్రకారం ఇస్తారా? లేదా? గత సంవత్సరం అలా జరగలేదు. వ్యవసాయానికి సంబంధమైన విషయాలు మంత్రిగారు చెబుతున్నారు. వ్యవసాయానికి సంబంధించి ముఖ్యమైన వ్యవసాయాధికారుల పోస్టులు ఎన్ని మండలాలలో ఖాళీగా ఉన్నాయి? వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? వోల్వో బస్సు ఏర్పాటుచేసుకొని ప్రజలవద్దకు వెళితే ప్రజలకు ఏవిధంగా మేలు కలుగుతుంది? ఒక్కొక్క వ్యవసాయాధికారి మూడు మండలాలకు ఇన్‌ఛార్జిగా ఉన్నారు. కాంగ్రెస్ రైతులు ఆదర్శ రైతులు కాదని ఎవరూ చెప్పడంలేదు. ఒకసారి లిస్టు సభ ముందు ఉంచండి. అంగట్లో బ్రోకర్లు, ప్లాట్ల

బేరంచేసేవారు, ఊళ్లలో లేనివారు, అమాంబాపతు వాళ్లను తీసుకొచ్చి ఆదర్శ రైతులుగా నియమించి రైతుల పేరు నాశనం చేస్తున్నారు.

శ్రీ చాడ వెంకటరెడ్డిః అధ్యక్షా, వ్యవసాయ మంత్రి రఘువీరారెడ్డిగారు చాలా చాకచక్యంగా సమాధానం చెప్పారు. అవినీతికి సంబంధించి ప్రశ్న వేస్తే సమాధానం చెప్తూ లేదండీ మరియు ఉత్పన్నం కాదు అన్నారు. అవినీతి అనేది నిరూపించగలిగిన దశలో ఉన్నప్పుడు ఏరకంగానూ నిర్వీర్యం అవుతున్నదని చెప్పుకోలేము. సమస్యకు సంబంధించిన ప్రధాన అంశాలలో రైతు సంక్షేమం గురించి చెబుతున్నాం. ఇప్పటిదాకా ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలకు సంబంధించి అమలులో ఉన్న లోపాలను ఒకటి, రెండింటిని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రధానంగా చాలామంది రైతులు వ్యవసాయ పరికరాలకోసం డీడీలు కట్టినా, సకాలంలో పరికరాలు రానందున మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో నిరసన తెలుపుతూ, వారి ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఎంపీటీసీలు, సర్పంచులు ప్రశ్నిస్తున్నపుడు అధికారులు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉంటున్నారు. ఇన్‌పుట్స్, వ్యవసాయ పరికరాలు సకాలంలో రైతులకు అందజేయమని కోరుతున్నాను. ఇస్తామని చెప్పాం కాబట్టి, ఇవ్వాలి కాబట్టి నామమాత్రంగా గ్రామానికి రెండు, మూడు ఇచ్చి గ్రామాల్లో కొట్లాటలు పెట్టడం సరైనది కాదని తమద్వారా తెలియజేస్తున్నాను. నకిలీ విత్తనాలు, మొలకెత్తని విత్తనాలు వ్యవసాయ శాఖాధికారులు సరఫరా చేస్తున్నారు. నకిలీ విత్తనాల కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నందున వాటిపైన చర్యలు తీసుకోకపోతే రైతులు ఇంకా నష్టపోతారు. రైతుల ఆత్మహత్యలు పెరగడానికి నకిలీ విత్తనాలు కూడా ఒక కారణం కావున ఆ విషయంలో మీరేమి చర్యలు తీసుకున్నారని అడుగుతున్నాను. ఎరువుల కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. అందువలన ఎరువుల ధరలు పెరుగుతున్నాయి కావున ఈ విషయంలో సరైన చర్యలు చేపట్టకపోతే రైతులు ఇంకా నష్టపోతారు. కావున ఈ విషయాలన్నింటిపైన మంత్రిగారు సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు కొన్నింటికి సమాధానాలు చెప్పారు. ఆత్మకు కావలసిన నిధులు ఉన్నాయని అన్నారు. ఆత్మలో ఇరవై రెండు కార్యక్రమాలు తీసుకుంటున్నామని, అందులో ట్రెనింగ్, డెమాన్‌స్ట్రేషన్, ఎక్స్‌పోజర్ విజిట్ పెట్టామని చెప్పారు. ఎక్స్‌పోజర్ విజిట్స్‌లో ఇజ్రాయిల్, చైనాలాంటి దేశాలకు రైతులను తీసుకెళ్లడానికి ఏమైనా అవకాశం ఉందా? గతంలో పెద్దఎత్తున దిగుబడి సాధించినవారికి కృషి పండిట్ అవార్డు ఇచ్చేవారు. అటువంటి కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తారా? మండల స్థాయిలో కూడా ఉత్తమ వ్యవసాయదారుడిని గుర్తించి అవార్డుతోబాటు రివార్డు ఇచ్చి వారిని ప్రోత్సహించడానికి ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? ఈ విషయాలపై మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.హరీశ్వర్‌రెడ్డి (పరిగి)ః అధ్యక్షా, ఆత్మను కొత్తగా పెట్టారు. దీని గురించి రైతులకు గానీ, ప్రజా ప్రతినిధులకు కానీ అర్థం కాని పరిస్థితి ఉంది. కావున జిల్లా స్థాయిలో ఎమ్మెల్యేలకు, ఎంపీటీసీలకు, జడ్పీటీసీలకు, అందరు ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిస్తే తప్ప వారు రైతులకు వివరించేందుకు కుదరదు. దానితో ఈ కార్యక్రమం గురించి కావలసిన ప్రచారం కాదు. ఎందుకంటే నోముల నర్సింహయ్యగారు చెప్పినట్లు ఆదర్శ రైతులను ప్రభుత్వం ఇష్టమొచ్చినట్లు వేసుకున్నారని అన్నారు. ప్రస్తుతం ఇంకా కూడా వేస్తున్నారు. అలా నియమించే సమయంలో చక్కటి అనుభవమున్న రైతులకు నియమించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం): అధ్యక్షా, నకిలీ విత్తనాల వల్ల, నకిలీ మందులవల్ల నష్టపోయిన రైతులకు ఏవిధంగా న్యాయం చేయగలరు. బనగానపల్లె నియోజకవర్గంలోని టంగుటూరు గ్రామంలో నకిలీ విత్తనాల వల్ల వేరుశనగ రైతులు తీవ్రంగా నష్టపోయారు. పాణ్యం మండలంలోని కందికాయలపల్లె రైతులు నకిలీ సన్‌ఫ్లవర్ విత్తనాల వల్ల రైతులు నష్టపోయారు. మీరు రాష్ట్రంలో ఈ విధంగా నష్టపోయిన వారందరికీ ఏ విధంగా న్యాయం చేయగలరు? ఇప్పటివరకు దగ్గరదగ్గర ఈ సంఘటన జరిగి ఒకటిన్నర సంవత్సరాలైనది కానీ ఈరోజువరకు రైతులకు న్యాయం జరగలేదు. ఖచ్చితంగా రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, కామ్రేడ్స్ స్వీపింగ్ డిమాండ్స్ చేశారు. అవన్నీ అన్‌ఛారిటబుల్. మీరే లేవంటున్నారు, నామమాత్రమంటున్నారు కానీ నాకైతే అర్థంకావడంలేదు. రైతులకు సంబంధించిన వ్యవసాయ రంగానికి 2003-04లో 4320 కోట్ల రూపాయలు బడ్జెట్‌ల్లో ఖర్చుపెడితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇంకా సుమారు పది, పదిహేను రోజులు మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 22,350 కోట్ల రూపాయలు వ్యవసాయ రంగానికి ఖర్చు పెట్టాం. నాలుగు వేల కోట్ల రూపాయలు ఎక్కువా, ఇరవై రెండు వేల కోట్ల రూపాయలు ఎక్కువా? ఇంకా ఎక్కువ కావాలని కోరండి, చేస్తాం. మేం చేసిన దానికి మీరు సర్టిఫికెట్ ఇవ్వవద్దు. స్వీపింగ్ డిమాండ్ చేసి మేం ఏమీ చేయలేదని చెప్పడం సరైనది కాదు.

(శ్రీ నోముల నర్సింహయ్యనుంచి అంతరాయం)

బడ్జెట్‌లో కేటాయించిన మొత్తంలొ నూటికి నూరు శాతం ఒక నయాపైసా కూడా కోత పెట్టకుండా ఖచ్చితంగా ఖర్చు పెడుతున్నాం. కానీ సభ్యులు ఇలా మాట్లాడడం మంచిది కాదు. విత్తనాల కోసం ఈ సంవత్సరం 187 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పదమూడు లక్షల క్వింటాళ్ల విత్తనాలు రాష్ట్రంలో రైతులకు ఇవ్వఖం జరిగింది. నకిలీ విత్తనాల గురించి మిత్రులు రాంభూపాల్‌రెడ్డిగారు ప్రస్తావించారు. మేం నకిలీ విత్తనాలను బాగా నియంత్రించగలిగాం. ఈ విషయాన్ని నేను ధైర్యంగా చెప్పగలను. గతంలోకన్నా రైతులకు ప్రస్తుతం విత్తనాల విషయంలో అవగాహన పెంచాం. రైతు దగ్గర ధ్రువీకరణ బిల్లు ఉంటే, ఆ విత్తనాల వల్ల రైతు పంట నష్టపోతే, నష్టపోయిన రైతుకు నష్టపరిహారం రాలేదని ఒక్క సంఘటనైనా చూపించలేరు.

ఉ. 9.00

ఇప్పటికీ కూడా నేను చెబుతున్నాను. బిల్లు వుంటే మా దృష్టికి తీసుకురండి, వాళ్ల మెడలు వంచుతాము. అధ్యక్షా, మోన్‌శాంటో వంటి కంపెనీల మెడలే వంచినాము, మిగిలిన కంపెనీలు పెద్ద లెక్కా? తప్పకుండా రైతులకు అండగా వుంటామనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. ఎరువుల గురించి చెప్పినారు. ఎరువుల గురించి అంతర్జాతీయంగా ఇబ్బందులు వచ్చే పరిస్థితి వుంది కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారు రు. 500 కోట్లు అడ్వాన్స్‌గా మార్క్‌ఫెడ్‌కు ఇచ్చి ఈ ఏప్రిల్ నెలాఖరులోపు ఎరువులు కొని, మండల కేంద్రాల్లో కూడా వుంచడం జరుగుతుంది, ఏవిధమైన ఇబ్బంది లేదు. ఇతర దేశాలకు ఎక్స్‌పోజర్ విజిట్స్ అన్నారు, హార్టీకల్చర్‌లో అయితే కొంతవరకు పంపగలుగుతున్నాము గాని, అగ్రికల్చర్‌లో అయితే అవకాశాలు లేవు. బయట రాష్ట్రాలకు పంపించే పరిస్థితి వుంది. అదేవిధంగా పద్మశ్రీ గురించి అడిగినారు. నేను గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే, ఈ కృషి పండిట్, పద్మశ్రీ అవార్డులు 1982 వరకు ఇచ్చే పరిస్థితి ఈ రాష్ట్రంలో వుండేది. దురదృష్టం కొద్ది అది డిస్‌కంటిన్యూ అయ్యింది, మళ్లీ గత మూడు సంవత్సరాలుగా సంక్రాంతి రోజున ప్రారంభించి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు ఇస్తున్నాము. ఇటువంటి అవార్డులు మండల స్థాయిలో కూడా

ఇవ్వాలని రిప్రజెంటేషన్ కూడా వచ్చింది కాబట్టి భారత ప్రభుత్వానికి ముఖ్యమంత్రి గారు కూడా ఇవాళో, రేపో ఉత్తరం కూడా రాస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ పద్మశ్రీ గాని, వాటికి సంబంధించి చేయాలని మేము ప్రపోజ్ చేయడం జరిగింది. ఈ అవినీతి గురించి అంటున్నారు. స్పెసిఫిక్‌గా ఏమన్నా వుంటే చెప్పండి, తప్పకుండా చేస్తాము. ఏ.ఓ.లు, ఏ.ఇ.ఓ.లకు సంబంధించి ఇప్పటికే 14, 15 వందల పోస్టులు భర్తీ చేసాము. ఈ మధ్యలో మళ్లీ ఖాళీలు వచ్చాయి. 800 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు, దాదాపు 1100 ఏఇఓ పోస్టుల భర్తీకి దాదాపు ముఖ్యమంత్రి గారు కూడా ఒప్పుకున్నారు, ఫైలు ఫైనాన్స్ క్లియరెన్స్‌లో వుంది, అదవ్వగానే వాటిని కూడా ఫిలప్ చేయడం జరుగుతుంది. ఇంకొక సలహా కూడా యిచ్చారు. ఈ ఆత్మ గురించి చాలా మందికి ఈ విషయం తెలియదు. అందుకోసం జిల్లా కలెక్టర్ ఛైర్మన్ కాబట్టి, ప్రజాప్రతినిధులతో ఒక మీటింగ్ పెట్టి ఈ ఆత్మ (ATMA) గురించి అక్కడ అవగాహన వచ్చే విధంగా చేయమన్నారు. తప్పకుండా ఈ రోజే మా ఆఫీసర్లకు, కలెక్టర్లకు చెప్పి, వెంటనే అటువంటి సమావేశాలు కూడా ఈ ఆత్మ గురించి ఏర్పాటు చేయమని చెబుతాము.

శ్రీ కొమిరెడ్డి రాములు : సార్, నేనేమనుకున్నానంటే మంత్రిగారు దాన్ని స్పోర్టివ్‌గా తీసుకుంటారనుకున్నాను, అందుకోసమే చెప్పాను. సార్, ఈ ప్రశ్నకు సంబంధించి ఎక్కడా కూడా నకిలీ సీడ్ గాని, నకిలీ ఫెర్టిలైజర్ గాని రాలేదు అంతా బరాబర్‌గా వుందని మంత్రిగారు చెప్పారు. కరీంనగర్ జిల్లాలో ఎన్ని కన్స్యూమర్ కేసులు, ఎన్ని ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి? మీ దగ్గరేమైనా రికార్డు వుందా? నకిలీ విత్తనాలతో ఎంతమంది రైతులు నష్టపోయారు? మీ దగ్గర రికార్డు వుందా? చెప్పండి. తరువాత ఏ.ఓ.ల విషయం చెప్పారు. మెజారిటీ ఏఓలు కాంట్రాక్ట్ బేసిస్ మీదో, ఔట్‌సోర్సింగ్ ద్వారానో నియమించారు. వాళ్లకి సర్వీస్ గ్యారంటీ ఏమీ లేదు. అందుకోసమే వాళ్లను రెగ్యులరైజ్ చేసినట్లైతే కొంత కరప్షన్ కంట్రోల్ అయ్యే అవకాశం వుంది. రెస్పాన్సిబిలిటీ లేదు కాబట్టి కరప్షన్ ఎక్కువ పెరిగిందని అభియోగముండి. కాబట్టి నకిలీ విత్తనాల మీద కన్స్యూమర్ ఫోరమ్‌లలో ఎన్ని కేసులు నమోదు కాబడ్డాయి ? ఎన్ని ఎఫ్ఐఆర్‌లు పోలీసుల వద్ద నమోదుకాబడ్డాయి? మీ దగ్గర రికార్డులు వున్నాయా? ఎంతమంది రైతులు నష్టపోయారు ?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, వాళ్లడిగిన నంబర్ అయితే ఇప్పటికిప్పుడు నా దగ్గర లేదు. నేను గౌరవ సభ్యులకు అందజేస్తాను. చాలా కఠినంగానే వ్యవహరిస్తున్నాము. జిల్లాలకు సంబంధించి కరెక్ట్ నెంబర్ లేదు గాని, రాష్ట్రవ్యాప్తంగా పోయిన సంవత్సరం 57 మందిని అరెస్టు చేయడం జరిగింది. అరెస్ట్ చేసి, క్రిమినల్ కేసులు పెట్టి, చాలా కఠినంగా చర్యలు కూడా తీసుకున్నాము. కాంట్రాక్ట్ పద్ధతిలో కొంత మంది అగ్రికల్చర్ ఆఫీసర్లు వున్నారని వాళ్లంటున్నారు, ఇప్పుడెలాగు భర్తీ చేస్తున్నాము కాబట్టి వాళ్లందరూ కూడా ఆటోమేటిక్‌గా రెగ్యులరైజ్ అవుతారు.

## విజయనగరం జిల్లా, సాలూరు నియోజకవర్గంలో శిథిలావస్థలో వున్న కొట్టాకి వంతెన

ప్రశ్న నెం. **212 (8908)**

శ్రీ పీడిక రాజన్న దొర (సాలూరు) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) విజయనగరం జిల్లాలోని సాలూరు నియోజక వర్గంలో ఒట్టిగెడ్డ నదిపై కొట్టకి బ్రిడ్జి శిథిలావస్థలో వున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, సదరు బ్రిడ్జిని పటిష్ఠపరిచేందుకోసం ఏదైనా ప్రతిపాదన వున్నదా?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి ):**

(అ) అవునండీ.

(ఆ) 2006-2007 సంవత్సరంలో రూ. 9.30 లక్షల మొత్తంతో సత్వర మరమ్మత్తులను చేయించడమయింది. పై బ్రిడ్జి పునర్నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన షిప్పింగ్ రోడ్లు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ 2008-2009 సంవత్సరం వార్షిక ప్రణాళికలో చేర్చింది.

శ్రీ పీడిక రాజన్న దొర : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు అవునని చెప్పినందుకు, తరువాత వార్షిక ప్రణాళికలో ఈ బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టేందుకు సిద్ధం చేయించినందుకు కృతజ్ఞతలు. అయితే ఈ పనులు వేగవంతం చేయవలసి వున్నది. ఎందుకంటే ఈ బ్రిడ్జి 1935 లో నిర్మించారు. అంటే సుమారు 73 సంవత్సరాలు అవుతున్నది. ఈ బ్రిడ్జి విజయనగరం జిల్లాలోని కొట్టకి దగ్గర ఒట్టిగడ్డ నదిపై వుంది. ఇది ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ నాలుగు రాష్ట్రాలకూ చాలా ప్రాముఖ్యత కలిగి వుంది. ఎందుకంటే అక్కడ నుంచి రక్షణ పరికరాలు పోవాలి. అవేకాకుండా సాలూరు కూడా విజయవాడ తరువాత ఎక్కువ లారీలు, వాహనాలు వున్న ఊరది. అన్ని వాహనాలు కూడా ఆ బ్రిడ్జి మీదనే పోతున్నాయి. ప్రస్తుతం రూల్స్ ప్రకారం 5 టన్నులకు మించి వాహనాలు పోవడానికి వీల్లేదు, అయినప్పటికీ కూడా 10 టన్నుల వరకు లోడ్‌తో ఆ బ్రిడ్జి మీద రవాణా జరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో మంత్రివర్యులు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి ఈ బ్రిడ్జిని తక్షణమే మరమ్మత్తులు చేయించడం గాని, కొత్తగా పునర్నిర్మాణం గాని చేపట్టాలి, లేనియెడల ఎప్పుడైనా ఆ బ్రిడ్జి హఠాత్తుగా కూలిపోతే అనేక పరిణామాలకు, అనేక నష్టాలకు దారితీస్తుంది. అంతేగాకుండా ఇది విశాఖపట్నం - రాయ్‌పూర్‌కు సంబంధించిన నేషనల్ హైవే 43 కు అనుసంధానించబడటం వల్ల అక్కడ చాలా హెవీ లోడ్‌తో వాహనాలు విస్తృతంగా వుంటాయి. అందువల్ల తమ ద్వారా మంత్రివర్యులను కోరేదేమంటే కనీసం ఈ వేసవిలో అయినా నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏదైతే ఆందోళన వ్యక్తం చేయడం జరిగిందో, వాస్తవానికి కూడా ఈ వంతెన రాయపూర్ - విజయనగరం నేషనల్ హైవే 43 రోడ్డుపై వుంది. వంతెన పురాతనమైనది కావడంతో, దాని స్థానంలో కొత్త వంతెన నిర్మాణం తలపెట్టాలన్న భావనతో రాష్ట్ర ప్రభుత్వం రు. 5.08 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి 2008-2009 ఆర్థిక సంవత్సరానికి ఈ వంతెన మంజూరు చేసే విధంగా ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఈ వంతెన సాధ్యమైనంత త్వరలో ప్రాధాన్యతతో మంజూరు పొంది, నిర్మాణం చేపట్టే విధంగా తగు చర్యలు చేపట్టబడటం జరుగుతుందని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఏజన్సీ ప్రాంతాలలో దెబ్బతిన్న రహదారులు

**ప్రశ్న నెం. 213(8774)**

సర్వశ్రీ జి. దేముడు, (చింతపల్లి) చాడా వెంకట రెడ్డి, పి. వెంకట రెడ్డి (మునుగోడు), ఆర్. రవీంద్ర కుమార్, (దేవకొండ) - గౌరవనీయులైన గిరిజన సంక్షేమం, మారుమూల, సుదూర ప్రాంతాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా కురిసిన భారీ వర్షాల కారణంగా మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో రోడ్డు దెబ్బతిన్నాయన్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**గిరిజన సంక్షేమం, మారుమూల, సుదూర ప్రాంతాభివృద్ధి శాఖామాత్యులు (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ ):**

(అ) అవునండీ.

(ఆ) 1) పాడేరు డివిజన్‌లో సిడిఆర్ గ్రాంటు క్రింద రూ. 27.75 లక్షల మొత్తంతో 70 దెబ్బతిన్న రోడ్లను, 275 (1) పరిచ్ఛేదం గ్రాంట్లు క్రింద రూ. 11.20 కోట్ల వ్యయంతో 8 రోడ్ల పునరుద్ధరణ పనులను గిరిజన సంక్షేమ ఇంజనీరింగు శాఖ చేపట్టింది.

(2) ఎఫ్.డి.ఆర్, ఎస్. ఆర్. కార్యక్రమం, 12 వ ఆర్థిక సంఘం క్రింద ఏజెన్సీ ప్రాంతాలలో తీవ్రంగా దెబ్బతిన్న రోడ్ల పనులను రోడ్లు, భవనాల (రోడ్లు) శాఖ చేపట్టింది.

(ఇ) పాడేరు డివిజన్ మినహా అన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో రూ. 525.89 లక్షల వ్యయంతో 661 రోడ్ల పనులను పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖ చేపట్టింది.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన సమాధానంలో కొంత నిజముంది, కొంత అబద్ధం వుంది. ముఖ్యంగా వర్షాలకు పుట్టినిల్లు అడవులు. 2006-2007 వ సంవత్సరంలో 2 సార్లు కోస్తా ఆంధ్ర ప్రాంతాన్ని తుఫాను అతలాకుతలం చేసిన మాట వాస్తవమా కాదా? కోస్తాంధ్రలో అందరికీ తెలుసు. శ్రీకాకుళం నుంచి అదిలాబాద్ వరకు దండకారణ్యం. అందులో విశాఖ ఏజెన్సీలో చాలా ఎత్తైన పర్వతాలు. ముఖ్యమంత్రి గారికి కూడా తెలుసు, పర్వతాలు కరిగిపోయి వూళ్లకు వూళ్లే కొట్టుకుపోయిన సంగతి. మరి మొన్న ఈ 2006-2007 వ సంవత్సరంలో వచ్చిన తుఫానుకు భారీగా నష్టం వాటిల్లింది. మొత్తం విశాఖ ఏజెన్సీలో 295.27 కిలోమీటర్ల మేర పోతే, దానికి సంబంధించి రు. 227.7 లక్షలు నిధులు అవసరమని గవర్నమెంట్‌కు అక్కడ వున్న అధికారులు ప్రతిపాదనలు పంపారు. ముఖ్యమంత్రి గారు, రాష్ట్రంలో వున్న అధికారులు, జిల్లా మంత్రులు, జిల్లా ఇంచార్జ్ మంత్రులు, ఎం.ఎల్.ఏ.లు, ఎం.పి.లతో మీటింగ్ పెట్టినపుడు విషయం చెబితే పి.ఓ. గారు చెప్పారు.

ఉ.9.10

అక్కడ రోడ్లు పోవడం అనేది నిజమే మేము ప్రభుత్వానికి పంపించాం అని పీ.ఓ. గారు చెప్పారు. మేము ఆ విషయం మీద లేవనెత్తాం. పీ.ఓ. గారు 01.07.07 న కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి వివరాలు పంపించారు. డబ్బులు పంపిస్తామన్నారు, కానీ ఇంత వరకు పంపించలేదు. నా నియోజక వర్గానికి ఏజెన్సీ ప్రాంతానికి సంబంధించి మూడు మండలాలు ఉన్నాయి. ఈ మూడు మండలాలలో R & B కి సంబంధించి ప్రధానంగా బస్సులు నడవడానికి ఒకే రూటు ఉంది కనుక చిన్న, చిన్న బ్రిడ్జిలు మాత్రం రిపేరు చేశారు. భారీ తుఫానుకు రోడ్లు, చెక్కు డాములు, చిన్న, చిన్న వంతెనలు కూలిపోయాయి. పంచాయతీరాజ్‌కు సంబంధించి నా నియోజక వర్గానికి సంబంధించి కొయ్యూరు మండలంలో రోడ్ల విస్తరణ 84 కిలోమీటర్లు పోయింది. దానికి మరమ్మత్తుల నిమిత్తం రు.67.80 లక్షలకు ప్రతిపాదన ప్రభుత్వానికి వచ్చింది. చింతపల్లి మండలంలో 20 కిలో

మీటర్లు పోయింది. మరమ్మత్తుల నిమిత్తం రు.23.50 లక్షలు పంపించారు. జీ.కే.వీధి మండలంలో 27 కిలోమీటర్లు పోయింది. మరమ్మత్తుల నిమిత్తం రు.24.50 లక్షలు, మూడు మండలాలకు గానూ, మొత్తం 131 కిలోమీటర్లకు పోగా మరమ్మత్తుల నిమిత్తం కావలసినది రు.117.80 లక్షలు. ఇంత వరకు ఒక్క పైసా కూడా పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు నుంచి నా నియోజక వర్గానికి మంజూరు చేయకపోతే పరిస్థితి ఏమిటి? దీన్ని బట్టి గిరిజన ప్రాంతాల అభివృద్ధి మీద ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుంది.

నాలుగు సంవత్సరాల్లో మీరు గ్రాంట్లు రిలీజ్ చేశారు. ఎంత డబ్బు రిలీజ్ చేశారు. ఎన్ని రోడ్లు వేసారో మంత్రి గారిని చెప్పమనండి. కొన్ని రోడ్లకు గాను డబ్బులు రిలీజ్ చేశారు. కానీ ఇంతవరకు ఆ రోడ్లు పూర్తి కాలేదు. ఏదో కథలు చెప్పుకుంటూ వస్తున్నారు తప్ప ఇంతవరకూ రోడ్లు పూర్తి కాలేదు. నేను చెప్పింది నిజమా? కాదా? రోడ్లు ఇంతవరకు ఎందుకు మరమ్మత్తులు చేయలేదు? ఇదేనా ట్రైబల్ ఏరియాల మీద ప్రభుత్వానికున్న ప్రేమ? ఇప్పటిదాకా మంజూరైన డబ్బులు ఉండగా రోడ్లు ఎందుకు పూర్తి చేయలేదని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : సున్నం రాజయ్య గారూ, దేముడు గారు అన్నీ వివరాలు జెనరలైజ్ చేసి చెప్పారు. కాబట్టి స్పెసిఫిక్‌గా ఏమన్నా చెప్పదలచుకున్నది చెప్పండి.

శ్రీ సున్నం రాజయ్య : నేను స్పెసిఫిక్‌గానే రెండు, మూడు విషయాలు చెబుతాను సార్. అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో గత కొద్ది కాలంగా కురిసిన భారీ వర్షాలకు రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. భద్రచలం నియోజక వర్గంలో ముఖ్యంగా మూడు ప్రాంతాల్లో నడవడానికి కూడా దారి లేని పరిస్థితి ఉంది. సింతూర్ మండలం, గూడూరులో ఉన్న గిరిజన గ్రామాల్లో వర్షాకాలంలో వారి బాధలు వర్ణనాతీతం. కనీసం నడవడానికి కూడా వీలు లేని పరిస్థితి ఉంది. వారికేమన్నా జబ్బు చేస్తే డోలు కట్టి మండల కేంద్రానికి మోసుకొచ్చే దుస్థితి వచ్చింది. ఎందుకంటే ITDA గానీ, ఇతర డిపార్టుమెంట్లు గానీ ఒక్క రూపాయి కూడా ఏజెన్సీ ప్రాంతానికి ఇవ్వలేదు. సింతూర్ మండల కేంద్రం నుంచి కొల్తూరు అనే రిమోట్ ఏరియా ఉన్నది. ఆ గ్రామానికి కూడా 10 కిలోమీటర్లకు ఒక్క రూపాయి కూడా నిధులు వెచ్చించలేదు. కొండరెడ్లు ఉండే గ్రామాలు స్వీయాపురం మండలం, టేకూరు అనే గిరిజన గ్రామం దగ్గర వాగు తెగిపోయింది. ఇంతవరకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఆ విధంగా దుమ్ముగూడెం, చర్ల, కోనవరం, వి.ఆర్.పురం, భద్రాచలం మండలాలకు చెందిన గ్రామాలకు ఒక్క రూపాయి కూడా నిధులు వెచ్చించలేదు. నా నియోజక వర్గంలో విజయవాడ నుంచి వచ్చే జాతీయ రహదారి 75 కిలోమీటర్లు ఉన్నది. ఇంత వరకూ రోడ్డు వేసే పరిస్థితి లేదు. మా గిరిజనులు డిసెంబరు నెలలో 1000 మంది కలిసి ఆ దారిలో మట్టి వేశాము. దయచేసి మంత్రిగారిని రోడ్లు వేయించమని కోరుతున్నాను.

శ్రీ వి.నరేంద్రరెడ్డి (మహబూబాబాద్) : సార్, మంత్రిగారు రు.525 కోట్ల తోటి 661 రోడ్లు వేస్తున్నామని చెప్పడం జరిగింది. నేను ఒక్క విషయం అడుగుతున్నాను. గత నాలుగు సంవత్సరాల నుండి ఆర్టికల్ 275 క్రింద గానీ, FDR క్రింద గానీ, 12 వ ఫైనాన్స్ క్రింద గానీ ఎక్కడెక్కడ రోడ్లు వేసారనే వివరాలు ఇవ్వమనండి. రెండవ విషయం ఏజెన్సీ ప్రాంతాలలో సంవత్సరం నుంచి మీటింగులు పెట్టడం లేదు. ఏజెన్సీ ప్రాంతాలలో, గవర్నింగ్ బాడీస్ చే బడ్జెట్ ఆమోదం పొందవలసిన అవసరం ఉన్నదా, లేకపోతే వారి సొంత నిర్ణయాలు తీసుకొని చేయవచ్చా? అని మంత్రి గారు చెప్పవలసిన అవసరం ఉంది. మిగతా సభ్యులు చెప్పినట్లు ఒక్క ఏజెన్సీ ప్రాంతంలో ప్లాన్ క్రింద గ్రామాలలో కూడా ఒక్క రోడ్డు కూడా పూర్తి చేయలేదు. అంతకు ముందు ఆర్టి

కల్ 275 క్రింద తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రతి సంవత్సరం బడ్జెట్ వచ్చేది. ఇప్పుడు 275 క్రింద ఎక్కడెక్కడ రోడ్ల నిర్మాణం చేపట్టారని అడుగుతున్నాను.

రెండవ విషయం, మంత్రి గారి నియోజక వర్గం, నా నియోజక వర్గం పక్క, పక్కనే ఉన్నాయి. ఐటీడీ ఏల్లో ఉన్న డబ్బు మొత్తం లాక్కొని రు.10 కోట్లు వారి ఒక్క నియోజక వర్గంలోనే పెట్టుకొన్నారు. వారి నియోజక వర్గంలో ఒక్క ఏజెన్సీ గ్రామం లేదు, ప్లాన్ క్రింద ఒక్క గ్రామం లేదు. తండాలు ఉండవచ్చు గానీ ప్లాన్ గ్రామం ఒక్కటీ లేదు. మంత్రి గారే న్యాయం చేయాలి. ఐటిడిఏ మీటింగులు పెట్టకుండా బడ్జెట్ ఆమోదం తెలుప వచ్చా? వారి ఇష్టం వచ్చిన చోట పెట్టుకొనవచ్చా? వారి ఇష్టా రాజ్యంగా వారి నియోజక వర్గాలకు బడ్జెట్ పెట్టుకొని మిగతా నియోజక వర్గాలకు డబ్బు లేకుండా చేయడం ఎంత వరకు న్యాయం అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎల్.రాజారావు (పాడేరు) : అధ్యక్షా, తుఫాను సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. దాన్ని ప్రభుత్వం కూడా గుర్తించింది. R & B డిపార్టుమెంటు గానీ, పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు గానీ గిరిజన సంక్షేమానికి సంబంధించిన డిపార్టుమెంట్లు గానీ రోడ్లు ఏ మేరకు దెబ్బతిన్నాయి? ఏ మేరకు నష్టం జరిగింది. అందులో బస్సులు తిరిగే రోడ్లు ఎన్ని? మిగతా రోడ్లు ఎన్ని? వాటికి సంబంధించి వివరంగా ప్రతిపాదనలు ఐటిడిఎ గానీ మిగతా డిపార్టుమెంట్లు గానీ ప్రభుత్వానికి ప్రతిపాద నలు పంపించడం జరిగింది. కానీ మంత్రిగారు ఇచ్చిన జవాబులో పాడేరు డివిజన్ మినహా రాష్ట్రంలో మిగతా ఏజెన్సీ ప్రాంతాలకు నిధులు కేటాయించాం అన్నారు. మరి ఏజెన్సీ ప్రాంతానికి చెందిన పాడేరు డివిజన్‌కు సంబంధించి నిధులు ఎందుకు మంజూరు చేయలేదు? మంత్రి గారు చెప్పాలి. మేము ఈ సమస్యల మీద సభలో అడిగినప్పుడల్లా ముఖ్యమంత్రి గారు హామీలు ఇస్తున్నారు. మంత్రులేమో బయట పునాది రాళ్లు వేస్తు న్నారు. పునాది రాళ్లు అలాగే దర్శనమిస్తున్నాయి తప్ప, రోడ్డు పనులు పూర్తి కావడం లేదు.

ఈ సభలో ముఖ్యమంత్రిగారు ఏజెన్సీ ప్రాంతానికి సంబంధించి రోడ్ల నిర్మాణానికి సంబంధించి ఒక హామీ ఇచ్చారు. అన్నీ పంచాయతీ ప్రధాన కేంద్రాలను కలుపుతూ 3 సంవత్సరాల్లోగా తారు రోడ్లు నిర్మిస్తామ న్నారు. ఆ తారు రోడ్ల నిర్మాణం హామీకే పరిమితమైంది. తుఫాను వచ్చి, ఉన్న రోడ్లు కూడా కొట్టుకు పోయాయి. కల్వర్టులు కొట్టుకుపోయాయి. నా నియోజక వర్గంలో పంచాయతీరాజ్‌కు సంబంధించి, R &B కి సంబంధించి బస్సులు తిరిగే రోడ్లలో కల్వర్టులు కొట్టుకు పోతే ఈరోజుకు కూడా నిధులు మంజూరు కాలేదు.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ : దేముడు గారు, వారి ప్రశ్నలో రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా కురి సిన భారీ వర్షాలకు మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో రోడ్లు దెబ్బతిన్న విషయం వాస్తవమేనా అన్నారు. నేను అవును అని సమాధానం ఇచ్చాను. కాదని నేను అనలేదు కదా. అధ్యక్షా, ఏజెన్సీ ప్రాంతంలో పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు సంబంధించిన రోడ్లు ఉన్నాయి, R & B కి సంబంధించిన రోడ్లు ఉన్నాయి. మేము కూడా మా డిపార్టుమెంటు నుంచి ఆర్టికల్ 275 కు సంబంధించి నాబార్డ్ ద్వారా కొన్ని పనులు తీసుకొని చేస్తున్నాం. వివిధ డిపార్టుమెంటులు రోడ్ల నిర్మాణం చేపడుతున్నాయి. కానీ ట్రైబల్ డిపార్టుమెంటును అడిగారు. వాస్తవంగా అయితే పంచాయతీరాజ్ డిపార్టుమెంటును, R & B డిపార్టుమెంటును అడగవలసిన ప్రశ్న నన్ను అడిగారు. అయినప్పటికీ కూడా నేను నాకున్న సమాచారం మేరకు నేను తీసుకు వచ్చాను. విశాఖపట్టణం జిల్లాలోని, పాడేరు డివిజన్‌లో తుఫాను వల్ల నష్టం జరిగింది ఎంత? ఎంత డబ్బు కేటాయించారు? ఏమి చర్యలు

తీసుకొన్నారు అని దేముడు గారు అడిగారు. పాడేరు ఏజెన్సీలో లోతుగడ్డ రహదారి నుండి బంగారుమెట్టకు కిలోమీటరు 0/0 నుండి 52/0 రహదారి మారుమూల అటవీ ప్రాంతంలో ఉంది. గత రెండు సంవత్సరాల్లో ఈ రహదారి బాగా ఎక్కువగా నష్టపోయింది. 2006-07 లో రవాణాకు కూడా నోచుకోని పరిస్థితి ఏర్పడింది. అందుకోసం తాత్కాలిక ప్రాతిపదికన వెంటనే వాహనాలు నడవడానికి రు.28.72 లక్షలు కేటాయించాం. వాహనాలు నడిచే పరిస్థితి ఏర్పడింది.

ఉ. 9.20

శాశ్వత ప్రాతిపదికన రోడ్లు బాగు చేయడానికి, రూ.950 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఈ ప్రాంతాల్లో టెండర్లు పిలచినా, పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ఎవరూ కూడా ముందుకు రావడం లేదు. రోడ్ల నిర్మాణానికై 5,6 సార్లు టెండర్లు పిలిచిన సందర్భాలు కూడా ఉన్నాయి. మేము ఏజెన్సీ ప్రాంతాలను రెవ్యూ చేసినప్పుడు, అక్కడ మంజూరు అయిన పనులు, ఎందుకు జరగడం లేదన్న విషయాలను కూడా, గౌరవ సభ్యులందరి దృష్టికి తీసుకురావడం జరిగింది. పాడేరు రహదారి నిర్మాణానికై 41 కిలో మీటర్ల నుంచి 52 కిలో మీటర్లకు రూ.233 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఆ నిర్మాణాలకు గాను మూడు సార్లు టెండర్లు పిలవడం జరిగింది. కానీ కాంట్రార్లు ఎవరూ ముందుకు రావటంలేదు. ఎక్కువ మొత్తంలో పైకం చెల్లించినా, రివైజ్ చేసినా కూడా కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. కాంట్రాక్టర్లు ముందుకు వస్తే, నామినేషన్ విధానంపై ఇవ్వడానికి కూడా ప్రభుత్వం సిద్దపడింది. గౌరవ సభ్యులు రాజయ్యగారు, నరేందర్ రెడ్డి గారూ అడిగిన, ఆర్టికల్ 275 క్రింద ఏజెన్సీల రోడ్ల నిర్మాణానికై ప్రభుత్వం, సంవత్సరానికి రూ. 23 కోట్లు లేక 25 కోట్లు కేటాయించడం జరుగుతుంది. మన రాష్ట్రంలో మొత్తం పది ఏజెన్సీలు ఉన్నాయి. ఒక్కొక్క ఏజెన్సీకి రెండు కోట్లరూపాయలు లేక రెండున్నర కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరుగుతుంది. గౌరవసభ్యులు అడిగిన రీతిలో నిధుల కేటాయింపు జరగదు. ఆర్టికల్ 275 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో మరియు మైదాన ప్రాంతాల్లో కూడా రహదారుల నిర్మాణం చేపట్టవచ్చు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలను చేపట్టవచ్చని ఆర్టికల్ 275 లో ఉంది.

గత మూడు సంవత్సరాలలో ఐటిడీఏ నుండి 2005-06 సంవత్సరానికి గ్రామీణ ప్రాంతాల మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి క్రింద, 910 ఆర్ఐడిఎఫ్ క్రింద 553 కిలోమీటర్లకు గాను, 105 పనులు, 77 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది. 2007-08సంవత్సరానికి గాను 67 పనులకు గాను, రూ.54,39,00,000 నిధులు మంజూరు చేయడం జరిగింది. 2008-09 సంవత్సరానికి 63 పనులకు గాను, రూ.88,66,40,000 నిధులు మంజూరు చేయడం జరిగింది. మిగిలిన 50 కోట్లరూపాయల పనులకు గాను, ఆర్ఐడిఎఫ్ 13 క్రింద నాబార్డ్‌కు పంపించడం జరిగింది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన క్రింద రూ.32,90,00,000లతో, 1438 నివాస ప్రాంతాలకు ప్రపోజల్ పంపాం. అవి కూడా మంజూరు అవుతాయని మేము భావిస్తున్నాం. పాడేరు డివిజన్‌లో 70 పనులకు గాను మంజూరు చేసిన రూ.22,75,00,000 లతో రోడ్ల పునఃనిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. ప్రధానంగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుంచి ఈ కార్యక్రమాలు చేస్తున్నాం.

గౌరవ సభ్యులు రాజయ్య గారు, జాతీయ రహదారి గురించి అడిగారు. జాతీయ రహదారి, ట్రైబల్ వెల్ఫేర్ శాఖకు సంబంధించిన అంశం కాదు. జాతీయ రహదారుల పనులు నేషనల్ హైవేస్ శాఖ వారు

చేస్తారు. రోడ్లు,భవనాల శాఖ పనులు సంబంధిత శాఖ వారు చేస్తారు. పంచాయతీ రాజ్ పనులు ఆ శాఖకు సంబంధించిన అధికారులు చేస్తారు. ఏజెన్సీ ప్రాంతాల రోడ్లకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, ప్రతీ గ్రామానికి లింక్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ డిపార్ట్‌మెంట్ నుండే కాక, ఆర్ఐఏడీ డిపార్ట్‌మెంట్ నుంచి కూడా నిధులు మంజూరు చేసి అన్ని రోడ్లను లింక్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. పాడేరుకు నిధులు ఎందుకు మంజూరు చేయడం లేదని రాజారావుగారు అడిగారు. పాడేరు డివిజన్ మినహా, అన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో రూ.525.89 లక్షల వ్యయంతో, 621 రోడ్ల పనులను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ చేపట్టింది. పాడేరు డివిజన్‌లో ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ, మిగతా డివిజన్లలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ వారు చేస్తున్నారు. అధ్యక్షా, రాజారావు గారి పాడేరు డివిజన్‌లో పనులు జరగడంలేదని వారు అడగడం కరెక్ట్ కాదు. మా ఒక్క డివిజన్‌లో ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ శాఖ నిర్మాణపు పనులు చేపడుతుంది. మిగతా డివిజన్లలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ నిర్మాణపు పనులు చేపడుతుందని తమ ద్వారా సభ్యులకు తెలయజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: That is enough. Anything specific దేముడు గారూ...

శ్రీ జి. దేముడు: అధ్యక్షా, మంత్రిగారిని తమరి ద్వారా స్పెసిఫిక్‌గా ఒక ప్రశ్న అడుగుతున్నాను. పాడేరు డివిజన్‌ను, ఐటీడీఏ చూస్తుందని మంత్రిగారు చెప్పారు. ఐటీడీఏలో నిధులు ఉండి కూడా రెండు సంవత్సరాల నుండి జనరల్ బాడీ మీటింగ్‌ను గవర్నమెంట్ ఎందుకు కండక్ట్ చేయలేదు? పాడేరు డివిజన్‌లోని 11 మండలాలలో ఐటీడీఏ పనులు చేపట్టినట్లయితే, అవి భూమి మీద చేస్తున్నారా, లేక చంద్రమండలంలో చేస్తున్నారా? అనే విషయం మాకు అర్థం కావడం లేదు. మా ఎమ్ఎల్ఏలకు నిర్మాణపు పనులు ఎక్కడ చేస్తున్నారో కనపడుటలేదు. మండల హెడ్ క్వార్టర్స్‌కు, 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండల మీద కట్టడాలకు, భవన కట్టడాల శాఖకు నిధుల కేటాయింపులు ఒకే విధంగా జరుగుతున్నాయి. కొండల మీద నిర్మాణాలకు, హెడ్‌లోడ్ వెళ్లడానికి నిధులను మంజూరు చేయడం లేదు. కొండల పైకి హెడ్‌లోడ్ వెళ్లక పోవడం వలన పనులు ఆగిపోతే, నిధులు ఖర్చు కావడం లేదని బిల్డింగులను కాన్సిల్ చేస్తున్నారు. మా పాడేరు నియోజక వర్గంలో ఎప్పుడూ ఇదే విధంగా జరుగుతోంది. రోడ్లు ఎవరు కడుతున్నారన్న విషయం మాకు అనవసరం. ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి గానూ, ఏజెన్సీలకు కేటాయించిన నిధలను, మైదానాలకు తీసుకుంటున్నారు. డిపార్ట్‌మెంట్ రోడ్ల నిర్మాణం చేస్తుందా, నామినేషన్లు ఇస్తారా లేక జీవోలో మార్పు చేసి రోడ్లు వేయిస్తారా, లేదా? మాకు కావలసింది రోడ్ల నిర్మాణం .

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్: అధ్యక్షా, గవర్నింగ్ బాడీ గురించి నేను తెలుసుకుంటాను. గుట్టల మీద రోడ్లు వేయాలంటే, హెడ్‌లోడ్స్ ఉంటాయి కాబట్టి దానికి వేరే ప్రొవిజన్స్ పెట్టాలి. దానిని కూడా పరిశీలించి ఏ విధంగా పనులు పూర్తిచేయాలో, తగు చర్యలు తీసుకుంటాం.

214

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## 13వ సమావేశం

ప్రశ్న నెం.9244

సర్వశ్రీ/శ్రీమతి
ఆదాల ప్రభాకర్ రెడ్డి,
ఆనం వివేకానందరెడ్డి,
ఎన్. సుబ్రమణ్యం,
మాగుంట పార్వతమ్మ,
కె.విష్ణువర్ధన్ రెడ్డి,
ఎం.చంద్రశేఖర్‌రెడ్డి,
ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) రాష్ట్రంలో ప్రభుత్వం ద్వారా ప్రతిపాదించిన వివిధ పథకాల క్రింద అనేక గృహాల నిర్మాణం కోసం బ్యాంకులు ఇచ్చిన రుణాల సంఖ్యతో పాటు, సదరు రుణాల కోసం ఇచ్చిన మొత్తం ఎంత?

బి) ఇంకా ఇవ్వవలసిన రుణాల సంఖ్య ఎంత?

సి) బ్యాంకులు కఠినమయిన నియమాలను విధించిన విషయానికి సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసిన విషయం కూడా వాస్తవమేనా?

**సమాధానం**

ఎ, బి, సి)
వివరణ సభా సమక్షంలో వుంచడమయింది.

**(పై సమాధానం గౌరవ గృహ నిర్మాణ శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది)**

**గృహ నిర్మాణ శాఖ, యు.ఓ.నోటు నెం. 388/సమన్వయం.ఎ1/2008-5,**
**తేదీ 14-3-2008**

h1C

## ప్రశ్న నెం. 9244 (ఎ), (బి), (సి) కి సమాధానంగా సభా సమక్షంలో ఉంచే వివరణ

ఎ) గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమం కోసం, బడ్జెటు ద్వారానే ప్రభుత్వం రుణాలను సమకూర్చడమవుతుంది. ఈ కార్యక్రమం క్రింద మంజూరు చేసిన రుణాల సంఖ్య ఈ క్రింది విధంగా ఉన్నాయిః

| | సంఖ్య | రుణ మొత్తం (రూ.కోట్లలో) |
|---|---|---|
| 2006-07 ఇందిరమ్మ (1వ దశ) | 16,21,841 | రూ.2,838.22 |
| 2007-08 ఇందిరమ్మ (2వ దశ) | 20,99,684 | రూ.3,674.45 |
| మొత్తం | 37,21,525 | రూ.6512.67 |

పై వాటికి అదనంగా, 1వ దశలోని ప్రతి గృహానికి రూ. 10,000/-, 2వ దశ కార్యక్రమంలో ప్రతి గృహానికి రూ. 20,000/- వంతున స్వయం సహాయక గ్రూపుల ద్వారా అదనపు రుణాన్ని మంజూరు చేయడమవుతున్నది. ఇప్పటివరకు స్వయం సహాయక గ్రూపుల ద్వారా బ్యాంకులు 9,74,356 రుణాలను మంజూరు చేశాయి.

పట్టణ గృహ నిర్మాణ కార్యక్రమం కోసం బ్యాంకుల ద్వారా వ్యక్తిగత రుణాలను కూడా మంజూరు చేయడమయింది. ఆ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయిః

మంజూరు చేసి విడుదల చేసిన రుణం

| వరుస సంఖ్య | పథకం | సంఖ్య | మొత్తం (రూ.కోట్లలో) |
|---|---|---|---|
| 1. | వాంబే | 56,278 | 127.16 |
| 2. | ఆర్‌జికె | 52,541 | 277.00 |
| 3. | ఇందిరమ్మ పట్టణ | 13,877 | 5.44 |
| | మొత్తం | 1,22,696 | 409.60 |

బి) ఇంకా ఇవ్వవలసిన మిగిలిన రుణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయిః

ఎ. గ్రామీణ 27,47,169 రుణాలు (ఎస్‌హెచ్‌జి)
బి. పట్టణ 4,74,364 రుణాలు

| వరుససంఖ్య | పథకం | గృహాల సంఖ్య | మొత్తం కోట్లలో |
|---|---|---|---|
| 1. | వాంబే | 12,724 | 21,425 |
| 2. | ఆర్‌జికె | 6,569 | 92,211 |
| 3. | ఇందిరమ్మ పట్టణ | 4,55,071 | 1,799.161 |
| | మొత్తం | 4,74,364 | 1,912.797 |

సి) లేదండీ. పట్టణ గృహ నిర్మాణ కార్యక్రమానికి, వ్యక్తిగత రుణాలను సమకూర్చడానికి ఎస్‌ఎల్‌బిసి అంగీకరించింది. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ప్రతి మునిసిపాలిటీ కోసం సర్వీస్ ప్రొవైడర్లను నియమించడమయింది. బ్యాంకులు తమ విధానాల ప్రకారం రుణాలను మంజూరు చేస్తున్నాయి.

**బొత్స సత్యనారాయణ,**
గృహనిర్మాణ శాఖ మంత్రి.

మిస్టర్ స్పీకర్: ఈ అంశం పూర్తి కాగానే రిప్లై కూడా ఉంది.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, ప్రజా రంజితమైనటువంటి ఈ ప్రభుత్వంలో, పేద, మధ్యతరగతి ప్రజల కలలను సఫలం చేసే విధంగా మన ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.రాజశేఖర రెడ్డి గారు చేపట్టిన సంక్షేమ పథకాల్లో, అత్యంత ముఖ్యమైనది గృహ నిర్మాణ పథకం . అటువంటి గృహ నిర్మాణ పథకం క్రింద నెల్లూరులో , రాజీవ్ గృహకల్ప పథకాన్ని పేద, మధ్య తరగతి ప్రజల జీవనసరళిని మార్చడానికి, ఒక్కొక్కరికి రూ.2.50 లక్షలను కేటాయించడం జరిగింది.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఆవనం వివేకానంద రెడ్డిః ★★ * ఆ ఆనందాన్ని చూసి తరించండి నాయనా.

( తిరిగి తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఉ.9.30

(అంతరాయం)

అధ్యక్షా, ఈ జీవన సరళిని,,,,,,

(అంతరాయం)

MR.SPEAKER: I will examine and remove it from the record. The language must be very cautiously used. No scope for emotions. Anything unparliamentary will be expunged.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, నేను ఏమి అన్ పార్లమెంటరీ మాట్లాడలేదు. వాళ్లు మాట్లాడిన దానికి స్నేహపూర్వంగా చెప్పాను. నేను మాట్లాడిన దాంట్లో అన్‌పార్లమెంటరీ వుంటే నేను విత్‌డ్రా చేస్తున్నాను.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: నేను చెప్పాను కదా. I have already cautioned the member. I told him very clearly. ఆ శబ్దం ఏది వాడారో I will go through it. I will just examine it.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, నేను ఏమి వాళ్ల గురించి మాట్లాడలేదు.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: నేను ఏమి చెప్పాను If he said the same word, I will examine it. I have reprimanded the member. Nobody dare use unparliamentary expressions here. Now it is very clear. Either from this side or that side, let us be very cautious. Now on the main question please.

శ్రీ యనమల రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, ఈ సభ ఎటు పోతుందో ఎవరికి అర్థం కావడంలేదు. ఒకసారి ఎంఎల్‌ఏలు అంతా★★అన్న తరువాత హౌస్‌లో కూర్చోడం ఎందుకు? మేము అంతా వెళ్లిపోతాము.

MR.SPEAKER: What is this? I did not hear it well. If it is the same word Ramakrishnudu Garu, definitely it is objectionable. I have already reprimanded the Member.

---

* Expunged as ordered by the Chair

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, మీరు రికార్డు చూడండి, ఎంఎల్ఏలు★★అన్న తరువాత ఈ అసెంబ్లీలో ★★ ఎందుకు కూర్చోవాలి? ★★ సభలాగా వుందా ఇది ?

మిస్టర్ స్పీకర్: నేను ఏమి చెప్పాను మీకు? If the member has used it, he has to withdraw it. He will withdraw it. It is not good.

If you have used that word, please withdraw it and apologize.

SRI ANAM VIVEKANDA REDDY: Yes Sir. అధ్యక్షా, నేను అన్న మాట ఆ ప్రక్క నుంచి అక్కడ ఉపన్యాసం మీరు కావాలంటే బయట డబ్బాకొట్టుకో అన్నారండి, ఈ విధంగా మాట్లాడే వాళ్లు★★ అండీ, నేను ఏమి అనలేదు. అది కాని అబ్జక్షన్‌బుల్ అయితే నేను తప్పకుండా విత్‌డ్రా చేసుకుంటాను, క్షమించమని అడుగుతున్నాను. రాజశేఖరరెడ్డిగారు దాదాపు 740 మంది కుటుంబాలకు 2 1/2 లక్షల రూపాయల ఆస్థిని ఇచ్చే కార్యక్రమం నెల్లూరులో రాజీవ్ గృహకల్ప తరుపున ఏర్పాటు చేయడం జరిగింది. వారికి, బొత్సా సత్యనారాయణ, హౌసింగ్ మంత్రిగారికి, మేము ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. దాదాపు 100 ఇళ్లకు ఇంకా లోనింగ్ సరిగా రానందువల్ల ఇబ్బంది పడుతున్నారు. మరో బృహత్తర పథకం, ఇందిరమ్మ పథకం ఫస్టు ఫేజ్‌లో 190 ఎకరాల్లో వై.ఎస్.నగర్‌లో 6,780 మందికి పట్టాలు పంచారు. 6 కోట్ల రూపాయలతో లే అవుటు వేసి 30, 40, 100 అడుగులతో రోడ్లు, కరెంటు సదుపాయం, బోర్లు ఇవి అన్ని వేసి దాదాపు 1 1/2 లక్షల రూపాయలు ఆస్థిని మా ఆడపడుచుల చేతుల్లో పెట్టడం జరిగింది.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఏమి బాధ ఇది, జరిగింది చెబుతున్నాను, మాకు కావలసింది అడుగుతున్నాను. జరిగింది వినలేకపోతే ఎలాగండి?

శ్రీ ఇ.దయాకరరావు (వర్ధన్నపేట): అధ్యక్షా, వారికి దమ్ముందా?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, నాకు దమ్ము ఉందా అని అడుగుతున్నారు, అది అబ్జక్షన్ నాకు దమ్ముం వుందా అని అడిగితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్: సభలో దమ్ము, ధైర్యాలు కాదండి, ప్రశ్నలు అడగండి,

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, అందరం దమ్ము ఉన్న వాళ్లమే వచ్చింది. దమ్ము వుండ బట్టే అక్కడ నుంచి ఇక్కడకు వచ్చింది, దమ్ము లేకపోతే అక్కడే వుందుము మీ మాదిరిగా, వై.ఎస్.నగర్‌లో ఇళ్లకు పట్టాలు ఇచ్చే సందర్భంలో అక్కడ ఉన్న ఆడపడుచులకు వట్టి చేతులతో పట్టాలు ఇవ్వాలనే ఆలోచన చేయకుండా వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు చేతుల మీదగా నా స్నేహితులు, నా కాంగ్రేస్ కార్పొరేటర్లు కలసి చీరలు, గాజులు, పసుపు, కుంకములతో పట్టాలు అందిస్తుంటే ఆ కళ్లలో కనపడ్డడటువంటి ఆనందం ఏ విధంగా తొణికసలాండిందో అది చూస్తే తప్ప, ఇలా అరిస్తే అర్థం కాదండి అది చూస్తేనే అర్థం అవుతుంది. వళ్లు పులకించిపోతుంది. ఎందుకు చెబుతున్నాను అంటే నేను, మంత్రిగారు ఆనం రామనారాయణరెడ్డిగారు, నిన్న నెల్లూరుకి వెళ్లి 1200 ఇళ్లకు శంఖుస్థాపన చేశాము. ఆ ఆనందంతో ఈ రోజు సభకు తెలియచేస్తున్నాను. అక్కడ హౌసింగ్ వారు ఇచ్చే నిధులు చాలా త్వరితంగా ఇస్తున్నారు, సిమెంటు, ఇటుకరాయి తొందరగా ఇస్తున్నారు. కాని బ్యాంకర్సు ఇచ్చే 40 వేల రూపాయలు కొంత ఆలశ్యం అవుతుంది. దాని కోసం మంత్రిగారి దృ

ష్టికి తీసుకుపోతున్నాను. రెండో ఫేజ్‌లో మరో 200 ఎకరాల్లో లేఅవుటు వేస్తున్నారు. 11 వేల మంది ఇల్లు లేని ఆడపడుచులకు ఇళ్లు ఇచ్చే కార్యక్రమం వుంది. ఇవి అన్నీ సరిచేయాలని, హౌసింగ్ బోర్డు ఎంప్లాయిస్ తక్కువగా వున్నారు, వాళ్లను పెంచే అవకాశం ఏమైనా వున్నదా? అలాగే బ్యాంకర్సు మరింత ఎక్కువగా లాభించే అవకాశం వుంది. 200, 190 ఎకరాలలో మొదటి వై.ఎస్.నగర్‌లో స్కూళ్ల నిర్మాణం ఏమన్నా చేపడుతున్నారా? నరసింహయ్యగారు మా పోరాటం అన్నారు. పుల్లలు తీసుకొని పోయి, పాత చీరెలు దాని చుట్టూ చుట్టి ఇవి అన్ని మా స్థలాలు అని చెప్పి చీటీలు రాసి ఇచ్చారు వాళ్లు, అక్కడ ప్రతి ఒక్కరు ఆనందంతో వున్నారు. వారికి రాజీవ్ గృహకల్ప ఎప్పుడు ప్రారంభం అవుతుంది? స్కూల్సు ఎప్పుడు పెడతారు? అదే విధంగా బ్యాంకర్సుతో త్వరితంగా డబ్బులు ఇప్పిస్తారు. Pre-fabricated houses ఏదైనా మొదలు అయ్యే అవకాశం వుందా? లేదా? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ. 9.40

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు సాధారణంగా 5 నిమిషాలు విమర్శించి, తర్వాత ప్రశ్నలు అడుగుతారు. ఆయన 5 నిమిషాలు అభినందించి ప్రశ్నలు అడుగుతున్నారు. Everybody has his own right.

శ్రీ బొత్స సత్య నారాయణః అధ్యక్షా, గౌరవ సభ్యులు వివేకానంద రెడ్డి గారు, జరుగుతున్న ప్రోగ్రాం గురించి మాట్లాడారు. చాలా సంతోషం. ముఖ్యంగా వారు అడిగిన దానిలో నెల్లూరు పట్టణానికి సంబంధించి రాజీవ్ గృహకల్ప క్రింద నిర్మిస్తున్న ఇళ్ల గురించి వారు అడిగారు. రాజీవ్ గృహకల్ప క్రింద 704 యూనిట్స్ అక్కడ ప్రారంభించడం జరిగింది. 395 ఇప్పటికే బ్యాంకులలో రుణాలు మంజూరు చేసి, వాటిని కొద్ది రోజులలో ప్రారంభం చేస్తున్నామనే విషయాన్ని కూడా వారికి తెలియజేస్తున్నాం. ఇంకా 390 మంది లబ్దిదారులకు బ్యాంకుల నుంచి రుణాలు ఇవ్వవలసి వుంది. సుమారు రూ. 4.12 లక్షలు ఇవ్వవలసింది. దాని గురించి కూడా బ్యాంకు వారితో అధికారులు మాట్లాడుతున్నారు. త్వరలో ఆ రుణాన్ని కూడా మంజూరు చేస్తారనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఇంకా pre-fabricated houses గురించి కూడా అడుగుతున్నారు. నెల్లూరు పట్టణంలో సుమారు పూత్తురు అనే గ్రామంలో 400 ఎకరాల్లో సుమారు 10,000 మందికి అక్కడ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఇప్పటికే మునిసిపాలిటీ ప్రాంతంలో సర్వే జరిపాము. 10,000 మంది లబ్ధిదారులు వుంటారని మేము ఊహించి వాటికి సంబంధించిన లేఅవుట్ అందించి చేస్తున్నాము. ఇంతకు ముందే సభలో చెప్పాము. Pre-fabricated houses కు విదేశీ సంస్థలతో ఒప్పందం కుదిరింది. ఇప్పటికే వారు వచ్చి మెషినరీ కూడా మొదలు పెట్టారు. మద్రాసులో వున్న రిసెర్చ్ ఇన్‌స్టూట్యూట్‌తో వారు వచ్చి టెస్టింగ్ చేసి, వారు పూర్తిగా నివాసయోగ్యం వున్నవని చెప్పిన తర్వాతనే మన ఒప్పందం అమలు అవుతుందనే విషయాన్ని కూడా వివరించండం జరుగుతుంది. మద్రాసు వారు చెప్పితే ఇళ్ల కడుతామని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇందిరమ్మ ప్రోగ్రాం ఫేస్ I, ఫేస్ II, ఫేస్ IIIలో ప్రతి మండలాన్ని కూడా మూడు భాగాలుగా చేసి, ఒక్కొక్క భాగంలో ఒక వర్క్ ఇన్‌స్పెక్టరు వుండాలని నిర్ణయించి, సుమారు 6,000 మందిని అవుట్ సోర్సింగ్‌లో నియమించడం జరిగింది. 500 ఇళ్లకు ఒక వర్క్స్ ఇన్‌స్పెక్టర్ వుండాలని ఒక పాలసీ కూడా తీసుకోవడం జరుగుతుంది. ఆ ప్రకారం ఎక్కడనైన ఇబ్బంది వుంటే పరిష్కరిస్తాము.

(INTERRUPTIONS FROM SRI E.DAYAKAR RAO)

MR.SPEAKER: It is very specific Dayakar Rao Garu. Anyway, you will have reply coming later.

శ్రీ ఇ. దయాకర్ రావుః మంత్రి గారిని దయచేసి మీరు రూ. 40,000లకు రూ.10,000 రుణం ఇవ్వడం జరుగుతున్నది. ఇప్పుడు రూ. 20,000 రుణం కూడా ఇవ్వడం జరుగుతున్నది. కాని, జిల్లాలో గాని, నా నియోజక వర్గంలో కాని ఎక్కడ కూడా రుణం ఇచ్చిన పాపాన పోలేదు. బ్యాంకులు కూడా క్లియర్‌గా రుణాలు ఇవ్వమని చెబుతున్నారు. ఏదో ఒకటి, రెండు బ్యాంకులు మాత్రం రుణాలు ఇస్తున్నాయి. మీరు ఇచ్చే రూ. 20,000 నుంచి రూ. 30,000తో ఇళ్లు కట్టడం పూర్తి అవుతుందా? అధ్యక్షా, ఒకసారి మీరు ఆలోచించండి. అప్పుడు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో వున్నప్పుడు రూ. 20,000లకు ఇళ్లు పూర్తి అయ్యేది. అప్పుడు రూ. 80 సిమెంట్ రేటు వుండేది, ఇప్పుడు రూ. 200 సిమెంట్ రేటు అయింది. అప్పుడు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో వున్నప్పుడు స్టీల్ రేటు రూ. 1400 వున్న రేటు, ఇప్పుడు రూ. 57,000 ధర పెరిగింది. అప్పుడు తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంలో వున్నప్పుడు వేయి ఇటుకల రేటు రూ. 600 వుండేది, ఇప్పుడు వేయి ఇటుకల రేటు రూ. 4,000 నుంచి 5,000 అయింది. ఇసుక రేటు పెరిగింది. సుతారీ రేటు అప్పుడు ఇళ్ల కట్టించాడనికి రూ. 5,000లకు కాంట్రాక్టర్ వుండే, ఇప్పుడు రూ. 20000 కాంట్రాక్టర్ తీసుకుంటునది. అంటే నీరిచ్చేది ఒక సుతారీకి సరిపోతున్నది. మీ ఇందిరమ్మ క్రింద కట్టించే వాళ్లు ఇల్లుకు రూ. 3,000 వసూలు చేస్తున్నారు. వారికి, మీరు లైసెన్స్ కూడా ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చే రూ. 20,000 ఒక సూతారీకి సరిపోతున్నవి. దయచేసి రూ. 1,00,000 లేనిది ఇల్లు అయ్యే పరిస్థితి లేదు. ఈ రోజు ఇల్లు కట్టుకున్న వారు, ఆ వివేకానంద రెడ్డి గారి వద్దకు పోయి ఆనందం చూడమంటున్నాము. మీ మొద్దు శీను కళ్లలో వచ్చినట్లు, ఆ మహిళల్లో ఆనంద రావడం లేదు. ఆ మహిళలలోపట ఇళ్లు ఎందుకు కట్టుకున్నాము. అప్పుల పాలు అయ్యామని బాధ పడుతున్నారు. అది ఒకసారి ఆనందపడి తృప్తిపడామంటే అది చాలా తప్పు. దయచేసి మీరు ఒకసారి స్కీమ్‌కు రూ. 1,00,000కు పెంచే ఆలోచన వున్నదా? లేదా?

శ్రీ ఎం.ఎ. గఫూర్ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ఒకసారి దయచేసి చూడండి. ఇందిరమ్మ మొదటి దశ, రెండవ దశ మొత్తం కలుపుకుంటే 37,21,525 వేల ఇళ్లు మంజూరి చేశామని చెప్పారు. కాని, మంత్రి గారి సమాధానంలో ఈ గ్రూపులకు ఎంత మందికి రుణాలు ఇప్పించారంటే 9,74,356 మందికి, అంటే ఇందిరమ్మ మొదటి ఫేస్‌లో సగం మందికి మీరు ఇప్పించారు. ఇందిరమ్మ మొదటి ఫేస్ అయిపోయింది. ఇందిరమ్మ రెండవ ఫేస్ అయిపోయింది. ఇప్పుడు ఇందిరమ్మ మూడవ ఫేస్ జరుగుతుంది. కాని, మొత్తం దాంట్లో 25 శాతం రుణాలు రాలేదని, మీ సమాధానంలో వుంది. రూ.25,000లతో ఇళ్లు కట్టుకోవడం అసాధ్యమైన పని. మీరు ఇచ్చిన సమాధానంలో అర్బన్ ఏరియాల్లో ఒకసారి చూడండి. మొత్తం 4,74,364 మందికి రుణాలు ఇప్పింది మొత్తం 13,877. 4,74,364 మంది ఎక్కడ, 13,877 మంది ఎక్కడ? ఇది మొత్తం ఫెయిల్ అయిపోయింది. ఈ రకంగా గవర్నమెంట్‌లో performance వుంటే మీరు సిగ్గు పడాలి. కాబట్టి బ్యాంకు వారు మిమ్ములను కేర్ చేయడం లేదు. బ్యాంకుల వారు రియల్‌ఎస్టేటుకు, బిల్డర్స్‌కు అప్పులు ఇస్తున్నారు. గాని, పేద వాళ్లకు అప్పులు ఇవ్వడం లేదు. స్వయం సహాయక సంఘాల వారు ఘోరంగా విఫలం అవుతున్నప్పుడు, ఇప్పుడు వుండే ధరలలో ఇళ్ల నిర్మాణం జరుగుడం లేదు. దయచేసి నిర్మాణ వ్యయాన్ని రెట్టింపు చేస్తారా? లేదా? మరియు బ్యాంకు రుణాలను మంజూరు చేయించడం కోసం, అవసరమైతే కేంద్ర ఆర్థిక మంత్రి గాని, కేంద్ర బ్యాంకింగ్‌తో గాని ప్రత్యేకంగా మీరు జోక్యము చేసుకొని, అందరికి రుణాలు ఇప్పంచాలని అడుగుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా,గౌరవ మంత్రి గారు సుదీర్ఘంగా రెండు పేజిలలో సమాధానం ఇచ్చారు. సమస్య ఏమంటే ఇందిరమ్మ మొదటి ఫేస్ వారికి బ్రిడ్జి లోను రూ. 10,000 అన్నారు. మిగిలిపోయిన వారికి

రూ. 20, 000 అని డెరెక్షన్‌లు వచ్చాయా? లేదా? మరియు గౌరవ సభ్యులు దయాకరావు, గఫూర్ గారు మాట్లాడారు. కాబట్టి నేను వాటి గురించి మాట్లాడను. మొదటి దశలో ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలో 16,21,048 గృహాలు వున్నాయో, దాంట్లో దాదాపుగా 40 శాతం ఇప్పటికి బేస్‌మెంట్ స్థాయిలో, లింటల్ లెవల్ స్థాయిలో మిగిలిపోయి వున్నాయి. వాటికి సంబంధించి ధరలు విఫరీతంగా పెరిగిపోయి, వాటికి సంబంధించి యస్సీ, యస్టీ, బిసీ, లకు సంబంధించిన ఇళ్లు వున్నాయి. అయితే మిగిలిపోయిన ఇళ్లు ఏ స్థాయిలో వున్నాయి. వాటికి సంబంధించిన విషయాలలో, మీకు సంబంధించి మీ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం ఇచ్చి సహాయం చేయడానికి ఆలోచిస్తున్నారా? లేదా? ఈ మధ్య యస్సీ, యస్టీలకు సంబంధించి నోడల్ ఏజెన్సీ పెడతామని బయట వార్త పత్రికలలో చూశాము. అందువల్ల ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు ఇచ్చుటకు ఆలోచన చేస్తున్నారా? లేదా? అదనంగా రూ. 25,000 సైట్ ధర వుంది. దాని రూ. 50,000 పెంచడానికి, 40,000 పట్టాలు వుంటే 80,000 పట్టాలు చేయడానికి ఆలోచన చేస్తున్నారా? లేదా? అది మీ పరిశీలనలో వుందా? ఇప్పటి వరకు సైట్ స్వాధీన పరుచుకోలేని పరిస్థితి చాలా చోట్ల వున్నాయి. కోర్టు లిటీగేషన్‌లో వున్నాయి. వాటికి సంబంధించి ఇంకా ఎప్పుడులోపు మీరు సైట్ స్వాధీనపరుచుకుంటారు? దాని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా నేను మంత్రి గారిని అడిగేది నెల్లూరులో వున్నటువంటి మూడవ ఫేస్‌లో కూడా ఇళ్లు దాదాపు 28,000 ఇళ్లు ఇందిరమ్మ ఇళ్లు రాబోతున్నాయి.
ఉ.9.50

మూడు ఫేజెస్‌కి కలిపి దాదాపు 28 వేల ఇందిరమ్మ ఇళ్లు రాబోతున్నాయి. అవి కట్టాలంటే కొంత జాప్యం జరుగుతోంది. ఫస్ట్ ఫేజ్‌లో 6,780 ఇళ్లు, సెకెండ్ ఫేజ్‌లో 11,000 ఇళ్లు, థర్డ్ ఫేజ్‌లో ఇంకొక 11 వేల ఇళ్లు వస్తాయి. వీటికి స్థలాన్ని సేకరించడం జరిగింది. కొంత మందికి ఇవేమి కనపడవు. వాళ్లది కఠిన హృదయం. ఆ కఠిన హృదయంతో వాళ్లు చూస్తారు. పేద ప్రజల కళ్లలో ఆనందం కనబడుతుంటే వాళ్లు చూడలేరు. అంతటి కఠిన హృదయులు. మేము సున్నితమైన హృదయులము. పేద ప్రజలకు ఇళ్లు కట్టించాలి, వాళ్లని ఆదుకోవాలి, ప్రతి ఒక్కరికి ఇళ్లు కట్టించాలనే దృడ సంకల్పంతో ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. 28 వేల ఇళ్లు కట్టించే బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉంది. అది నెరవేరాలంటే, ప్రీ ఫాబ్రికేటెడ్ మెటీరియల్‌ని వాడాలి. అది తొందరగా ఫైనలైజ్ చేస్తే ఈ ఇళ్లు త్వరగా పూర్తిఅవుతాయి. ఆ కాలనీలు చూసుకునే భాగ్యం మాకు కలుగుతుంది. ఆ ప్రజలందరూ చాలా సంతోషిస్తారు. ఆ ప్రజల ఆశీస్సులు డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారికి, బొత్సా సత్యనారాయణ గారికి ఉంటాయని తెలియజేస్తూ ఇవి త్వరితగతిన పూర్తి చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ: అధ్యక్షా, ప్రశ్న గృహ రుణాలకు సంబంధించినది. గౌరవసభ్యులు చాలా విషయాలను ప్రస్తావించారు. ఇంటి తాలుకా నిర్మాణ వ్యయం పెరుగుతుంది కాబట్టి కాస్ట్ పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని అడిగారు. ఇంకా రిలేటెడ్ క్వశ్చన్స్ కూడా వేశారు. మధ్యాహ్నం డిమాండ్స్ పై రిప్లై ఉంది కాబట్టి, మొత్తం సమాచారాన్ని సభ్యులకు తెలియజేస్తాను. అర్బన్ హౌసింగ్ గురించి మాట్లాడారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మూడు వేల రూపాయలు తీసుకుంటున్నారని ఆరోపణ చేశారు. అది వాస్తవం కాదు. అందరికీ తెలుసు. వారి హయాంలో ఇంటింటికీ వచ్చి, వెయ్యి రూపాయలు లేక రెండు వేల రూపాయలు ఇస్తేనే ఇళ్లు శాంక్షన్ చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి గారు ఆలోచించి, ఈ విధంగా ఉండకూడదని, సాచురేషన్ అనే విధానాన్ని తీసుకొచ్చి, గ్రామాలలోని ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇవ్వాలని ఈ

కార్యక్రమాన్ని చేస్తున్నారు. ఒకరి దగ్గర వెయ్యి రూపాయలు తీసుకొని, ఇంకొకరి దగ్గర రెండు వేల రూపాయలు తీసుకొని చెయ్యడం లేదు. అందరికీ ఇవ్వాలని అనుకుంటున్నప్పుడు ఈ విధంగా ఎందుకు చేస్తాము? కమిటీలను కించపరిచే విధంగా మాట్లాడడం సబబు కాదని వారికి తెలుపుతున్నాను.

అధ్యక్షా, గఫూర్ గారు అర్బన్ హౌసింగ్ గురించి మాట్లాడారు. అర్బన్ హౌసింగ్‌కి సంబంధించిన లోన్స్ విషయంలో బ్యాంకులు ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు. ఈ ప్రాబ్లమ్ ఉందని మేము కూడా గుర్తించాము. ఫస్ట్ ఫేజ్‌లో ఎవరైతే బ్యాంకుల నుండి రుణాలు తీసుకోలేదో, వారికి నలభై వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వడంతోపాటు, ముప్పై వేల రూపాయల బ్యాంకు నుండి ఇప్పించడానికి సర్వీస్ ప్రొవైడర్‌ని పెట్టాము. బ్యాంకులతో రిలేషన్స్ ఉన్న వారిని, ఎక్స్ ఎంప్లాయిస్‌ని, ఆడిటర్స్‌ని పెట్టి లబ్ధిదారునితో 250 రూపాయలతో అప్లికేషన్స్ కొనిపించి, లబ్ధిదారుడు బ్యాంకుల చుట్టూ తిరగకుండా, సర్వీస్ ప్రొవైడర్ బ్యాంకుకి వారి అప్లికేషన్స్ తీసుకెళ్లి, నింపి, బ్యాంకుల ద్వారా రుణాలను మంజూరు చేయించే ఏర్పాటు చేస్తున్నాము. నెల రోజుల నుండీ మంచి ఫలితాలు వస్తున్నాయి.

అధ్యక్షా, వెంకట్‌రెడ్డి గారు కూడా మాట్లాడారు. మొదటి విడతలో బలహీన వర్గాల వారు ఇళ్లు కట్టుకోకుండా ఉండిపోయారు, వారికి ఆర్థిక సహాయం ఏర్పాటుకై ప్రభుత్వం ఏదైనా ఆలోచన చేస్తుందా అని వారు అడిగారు. అలాంటి వారికి, ప్రభుత్వం ద్వారా పది వేల రుపాయలను ఇప్పించే ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉంది. ఇంకా దాని గురించి డిసైడ్ చెయ్యలేదు. ఆ విషయం పై త్వరలో చర్య తీసుకుంటామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. మొత్తం ఎంత మందికి రుణాలిచ్చారని సభ్యులు అడిగారు. ఫస్ట్ ఫేజ్‌లో 16 లక్షల మందికి గృహాలు శాంక్షన్ చెయ్యగా అందులో 13 లక్షల మందిని మాత్రమే అర్హులుగా గుర్తించడం జరిగింది. ఎస్.హెచ్.జి ద్వారా రుణాలు తీసుకోవాలంటే కనీసం ఆరు నెలలు గ్రూప్‌లో మెంబర్‌గా ఉండాలి. గ్రూప్‌లో ఆరు నెలలు పూర్తి అయిన వారు పదమూడు లక్షల మంది ఉంటే, ఆ 13 లక్షల మందిలో 8 లక్షల 37,978 మంది అంటే యాభై రెండు శాతం మందికి రుణాలు మంజూరు చెయ్యడం జరిగింది. జనవరి నుండి సెకెండ్ ఫేజ్ స్టార్ట్ అయ్యింది. మంచి రోజులు లేవని ఇళ్లు ప్రారంభించలేదు. జనవరి నుండి పురోగతి బాగా ఉంది. ఇప్పటి వరకూ లక్షా ముప్పై ఆరు వేల మందికి ఇవ్వడం జరిగింది. ఎక్కడా వాస్తవాలను హైడ్ చెయ్యడాం లేదు. రెండు నెలల క్రిందటి వరకూ దీనికి ఒక పరిమితి ఉండేది. ఎస్.హెచ్.జి ద్వారా గ్రూప్‌కి లక్ష రూపాయలకు మించి రుణాలు ఇవ్వకూడదనే నిబంధన బ్యాంకర్స్ పెట్టారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి గారి సమక్షంలో ఒక సమావేశం జరిగింది. కేంద్ర ఆర్థిక మంత్రి గారు కూడా ఆ సమావేశానికి వచ్చారు. ఎస్.హెచ్.జి ద్వారా ఇచ్చే రుణాలకు లక్షరూపాయల పరిమితిని తీసి వెయ్యాలి అని చెప్పడం జరిగింది. సెకెండ్ ఫేజ్‌కి వచ్చేసరికి, పది వేల నుండి ఇరవై వేల రూపాయలు వరకూ రుణాలు ఇవ్వడానికి యాక్సెప్ట్ చెయ్యమని ముఖ్యమంత్రి గారు అడిగితే వారు అంగీకరించారు. అందరికీ ఇవ్వాలని ఆ పరిమితిని తీసివేసి దానికి సంబంధించిన సర్క్యులర్‌ని బ్యాంకర్స్‌కి పంపించడం జరిగింది. కాబట్టి బ్యాంకుల నుండి ఏ విధమైన అడ్డంకులు ఉండవు. బ్యాంకులతో co-ordinate చేసుకొని, వారితో సంప్రదింపులు చేయడానికి రూరల్ డెవలప్‌మెంట్ ఈ కార్యక్రమాన్ని చేస్తుంది. వాళ్లతో ఎప్పటికప్పుడు మేము co-ordinate చేసుకొని, వీడియో కాన్ఫరెన్స్‌లలో వారితో మాట్లాడి, త్వరితగతిన నిధులు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇళ్లు ఎందుకు కట్టుకుంటున్నామా అని లబ్ధిదారులు అనుకుంటున్నారని సభ్యులు అంటున్నారు. ఇవన్నీ సంక్షేమ కార్యక్రమాలు. ఇంతకు ముందు 25 వేల రూపాయలలో, 23 వేల రూపాయలతో ఇళ్లు కట్టుకునేవారని చెబుతున్నారు. 25 వేల రూపాయలు ఇస్తూ, బ్యాంకుల నుండి అప్పులిప్పిస్తూ, ఎవరైతే ముందుకు వచ్చి మాకు ఇళ్లు కావాలని అడుగుతున్నారో వాళ్లందరికీ ఇళ్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. మీరు ఇళ్లు కట్టుకొని అప్పుల పాలవ్వండి అని ఈ ప్రభుత్వం బలవంతం చెయ్యడం లేదు. ఇంతకు ముందు ప్రభుత్వాలలో మాకు ఈ అవకాశం రాలేదు, మాకు కూడా స్వంత ఇంట్లో పడుకునే అవకాశం కల్పించండి , మా కల నిజం చెయ్యండి అని లబ్ధిదారులు అడుగుతున్నారు. వారి కలను నిజం చెయ్యడానికి ముఖ్యమంత్రి గారు ఇందిరమ్మ పథకం ద్వారా ఈ కార్యక్రమాలను చేస్తున్నారని తెలియజేస్తూ, మధ్యాహ్నం డిమాండ్స్‌లో పూర్తి వివరాలు తెలుపుతానని సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎల్. రాజారావు: అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: రాజారావు గారు, మీరు నా ఛాంబర్స్‌లో కలవండి.

ఉ.10.00

## శంషాబాద్ విమానాశ్రయాన్ని కలిపే అప్రోచ్ రహదారి పనులను పూర్తి చేయుట

ప్రశ్న నెం.215(9174)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ, ముంతాజ్ అహమ్మద్ ఖాన్ (యాకత్‌పురా), మహమ్మద్ ముక్తాదా ఖాన్(కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి (చార్మినార్), మహమ్మద్ మెజాంఖాన్ (ఆసిఫ్‌నగర్), – గౌ. మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధిశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) 2008 మార్చి నెలలో, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభిస్తారన్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, అప్రోచ్ రోడ్ల పనులు పూర్తి చేయడమయిందా?

(ఇ) లేదంటే, సదరు పనులు ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధిశాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

(అ) అవునండీ, ఇప్పటికే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించడం జరిగింది

(ఆ) లేదండీ

(ఇ) 2008, అక్టోబరు లోపల అప్రోచ్ రోడ్లు పూర్త అవుతాయని ఆశిస్తున్నాం. అయితే, 2008 మార్చి నెల నుంచి అంతర్జాతీయ విమానాశ్రయంలో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమవుతున్నందున , సాఫీగా ట్రాఫిక్ వెళ్లేందుకు రేతిబౌలి నుండి ఆరాంఘర్ జంక్షన్ వరకు ఇన్నర్ రింగు రోడ్డును పటిష్టపరిచి, విస్తరించడం ద్వారా గ్రేడ్ కనెక్టివిటిని కల్పించడానికి ప్రతిపాదించడమయింది.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, this question is very important, because, it is about the connectivity of people living in Hyderabad, trying to reach to the International Airport. Sir, the answer given by the Hon'ble Minister, has mentioned about one single road i.e. inner ring road and Aram Garh Junction. Sir, I would like to know from the Minister is that, what about outer ring road Phase-I, which was supposed to have the connectivity to the International Airport? It was supposed to be completed Sir.

Where is it right now? At what stage it is? Second Sir, I also would like to know, if I am saying I am right or if I am wrong, I may be corrected, laying of N.H. NO.7 service lane. There was connectivity road for 4-lane Srisailam State High Way. What about that? Nothing mentioned about 4-lane Srisailam State High Way on its East, what about this Road? Proposed 8-Lane 24.38 KM excess control outer ring road. Widening 52 KM with many fly over. Then 4 Lane 11.6 KM long P.V. Narsimha Rao Elevated Express way. What has happened? Multiple Traffic Management initiative adjusted to suit alternate 4 lane P-7 to De congested Srisailam Highway. I would like to know about these roads. Road starting from Secunderabad Railway Station, one road was proposed from Secunderabad Station to Habsiguda-Uppal-L.B. Nagar-D.M.R.L. and Chandrayangutt. What about this? People staying at Begumpet Airport- Greenlnds - Banjara Hills Road Nos. 10 and 12 – Masab Tank, Athapur- Aram Garh. What has happened about this? Again people living at Madhapur, Hitech City-Cyberabad from Makta Darga-BHEL, Gachi Bowli-Reti Bowli and again Aram Garh, how much road widening is done on this? People living at Jubilee Hills, road was proposed from Jubilee Hills via Narne Road Junction-Reti Bowli and again Aram Garh. What about this? People living at Nampally Railway Station-Gosha Mahal-NPA-Aram Garh. What has happened about this road?

Another road from Dilsukhnagar-L.B. Nagar-DMRL-Chandrayangutta. What has happened to this? Nothing has been mentioned. People living at RTC X Roads – Koti-Afzal Gunj-NPA and Aram Garh. These are the roads, which are already been proposed.

Finally coming to Old City, people living at Charminar, they have to go from Falaknuma and then Chandrayangutta. I would like to know what has happened about all these roads. Now when the study of the people living at Begumpet or Secunderabad will have to travel for four hours to reach the International Airport. If they catch flight for an hour, they have to start 5 hours before. Second the most important thing 10,000 people crew staff is working in Airport at Begumpet. Now, the entire staff would be shifted to Shamshabad. The reporting time for crew staff is 2 hours before. If the flight is at 1200 hrs, they have to reach at 1000 hrs, travelling time 4 and half hours reaching 2 hours and then flying hours. How would all this be made operational? It is such a serious issue and such an answer is given. Only one road has been mentioned from Aramgarh. I would like to know for people of Banjara Hills and people living at Jubilee Hills road from Filmnagar, Narne and from there also, one more road proposed from Hussain Shah Darga to Hitecech City. What about Masab Tank road widening? You also stay at Banjara Hills and our Party has proposed the Road. Hakimpet Army Defence area is there, that road could have been joined to Reti bowli Junction fly over coming up. But nothing was done. What has happened? How do we reach Airport from Punjagutta? What is the fate of Punjagutta Fly Over?

MR SPEAKER: You have raised quite a lot queries with lot of suggestions on roads. You have suggested so many roads, not suggested but proposed.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌ.సభ్యులు అడిగిన వాటన్నింటికి సమాధానాలు చెపుతాను. నాకు మీరు రెండు నిమిషాల టైమ్ ఇవ్వాలి. ఏయే పనులు ఏయే డిపార్టుమెంట్ల ద్వారా చేపట్టబడుతున్నాయో చెపుతాను.

ప్రతిష్టాత్మకమైనటువంటి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మిస్తూ ఉండగానే, కావలసిన సౌకర్యాలతో కల్గినటువంటి కనెక్టివిటీ రోడ్లు వేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఏర్పాట్లన్నీ చేయడం జరిగింది. సరోజినిదేవి కంటి ఆసుపత్రి నుండి ఎన్‌హెచ్ 7 మీదగా ఆరాంఘర్ జంక్షన్ వరకు పి.వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హై వే మొత్తం 11.6 కి.మీ. పొడవుతో రోడ్డు నిర్మించడం జరుగుతోంది. దీని అంచనా విలువ రూ. 439 కోట్లు.

ఇది హుడా చేపడుతోంది. ఈ పనులు 2008, అక్టోబరు మాసాంతానికి పూర్తి అవుతాయి. అవుటర్ రింగు రోడ్డు ఫేజ్ 1 కింద గచ్చిబౌలి నుండి శంషాబాద్ వరకు మొత్తం 24.38 కి.మీ. రోడ్డును హుడా చేపడుతోంది. దీని అంచనా విలువ రూ. 699 కోట్లు. పనులు అక్టోబరు,2008 మాసాంతానికి పూర్తవుతాయి. ఇన్నర్ రింగు రోడ్డు (పి7) మైలదేవరాపల్లి జంక్షన్ నుండి శ్రీశైలం హైవే మీద ఉన్న మామిడిపల్లి మరియు జల్‌పల్లి వరకు 7 కి.మీ. రోడ్డు వేయబడుతోంది. దీని అంచనా విలువ రూ. 60 కోట్లు. హుడా చేపడుతోంది. ఈ పనులు 2008 ఏప్రిల్ మాసాంతానికి పూర్తవుతాయి.

ఉ. 10 . 10

అలాగే ఉన్న రింగ్‌రోడ్ వెడల్పు చేయడానికి , వరంగల్ సందీప్ థియేటర్ దగ్గర నుండి ఉప్పల్ జంక్షన్ వరకు, ఒవైసీగారి హాస్పిటల్ నుండి ఆరామ్ ఘర్ జంక్షన్ వరకు అంచనావ్యయం రు . 150 కోట్లు . జిఎంహెచ్‌సి మరియు ఆర్ అండ్ బి చేపట్టినవి మే, 2008 వరకు ఈ పని కూడా పూర్తవుతుంది . చార్మినార్ నుండి ఫలక్‌నుమా వరకు రోడ్ వెడల్పు పనులు పూర్తి అయినాయి . చాంద్రాయణ గుట్ట నుండి బార్కాస్ వరకు సర్వే పూర్తయింది . రోడ్ వెడల్పు పనులు మే, 2008 వరకు పూర్తి అవుతాయి . పురానాపూల్ నుండి బహదూర్‌పురా వరకు మరియు బహదూర్‌పురా నుండి ఆరామ్‌ఘర్ జంక్షన్ వరకు సర్వే పనులు జరుగుతున్నాయి . రోడ్ వెడల్పు మే, 2008 వరకు పూర్తి అవుతుంది . ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ చేపట్టిన శ్రీశైలం రోడ్ నుండి ఎన్ హెచ్ 7 ఇంప్రూవ్‌మెంట్ పనులు, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ మరియు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు చేపడుతున్నారు . వీటిని త్వరగా పూర్తిచేసి ఏ విధమైన అసౌకర్యం లేకుండా విమానాశ్రయానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి, ప్రయాణీకుల సంఖ్యను బట్టి సౌకర్యాలను కలిగించడానికి త్వరగానే గౌరవసభ్యులు ఒవైసీగారు చెప్పినట్లుగా పూర్తిచేయడానికి ప్రభుత్వం కూడా యుద్ధప్రాతిపదికన ఈ కార్యక్రమాలన్నీ కూడా చేస్తున్నాము . కనుక ఆందోళన చెందాల్సిన అవసరం లేదు . వారు అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పడం జరిగింది . అతిత్వరలో ఈ కార్యక్రమం పూర్తిచేస్తామని చెప్పి తమకు మనవిచేస్తున్నాను . Airport connectivity will be given by the end of April. తప్పకుండా ఏప్రిల్ మాసాంతం లేక మేనెల వరకు ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ పనులు పూర్తిచేస్తామని తమద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

MR.SPEAKER: Yes, Minister says the works are in full swing. He reassured that by the end of May the entire connectivity will be completed.

SRI AKBARUDDIN OWAISI: I would like to bring to your kind notice that on what full swing it is going on? I think with the outer ring road, the total work completed is 60% Sir. And the connectivity reached for the completion of the outer ring road will take another two years. Secondly, Sri P.V.Narsimha Rao Express-way from Mehidpatnam to Aramghar, you see over here, total pillars required for that express-way are 346 pillars, out of that, till now only 106 pillars have been constructed Sir.

MR.SPEAKER: Owaisi Saab, a small interruption. Your apprehension is that what the Minister has assured would not be completed, because the phase of the works are not to the tune of time of completion. That is your apprehension.

SRI AKBARUDDIN OWAISI: I just want to bring to the notice of the Hon'ble Minister, the Government and this House that it is very important that people are going to face a lot of problems travelling from one end to another just to reach the

International Airport, Shamshabad, Sir it is not only the completion of the Airport. What is most important is connectivity Sir. The Airport might be very Hi-Tech, very advanced, and very nice, but, the question is whether the roads are capable enough to reach the Airport? This is most important. That is why I am raising this question Sir. Not only that Sir. a passenger is going to suffer in the traffic jam, after reaching the Airport, he has to shell out Rs.800/- for domestic charges and Rs.1,000/- for International charges. He has to give toll fee to GMR. How much of money is going in that Sir? Just in one month the GMR would be collecting forty crores of rupees only on International. The Begumpet Airport in one year, it has passed 23 million. Two crores, thirty lakhs people have travelled in just one year. You just see the calculation if two crore people are travelling. When they are collecting so much of money, what about the connectivity for the people? That is why I want to bring to your notice. I need some time in this Sir. When I am talking about total pillars, not even 20% of the pillars have been erected there at Sri P.V. Narsimha Rao express way. What about the connectivity from Secunderabad? No road widening has been taken up Sir. In another question to my reply in the House, how many road widening works were taken up by the Municipal Corporation, they said that they had taken up 72 road widenings. In that 72 road widenings as per their reply, total property which is getting affected is 6,000. Out of that, how many properties they have taken over? It was only 50%, less than 3,000 properties were taken over. The Panjagutta Flyover is like that Sir. The N.H.-4 and 7 is like that. The outer ring road is like that.

MR.SPEAKER: The Minister has understood the spirit of your question.

SRI AKBARUDDIN OWAISI: How will you go to the Airport via Banjara Hills? If you want to go to the Airport, you will ring up your vehicle alarm and the Traffic Police will arrange the way for you.

MR SPEAKER: I rarely go to the Airport. Since you have mentioned about it, does it mean to say that there should be no connectivity?

.

SRI AKBARUDDIN OWAISI: All V.I.Ps will get the way Sir. How will the common people go there? Nobody is serious about it.

MR.SPEAKER: It is a matter of concern, which the Minister would explain now.

SRI AKBARUDDIN OWAISI: Minister Sab has already told. Now let me tell. I want to tell the Hon'ble Minister how many roads have been completed and how many have not been completed.

MR.SPEAKER: Yes Minister will respond to that. You please complete in another two minutes.

SRI AKBARUDDIN OWAISI: Minister Sab has not replied to my question. I have asked about the Greenlands Flyover and Panjagutta Flyover, when they were to be completed?ĐèþĐèþĐèþĐèþĐèþĐèþĐèþĐèþĐèþĐèþĐèþĐèþĐèþĐèþ§æþ

MR.SPEAKER: Yes, Minister will explain. వారి దగ్గర రెండు మూడు క్వ్రీస్ ఇంకా ఉన్నాయి . వారు అడిగిన తరువాత మీరు రిప్లయి ఇవ్వండి .

SRI AKBARUDDIN OWAISI: When you are going to inaugurate that Flyover? Have you checked the strength of the Flyover? Because it has fallen once. Khairatabad Flyover, in the Newspaper it has come. The area of Flyover which was constructed by

the Railway has developed cracks. So many people are travelling on that Khairatabad Flyover Sir. What repairs has been taken so far I would like to know. When would this express way be completed? The Hon'ble Minister can be very specific in giving the time sir. When will be the express way be completed? When outer ring road would be completed? When these roads which are mentioned would be completed Sir? Once again I want to read out i.e. Charminar, Faluknama, Chandrayanagutta, from last 20 years this road is pending for widening. When would this road be completed? How much more time is needed for that? From RTC Cross Roads, Koti, Afzalgung to Aramghar when would be completed? Underpass at Aramghar junction, it was supposed to be completed in the month of March. when would that be completed Sir? Only 50% is completed. Dilsukhnagar, L.B.Nagar, DMRL, Chandrayangutta, when would these roads be completed? I would also like to know about Madhapur road. About Cyberabad you also told about that Sir. In Cyberabad, KPHB Colony, BHEL, Gachibowli, Retibowli, Aramghar junction, everybody is coming to Rethibowli Junction. The question mark over here is that whether the Retibowli Junction has got that much of capacity Sir? In Hyderabad 24 lakhs of cars are moving per day. How are you developing that Junction? Begumpet Airport, Greenland, Banjara Hills, Masab Tank, Masab Tank road, every day you will travel. How congested it will be? Even we are not able to move from that road Sir. Is that road completed? Police has given a report that no malls permission will be given and parkings should not be made on the road. Whether any action has been taken in that regard? How would the passengers reach Sir? Cargo road also not completed. Road which was dedicated only for the Airport Staff, that is also not completed. How have you started the Airport? Madam Sonia Gandhi came and Inaugurated the Airport Sir.

MR.SPEAKER: Minister will explain.

శ్రీ కె రంగారావు : అధ్యక్షా, ఈ ఉన్నతమైన విమానాశ్రయానికి కావలసిన సౌకర్యాల విషయంలో గౌరవసభ్యులు ఆందోళన చెందారు . మేము వారితో ఏకీభవిస్తున్నాము గానీ ప్రభుత్వం మాత్రం ఈ ప్రాముఖ్యతను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయడంలేదని , ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రిగారు సమావేశాలకు అధికారులను పిలిచి వారితో చర్చించి ఈ కనెక్టివిటీ విషయంలో చాలా బాధ్యతగా తీసుకుని పూర్తి చేయాలనే విషయం, వారు అధికారులకు ఆదేశించడం జరిగింది .

ఉ.10.20

32 రేడియల్ రోడ్స్ ప్లాన్ చేసి దశల వారీగా పూర్తి చేయడం జరుగుతుంది. నాలుగు రోడ్లు జపాన్ బ్యాంక్ ద్వారా ఆర్థిక సహాయం తీసుకొని పని చేయడం జరుగుతుంది. పి.వి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేని 328 పిల్లర్స్‌లో 160 పిల్లర్స్ పూర్తి చేయడం జరిగింది. ఓఆర్ఆర్ ఔటర్ రింగ్ రోడ్ నాలుగు లైన్స్ కనెక్టివిటి ఏప్రిల్ మాసాంతానికి ఇవ్వడం జరుగుతుంది. పి. వి. నరసింహారావు ఫ్లై ఓవర్ అక్టోబర్ నెలాఖరుకి పూర్తవుతుంది. ఆరాంఘర్ అండర్‌పాస్ అక్టోబర్ నాటికి పూర్తవుతుంది. ఇది అగ్రిమెంట్ ప్రకారంగా అక్టోబర్ 2008 నాటికి పూర్తవుతుంది. అగ్రిమెంట్ ప్రకారంగా జరుగుతుంది. పంజాగుట్ట ఫ్లై ఓవర్ ఏప్రిల్ 15వ తేదీకి పూర్తవుతుంది. బంజారాహిల్స్ రోడ్ నెం: 1 పూర్తవుతుంది. చార్మినార్, ఫలక్‌నుమా రోడ్ ఏప్రిల్ మాసాంతానికి పూర్తవుతుంది. ఈ విధంగా ఔటర్ రింగ్‌రోడ్ ప్లాన్ ఫేజ్ 1 డిసెంబర్ 2008 నాటికి పూర్తవుతుంది. ఒక పద్ధతి ప్రకారంగా అనేక డిపార్ట్‌మెంట్స్ ఇందులో ఇన్‌వాల్వ్‌అయి ఈ కార్యక్రమాలు త్వరగా పూర్తి చేసి విమానాశ్రయానికి కావలసిన కనెక్టివిటి అతి త్వరలో చేస్తాము. ఈ సమస్యలు పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పని చేస్తుంది. పూర్తి చేస్తుంది. అంతమాత్రాన విమానాశ్రయం కట్టిన తరువాత వాటికి కావలసిన సౌకర్యాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసే సమస్య లేదు.

కనెక్టివిటి విషయంలో గౌరవ ముఖ్యమంత్రి చాలా పర్టికులర్‌గా ఉన్నారు. ఎప్పటికప్పుడు ఆ విషయాలు పరిశీలన చేస్తున్నారు. పర్యూ్య చేస్తున్నారు. గౌరవసభ్యులకు మనవిచేసేదేమంటే, 2008 అక్టోబరునాటికి కనెక్టివిటి అంతా పూర్తి చేస్తామని తమ ద్వారా గౌరవసభ్యులు అక్బర్‌గారికి తెలియచేస్తున్నాను. ఇంకా ఏమైనా కార్యక్రమాలు ఉంటే సభ్యులను అడిగి వారి సలహాలు తీసుకొని వాటిని అనుసరించడానికి , మేమూ, అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాము.

MR.SPEAKER: Question No.8942 Minister for Transport. Owaisi Saab, Minister said that by October, most of it would be completed, and in due course he said that he would be interacting with the Hon'ble Members. You can also give your suggestions.

SRI AKBARUDDIN OWAISI: The Hon'ble Minister has not told anything about Metro Train, Mono Train, and connectivity. GMR Company is collecting a lot of money from the passengers.

MR.SPEAKER: It will come up. You will have opportunities keep coming up.

**విశాఖపట్నం నుండి నాగాలాండ్‌కు నాఫ్తా తీసుకుని వెళ్లే లారీలకు అనుమతులు**

ప్రశ్న నెంః216 (8942)

శ్రీ దేవినేని రాజశేఖర్, (కంకిపాడు) గౌ.న రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) సరియైన తనిఖీ లేకుండా కోస్తా జిల్లాల ద్వారా విశాఖపట్నం నుండి నాగాలాండ్ వరకూ నాఫ్తాను తీసుకొని వెళ్లే లారీలకు రవాణా శాఖ పర్మిట్లను జారీ చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) సదరు పర్మిట్లను వినియోగించుకోవడం ద్వారా కోట్లాది రూపాయల అక్రమ వ్యాపారం చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, అందుకు తీసుకున్న చర్య ఏమిటి?

**రవాణా శాఖ మంత్రి ( శ్రీ కన్నా లక్ష్మీనారాయణ )**

అ) లేదండి

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ దేవినేని రాజశేఖర్ః ఈ నాఫ్తా అనేది పెట్రోల్‌తో కల్తీ జరగడం వల్ల ఎటువంటి కార్లయినా మొత్తం టాంకర్లు సీజ్ అవుతున్నాయి. మొత్తం విజిలెన్స్ పట్టుకొని సీజ్ చేశారు. మంత్రిగారికి ట్రాన్స్‌పోర్ట్‌కి సంబంధంలేదనే ఆలోచన ఉంది. అందుకే అసలు అది ఉత్పన్నం కాదన్నారు. విజిలెన్స్ దానిని ఖచ్చితంగా కంట్రోల్ చేయకుండా ఉంటే, లక్షలాది వెహికల్స్ క ల్తీ మూలంగా నాశనం అవుతాయి. ట్రాన్స్‌పోర్ట్‌వారు, విజిలెన్స్ వారు వాటిని కంట్రోల్ చేస్తే తప్పకుండా వెహికల్స్‌ని రక్షించేవారమవుతాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః గౌరవసభ్యులు అడిగిన ప్రశ్న సాధ్యమైనంతవరకూ సివిల్ సప్లైస్ క్రిందకు వస్తుంది. ఈ విషయాన్ని సివిల్ సప్లైస్ అధికారుల దృష్టికి తీసుకువెళతాను. జనరల్‌గా ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ హజార్డస్ గూడ్స్ క్యారి చేసే వెహికల్స్‌కి చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎక్స్‌ప్లోజివ్స్, బాడీబిల్డర్స్ పర్మిషన్ తీసుకుంటారు. వారు ఇచ్చిన పర్మిషన్ తరువాత సదరు సర్టిఫికేట్‌ను బేస్ చేసుకొని ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ రిజిష్టర్ చేస్తుంది.నేషనల్ పర్మిట్ ఇష్యూ చేయడం వరకూ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌కు పరిమితం. అందులో ఏ గూడ్స్ క్యారీ చేస్తారనేది ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధం లేదు. వారు అడిగిన దానిలో విశాఖపట్టణం నుండి నాగాలాండ్‌కి పర్మిటెడ్ వెహికల్స్ గూడ్స్ క్యారి ఏదయితే చేసిందో ఆ ఒక్క వాహనానికి పరిమితి ఇవ్వడం జరిగింది. దానిని సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ విషయాల మీద చర్య తీసుకునే విధంగా చేస్తాను.

ఉ.10.30

## వరంగల్ నగరపాలక సంస్థలో పింఛనుల పంపిణీలో అవకతవకలు

ప్రశ్న నెం: 217 (9334)

సర్వశ్రీ/శ్రీమతి ఇ. దయాకరరావు (వర్ధన్నపేట), ఎస్. మారుతి(చొప్పదండి), వి. నరేందర్‌రెడ్డి (మహబూబాబాద్), ఎ. ఉమా మాధవరెడ్డి (భువనగిరి), పడాల అరుణ (గజపతినగరం), జి జయలక్ష్మమ్మ (ధర్మవరం) – గౌ.న మున్సిపల్ పరిపాలనా, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రంలో పింఛన్ల పంపిణీలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటు చేసుకున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే వాటి వివరాలేమిటి?

ఇ) వరంగల్లు మున్సిపలు కార్పొరేషన్ ప్రాంతంలలో పింఛన్ల పంపిణీలో చోటు చేసుకున్నట్లు చెప్పబడుతున్న అవకతవకల విషయంలోతీసుకున్న చర్య ఏమిటి?

ఈ) వరంగల్లు మున్సిపలు కార్పొరేషన్ ప్రాంతంలో రు.5 కోట్ల మేరకు ఫించన్ల పంపిణీలో చోటు చేసుకున్నట్లు చెప్పబడుతున్న అవకతవకల విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు ):**

అ) వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, పార్వతీపురం మున్సిపాలిటీలో మాత్రమే పింఛన్ల పంపిణీల అవకతవకలు జరిగినట్లు తెలియవచ్చాయి.

ఆ) వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రు.39,05,400 ల మొత్తం దుర్వినియోగముయింది. పార్వతీపురం మున్సిపాలిటీలో రూ56,000ల మొత్తం దుర్వినియోగముయింది.

ఇ)ఈ) వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.39,05,400ల మొత్తం దుర్వినియోగమైనట్లు ప్రాథమిక విచారణలో కనుగొనడమయింది. సంబంధిత పింఛను క్లర్క్‌ను సస్పెండ్ చేయడమయింది. ఆయనపై క్రిమినలు కేసును దాఖలు చేయడమయింది. ఆయన నుండి రు.2,90,500ల మొత్తాన్ని తిరిగి రాబట్టడం జరిగింది.

శ్రీ వి. నరేందర్ రెడ్డిః మున్సిపాలిటి కాదు. అంతటా ఏమి జరుగుతుందో చెప్పాలి. ఇది చాలా ముఖ్యమయిన ప్రశ్న. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కి సంబంధించి రు.39,05,400 దుర్వినియోగం అయింది. రెండవది, రికవరి రు.2,90,500 అయిందని అన్నారు. వాస్తవంగా, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 36,106 పెన్షన్స్ శాంక్షన్ అవ్వడం జరిగింది. అంతకుముందు తెలుగుదేశం హయాంలో దాదాపు 15,000 పెన్షన్స్‌తో కలిపి ఇంత అయింది. ఫేజ్-1-11 కలిపి రు.36,106 . ఈ మధ్య ఎం.ఎల్.ఏలు మేమంతా డిడిఆర్‌సి, డిఆర్‌డిఏ సమావేశాల్లో జరుగుతున్న అవకతవకలు చెప్పడం వల్ల బయటకు రావడం జరిగింది. ఇచ్చిన 36,000 పెన్షన్స్‌లో 14,000 పెన్షన్స్ బోగస్‌అని తేలాయి. 36,000 పెన్షన్స్‌లో వరంగల్ కార్పొరేషన్ పరిధిలో 14,000 బోగస్ అయ్యాయి. ఇంకా కొన్ని ఉన్నాయి. కాబట్టి మరొకసారి స్మార్ట్ కార్డ్‌లు పిలుస్తామన్నారు. అప్పుడు మరొక 1000 వచ్చాయి. 12,950 పెన్షన్స్ ఇప్పటివరకూ ఎన్‌రోల్ చేసుకోడానికి రాని పెన్షన్స్. 2006 ఏప్రెల్ నుండి ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల్లో పెన్షన్స్ ఇస్తున్నప్పటి నుండి జరుగుతున్న అవినీతి. ఇందులో 53 డివిజన్స్ వరంగల్‌లో ఉన్నాయి. 17 డివిజన్స్ ఫేజ్-1 లో ఆదర్శవార్డులుగా చేశారు. కాంగ్రెస్ కార్పొరేటర్స్‌కి సంబంధించి రెండవ విడతలో మళ్లీ కాంగ్రెస్ కార్పొరేటర్స్ జీతభత్యాలుగా ఇక్కడ మేజర్‌గా జరిగిన దానిలో ప్రతి నెలా 13,000 పెన్షన్స్ ఉంటే మొత్తం రు.6 లక్షలు ప్రతి నెలా దుర్వినియోగమవుతుంది. దాదాపు 1 సంవత్సరం జరిగింది. దీనిలో మేజర్‌గా వీటికి కొద్ది రోజులు మొదటి ఫేజ్‌లో ఇచ్చినప్పుడు 6,105 ఇచ్చారు. మిగిలినవి అని 11,140లో ఇచ్చారు. అదంతా మేజర్ బోగస్. ప్రభుత్వం ఒప్పుకుంది. డిడిఆర్‌సి మీటింగ్‌లో జనవరి 16న రైజ్ చేశాము. మా ఇన్‌ఛార్జ్ మినిస్టర్ రత్నాకరరావు గారు ఎంక్వయిరికి డిమాండ్ చేశారు. జాయింట్ కలెక్టర్ కూడా ఎంక్వయిరి చేసి 15 రోజుల్లో నిగ్గు తేలుస్తామన్నారు. ఈరోజు వరకూ ఎటువంటి విచారణ లేదు. రు.3 కోట్ల పైచిలుకు డబ్బులు దుర్వినియోగం అవుతుంది. రు.2,09,000 రికవరి చేశాము. క్లర్క్‌ని సస్పెండ్ చేశారని అంటే ఎలా? మేజర్‌గా ఒక ఉదాహరణ చెబుతాను. మేయర్ వార్డ్‌లో 700 పెన్షన్స్ ఇస్తే 105 పెన్షన్స్ కరెక్ట్, 595 పెన్షన్స్ బోగస్. అక్కడున్న ఎం.ఎల్.ఏ వార్డ్‌లో 890 పెన్షన్స్ ఇస్తే 330 బోగస్. అక్కడున్న డెప్యూటీ మేయర్ వార్డ్‌లో 950 పెన్షన్స్‌లో 626 బోగస్. ఇవన్నీ కూడా ఈ ఒక్క వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉదాహరణ మాత్రమే. ఈ రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కార్పొరేషన్స్‌లో నెలవారీ జీతాలు. వాస్తవాలు ఈ రోజు మంత్రిగారికి వ్రాసి ఇచ్చాము. కార్పొరేషన్‌లో చోటా మోటా లీడర్స్ నెల నెలా కార్పొరేషన్ నుండి డబ్బులు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో వీరు చెప్పిన లెక్కలు తప్పులు. మొత్తం డబ్బులు చోటామోటా లీడర్స్ నెల నెలా కాంగ్రెస్ వారి నుండి డబ్బులు తీసుకుంటున్నారు. చోటా మోటా లీడర్స్ డబ్బు సంపాదన మీద ఉన్నారు. ఖచ్చితమయిన జవాబు చెప్పాలి. వరంగల్ కార్పొరేషనే కాదు. రాష్ట్రం అంతటా ఉంది. ఇది ముఖ్యమైన అంశం.

శ్రీ కోనేరు రంగారావుః గౌరవ సభ్యులు చెప్పిన కొన్ని విషయాలు వాస్తవమే. మరొక విషయం ఏమంటే కాంగ్రెస్ కార్పొరేటర్స్ డివిషన్స్‌లో ఇది జరిగింది. కాంగ్రెస్ కార్పొరేటర్స్ డివిషన్స్‌లో ఇది జరిగిందని అన్నారు. కాంగ్రెస్ కార్పొరేటర్స్ అయినా, తెలుగుదేశం కార్పొరేటర్స్ అయినా, కమ్యూనిస్ట్ కార్పొరేటర్స్ అయినా ఆ డివిషన్స్‌లో బోగస్ పేర్లు వ్రాశారుతప్ప మరొకటి కాదు. అక్కడున్న అధికారులు చేసిన దుర్వినియోగం, అక్కడున్న కార్పొరేటర్స్‌కి ఏమి సంబంధం ఉంటుంది? వారు చెప్పింది చాలా భాగం అంగీకరిస్తాను. కాంగ్రెస్ కార్పొరేటర్స్ ఉన్న చోట తెలుగుదేశం కార్పొరేటర్ ఉన్న చోట అనేది సమంజసం కాదు. అది సరైన విమర్శ కాదు. ఈ విషయంలో కౌన్సిలర్స్‌కానీ, డిడిఆర్‌సి మీటింగ్‌లో ఏ మీటింగ్‌లో అయినా చర్చ వచ్చి దానిని బయట పెట్టారు. దాని మీద ఎంక్వయిరీ చేయడం జరిగింది. మ్యానుపులేట్ చేసి ఈ పేర్లు వ్రాసుకుని బోగస్‌గా ఇలా ఇద్దరు, ముగ్గురు అధికారులకు ఈ కార్యక్రమంలో సంబంధం ఉందని సదరు ముగ్గురు అధికారులను

జైలులో పెట్టారు. వారు జైలులో ఉన్నారు. వారిపై చర్య తీసుకోవడం జరిగింది. ఎంక్వయిరీ జరుగుతోంది. జాయింట్ కలెక్టర్ ఎంక్వయిరీ చేస్తున్నారు. సభ్యులు ఇందాక మాట్లాడుతూ, కాంగ్రెస్ వారికి జీతాలు ఇస్తున్నట్లుగా మాట్లాడారు. సమంజసమయిన విమర్శ కాదు. ఈరోజు ప్రతి ఒక్కరూ, మేమూ, మీరుఅని కాదు. దేశంలోనే ఈ పెన్షన్స్ కార్యక్రమం అత్యున్నతమైనది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ ప్రభుత్వం ఈ కార్యక్రమం అమలుచేస్తోంది. ప్రజల సానుభూతి పొందాలనే ఉద్దేశ్యం ఏ రాజకీయ పార్టీకయినా ఉంటుంది. వారి పేర్లు వ్రాసి సదరు డబ్బులు జీతాలుగా తీసుకోవడం కాదు. గౌరవసభ్యులు ఇచ్చిన సూచనలను అంగీకరిస్తున్నాను. ఎంక్వయిరీలు జరుగుతున్నాయి. ముగ్గురు జైలులో ఉన్నారు. ఇంకా జాయింట్ కలెక్టర్ విచారణ జరుపుతున్నారు. బాధ్యులైన అందరి మీద చర్యలు తీసుకుంటాము. ఖచ్చితంగా తీసుకుంటాము. రాష్ట్రంలో వెంటనే ఎలర్ట్ అయి మా అధికారులందరికి గతంలో ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో పార్వతీపురం, వరంగల్‌లోతప్ప ఎక్కడా ఈ కార్యక్రమాలు జరగలేదు. పార్వతీపురంలో 2002 నుండి ఈ విధమయిన మానుపులేషన్ జరిగింది. అక్కడున్న క్లర్క్ ఈ విధంగా బోగస్ రికార్డ్ తయారుచేసి డబ్బులు కాజేయడం జరిగింది. మా ప్రభుత్వ హయాంలో కాదు. 2002లో జరిగింది. అభాగ్యుల కోసం ఏర్పాటు చేసింది. ఈ స్కీమ్ సక్రమంగా ఉపయోగించాలనీ వారికి న్యాయం చేయడానికి మీరూ, మేము, అందరం ప్రయత్నం చేద్దాము. బాధ్యత కలిగిన వారిని తప్పకుండా పట్టుకుందాము. కఠినంగా శిక్షించి ఇటువంటి కార్యక్రమం ఎప్పుడూ జరగకుండా చూద్దాము. రెండు కార్పొరేషన్ మున్సిపాలిటీలు తప్ప ఎక్కడా ఈ విధమయిన బోగస్ కార్యక్రమాలు జరగలేదని తమరి ద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారు జవాబు చెప్పారు. చర్య తీసుకున్నారన్నారు.

శ్రీ వి. నరేందర్ రెడ్డిః రెండు మున్సిపాలిటీలలోజరిగింది కాదు. రాష్ట్ర వ్యాప్తంగా చూడమనండి. వరంగల్‌లో బయట పెట్టించాము, స్మార్ట్ కార్డ్ విధానం ప్రవేశపెడితే బయట పడుతుంది. ఈరోజ అక్కడున్న కార్పొరేషన్‌కి సంబంధం లేదని అంటున్నారు. ఇందిరమ్మ కమిటీలు వేశారు. కమిటీల ద్వారా స్క్రీనింగ్ చేసి సంతకాలు పెడితే శాంక్షన్స్ వచ్చాయి. ఏ బాధ్యత లేదని మంత్రిగారు ఎలా చెబుతారు? ఖచ్చితంగా స్క్రీనింగ్ చేసేది ఇందిరమ్మ కమిటి. ఈ పెన్షన్స్ అన్నింటికి బొమ్మలు పెడుతున్నారు. వెనకా ముందు ఉన్నాయి. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి ఫోటో అయితే పరవాలేదు. ఆయన ముఖ్యమంత్రి, ఇందిరమ్మ ఫోటో, చిన్నారెడ్డి ఫోటో, రాజీవ్ గాంధి ఫోటో, మొత్తం అన్నీ ఫోటోలుపెట్టి పెన్షన్ ఇస్తున్నారు. ఈ వరంగల్ మున్సిపల్ కార్పొరేషనే కాదు. స్మార్ట్ కార్డ్ విధానం పెట్టి రాష్ట్రం అంతా పరిశీలించమనండి. పట్టణాల్లో, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పద్ధతి. దీని మీద విచారణ జరిపించవలసిన అవసరం ఉంది. రు.39 లక్షలు చూపించారు. వాటికన్నా ఎక్కువే అవకతవకలు జరిగాయి. జాయింట్ కలెక్టర్‌తో 15 రోజుల్లో విచారణ జరిపిస్తామన్నారు. ఇప్పటికి రెండు నెలలయింది. చిన్న వారిని, క్లర్క్ మొదలైనవారిని సస్పెండ్ చేయడం కాదు. దీని మీద సరైన చర్యలు త్వరగా తీసుకోవాలని కోరుతున్నాను. పై స్థాయి అధికారులు బాధ్యులు. ఖచ్చితమైన ఆరోపణలు నిరూపించిన తరువాత చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఏమిటి? రాష్ట్ర వాప్తంగా విచారణ చేయాలి. ఒకటి, రెండూ కాదు. రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ కార్డ్ విధానం పెట్టమనండి. నిరూపించబడతాయి.

శ్రీ కోనేరు రంగారావుః ఇంకా ఎక్కడయినా జరిగినది ఉంటే చెప్పమనండి. పై రెండు విషయాలే మా నోటీస్‌కి వచ్చాయి. ఇది కాకుండా, అన్ని మున్సిపాలిటీలలో కార్పొరేషన్స్‌లో కూడా వారి పార్టీవారు, మా

పార్టీవారు, అన్ని రాజకీయ పార్టీల వారు ఉన్నారు. మా పార్టీ వారే కాదు. వెనకా ముందు, ఫోటలు పెట్టుకొని ఇందిరమ్మ, రాజీవ్‌గాంధి ఉన్నాయంటే ఏమిటి? వారి మీద ఉన్న అభిమానంతో పెట్టుకోవడం జరుగుతుంది. వారు పెట్టుకోలేదా? గౌరవనీయులైన రామరావుగారి ఫోటో పెట్టుకోలేదా? పాపం, రామారావుగారిని చాలా బాధించి, వేధించి, హింసించి, హత్య చేసిన వారే రామారావుగారి ఫోటోలు పెట్టుకొని తిరుగుతున్నారు. ఆయనను అవమానపరచినవారే ఫోటోలు పెట్టుకొని తిరుగుతున్నారు. మేము అందరూ గౌరవించిన నాయకుల ఫోటోలు పెట్టుకుంటే, అవును, సహజమే, వారికి మేలు జరుగుతుంది కాబట్టి పెట్టుకుంటారు. ప్రభుత్వం మీద అటువంటి విమర్శలు వద్దు. ఎమైనా తప్పులు జరిగినట్లయితే, మా నోటీస్‌కి వస్తే తప్పక చర్యలు తీసుకుంటాము, తీసుకుంటున్నాము. స్మార్ట్ కార్డ్ అన్నారు. ఇప్పటికి చర్యలు తీసుకున్నాము. దశల వారీగా ఆ కార్డ్ ఇంప్లిమెంట్ చేయడానికి కార్యక్రమాలు ప్రారంభం చేశాము.

**ఉ.10.40**

దశలవారీగా ఆ కార్డును అన్ని చోట్లా ఇంప్లిమెంట్‌చేయడానికి మేం అప్పుడేకార్యక్రమం స్టార్ట్ చేశాం. సందర్భంలేని విమర్శలు చేయవద్దని కోరుతున్నాను. ప్రతివారూ తమ బాధ్యతలు నిర్వహించటానికి కృషి చేస్తున్నారని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వంలో కూడా అవకతవకలు జరిగాయి. అంతకంటేఘోరమైన నేరాలు జరిగిన సంఘటనలున్నాయి. కాబట్టి అట్లా విమర్శించ వద్దని మనవి చేస్తున్నాను . గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో రు. 75గా వున్న పెన్షన్లను రు. 200గా చేస్తూ సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని పేదలకు మేలు చేయడానికి ప్రయత్నం చేస్తూ వుంటే అలాంటి పేదలకు కాస్తయిన తిండి దొరుకుతున్న నేటి పరిస్థితుల్లో ఆ పెన్షన్ల కార్యక్రమాన్ని విమర్శించి పేదలకు దక్కే నోటి కాడి కూడును కూడా దక్కనివ్వకుండా చేయవద్దని కోరుతున్నాను. ఆ పార్టీ వారు చేసినా, ఈపార్టీ వారు చేసినా లేక అధికారులు చేసినా ఎవరు తప్పు చేసినా క్షమించేది లేదు. కేవలం రెండు మునిసిపాలిటీలలో తప్పులు జరిగినట్లు గుర్తించి మిగతా రాష్ట్రంలోని ఎక్కడైనా సరే అవకతవకలు జరిగి వుంటే వెంటనే రిపోర్టులు పంపాలని అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది. అయితే దానిపై ఇంతవరకు ఎలాంటి కంప్లెయింట్స్ రాలేదు. దీనిపై ఎలాంటి అవతవకలు జరిగినా కఠినమైన చర్యలు తీసుకొని జరగబోయే కార్యక్రమం అమలు విషయంలో చాలా జాగ్రత్తగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. జరిగిన తప్పుల విషయంలో మేం కూడా ఆందోళన చెంది భవిషత్తులో అలాంటి సంఘటనలు జరుగకుండా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ.దయాకర్ రావుః సార్, మినిస్టర్ గారి నుంచి ఎదురుదాడి వచ్చింది. ఆయన పెద్ద మనిషి అని చెప్పి ఆయనను వదిలిపెట్టడం జరుగుతున్నది. అంతకుముందు చిన్నారెడ్డి గారు సమాధానమిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 46లక్షల 48 వేల పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో వృద్ధులకు 30 లక్షల 36 వేలు, చేనేత కార్మికులకు ఒక లక్ష, వితంతువులకు పది లక్షలు, వికలాంగులకు 4 లక్షల 75 వేలు ఇచ్చామన్నారు. అందులో 50 శాతం అవకతవకలు జరిగాయి. వాటన్నిటినీ విచారణ చేయాలని మేము డిమాండ్‌చేస్తున్నాము. అట్లాగే దీని మీద ఒక హౌస్ కమిటీ వేయాలని కూడా తెలుగుదేశం పార్టీ తరపున మేం డిమాండ్‌చేస్తున్నాము. మా వరంగల్ జిల్లాలో మా తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ కమిటీపోయి వెరిఫై చేయడం జరిగింది. మేయర్ గారి డివిజన్‌లో మంజూరైన పెన్షన్లు 700 అయితే అందులో అర్హులైన వారు 105. మిగతా 595 బోగస్. గండ్ర జ్యోతి గారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్‌గారి మిసెస్. మరియు కార్పోరేటర్. వారి డివిజన్‌లో మంజూరైనవి591 కాగా అర్హులు79 మంది మాత్రమే. మిగతా 512 మంది బోగస్. డెప్యూటీ

మేయర్ డివిజన్‌లో 1476 మందికి మంజూరైతే అందులో 805 అసలు. మిగతా 670 బోగస్. సారయ్య గారి డివిజన్‌లో....... నేను సారయ్య గారిని అనడం లేదు. కాని వారి డివిజన్‌లో కార్పొరేటర్ గురించి చెబుతున్నాను. ఆయన డివిజన్‌లో 530 మంజూరైతే అందులో 360 బోగస్. మా వరంగంల్ జిల్లాలోని అర్బన్ ఏరియాలో ఈ రెండేళ్ల కాలంలో దాదాపు నాలుగు కోట్ల చిల్లర రూపాయలు బోగస్ పేర్లతో తీసుకున్నారు. మా పార్టీకి చెందిన నాగం జనార్ధన రెడ్డి గారు, కేశవ్ గారు నరేందర్‌గారు అందరం ఇల్లిల్లూ తిరిగి వారిని అడిగినప్పుడు ఆ పెన్షన్ల గురించి మాకైతే తెలియదు కార్పోరేటర్లే బినామీ పేర్లతో ప్రతి నెలా తీసుకుంటున్నారని మాతో చెప్పడం జరిగింది. అలాంటి బోగస్‌గా జరిగిన దానిని మంత్రిగారు సమర్థిస్తున్నారు. ఇందరిమ్మ కమిటీ ద్వారా వచ్చిన పేర్లకే మంజూరు చేయడం జరుగుతున్నది. దానిపై కార్పొరేటర్ సంతకం వుంటుంది. కార్పోరేటర్లు చేస్తూంటే జూనియర్ అసిస్టెంటు లేదా క్లర్కులను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసం? కార్పోరేటర్లను సెస్పెండ్‌చేసి వాళ్ల నుండి రికవరీ చేశారా? ఇది వరంగల్ జిల్లాలోనే కాదు రాష్ట్రం మొత్తం మీద అన్ని చోట్లా జరుగుతన్నది. పొన్నూరులో కూడా సుమారు 12 వేలమంది బోగస్‌లకు చెల్లించడం జరిగింది. అందువల్ల స్మార్ట్ కార్డ్ ద్వారా ఈ పెన్షన్లు చెల్లించేఏర్పాటు చేస్తారా అని అడుగుతున్నాను. దానిపై జవాబు చెబితే మేం వూరుకుంటాం. అట్లాగే ఆత్మకూర్ మండలంలో కూడా మినిస్టర్ సత్యనారాయణ గారి...... దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. కొడుకు వయసు 40 ఏళ్లు తండ్రి వయసు 75 ఏళ్లు. కొడుకుకు పెన్షన్ వస్తున్నది. తండ్రి తెలుగుదేశం పార్టీకి చెందిన వాడని అతని పేరు పక్కకు నెట్టారు. ఇంతకంటేసిగ్గుచేటు వుంటుందా? అట్లాగే ఒక చోట భర్త పేరు పక్కన పెట్టారు. కాని భార్యకు ఇస్తున్నారు. అట్లాగే ముఖ్యమంత్రి గారి సొంత జిల్లా అయిన కడప జిల్లాలో 40 ఏళ్ల సావిత్రమ్మకు వృద్ధాప్య పెన్షన్ ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః దయాకర్ రావ్ గారూ పూర్తి చేయండి.మీరు నిరసన తెలపడం గురించి మాట్లాడతామన్నారు. ఏవో రెండు, మూడు ఇన్సిడెంట్స్ కోట్ చేశారు కాబట్టి మీ ప్రొటెస్ట్ రిజిస్టర్ చేసి క్లోజ్ చేయండి.......

శ్రీ ఇ.దయాకర్ రావుః రెండేళ్ల నుంచి ఇందిరమ్మ కమిటీల ద్వారా బోగస్ లిస్టు తయారు చేసి పెన్షన్లు తింటున్నారని మేము ప్రూవ్ చేశాము. అది ఒక వరంగల్ జిల్లాలోనే కాదు. రాష్ట్రమంతటా అలాగా జరుగుతున్నదని మేం ప్రూవ్ చేసినా ఈ ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. దానిపై ఎటువంటి చర్యా తీసుకోవడం లేదు. అట్లాగే జరిగిన అవకతవకలపై ఒక హౌస్ కమిటీని వేయమని తెలుగుదేశం పార్టీ తరఫున డిమాండ్ చేసినా ఈ ప్రభుత్వం ముందుకు రావడం లేనందుకు నిరసన తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ తరఫున మేం వాకౌట్ చేస్తున్నాము(అంటూ సభలో వున్నతెలుగు దేశం పార్టీ సభ్యులు బయటికి వెళ్లిపోయారు. )

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః సార్, ఈ హౌస్‌లో ఏదైనా ఒక విషయంపై అవకతవకలు జరిగాయని చాలా అరుదుగా అంగీకరించడం జరిగుతుంది. ఎన్ని సంఘటనలు జరిగినా దానిని కవర్ చేసుకోవడానికే ప్రయత్నిస్తారు. కాని అవకతవకలు జరిగినట్లు మంత్రి గారు అంగీకరించారు. ఇందిరమ్మ కమిటీలలో దళారులు చేరి ఇష్టమొచ్చినట్లు వృద్ధుల, వికాలాంగుల, వితంతువులకు చెందిన పెన్షన్లను పందికొక్కుల్లాగా తింటున్నారు. చాలా సందర్భాలలో మేము ఈ విషయాన్ని చెప్పాము. అయినా ఈ ప్రభుత్వం వినడం లేదు. ఈ రోజు చాలా స్పష్టంగా బైటికొచ్చింది. ఏవో ఒకటి, రెండు మునిసిపాలిటీలలో జరిగినట్లు తెలుస్తున్నదన్నారు. కాని రాష్ట్రంలోని చాలా మునిసిపాలిటీలలో జరుగుతున్నట్లు మా నోటీసులో వుంది. ఈ రకమైన అక్రమాలు ఇణందిరమ్మ కమిటీల ద్వారా జరుగుతున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. అది వారి విజ్ఞతకు వదిలేస్తున్నాము.

కాబట్టి ఇలాంటివి బైట పడడానికి వీలుగా వీటన్నిటినీ ఆన్‌లైన్‌లో పెట్టండి. పెన్షన్ల పేరుతో ఈ ప్రభుత్వంలో ప్రజా ధానాన్ని ఈ విధంగా కొల్లగొడుతున్న తీరుకు నిరసనగా మేము సిపిఎమ్ పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాము(అంటూ సభలో వున్న సిపిఎమ్ సభ్యులు బైటికి వెళ్లిపోయారు)

శ్రీ జి.కిషన్ రెడ్డిః సార్, ఇందిరమ్మ మొదటి విడత, రెండవ విడత, అయిపోయింది. ఇప్పుడు మూడవ విడత వచ్చినా రాష్ట్ర రాజధాని నగరమైన హైదరాబాదు నగరంలో పెన్షన్లకు సంబంధించిన వెరిఫికేషనే ఇంతవరకు జరగలేదు. నగరంలో పెన్షన్లకు అర్హులైన దాదాపు 50, 60 శాతం మంది ప్రజలున్నా ఇంతవరకు వాళ్లకు ఈ నాలుగు సంవత్సరాల కాలంలో దరఖాస్తులే ఇవ్వలేదు. హైదరాబాదు నగరంలోని అర్హులైన పేద ప్రజలకు పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేస్తున్నది. అందుకు నిరసనగా మేము ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము(అంటూ సభలో వున్న బిజెపి సభ్యులు సభ నుంచి వెళ్లిపోయారు)

డా.జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్స్ పంపిణీలో అవకతవకల జరుగుతున్నాయన్న విషయంలో సమాధానం నేను చెబితే బాగుండేది. ఆ తరువాత సబ్సీక్వెంట్‌గా వచ్చిన రెండు ప్రశ్నలు గౌరవ మునిసిపల్‌శాఖామాత్యులకు సంబంధించినవైనందున వారు సమాధానం చెప్పడం జరిగింది. వాస్తవంగా ఈరాష్ట్రంలో పెన్షన్ల చెల్లింపు మొత్తం గత ప్రభుత్వంలో తక్కువగా వుండేది. పెన్షనర్ల ఎంపిక, పంపిణీ విషయానికి సంబంధించి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని వాటిని పెంచడం జరిగింది

ఉ.10.50

గతంలో రూ. 50 లు, రూ .75 లు న్న పెన్షన్స్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత , ఒక సంవత్సరం అధికారంలో కొనసాగిన తర్వాత, రెండో సంవత్సరం వాటిని రు. 100 లకు పెంచడం జరిగింది. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు అనే కాన్‌సెప్ట్ తీసుకొచ్చిన తర్వాత నెలకు రూ. 200 ల చొప్పున పెన్షన్ చేసి, పార్టీ తారతమ్యాలు, మత తారతమ్యాలు, కుల తారతమ్యాలు లేకుండా, అర్హులైన వారందరినీ కూడా ఎంపిక చేయాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున్న చేపట్టడం జరిగింది. మొదటి విడత ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో గాని, రెండో విడత ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో గానీ, మనం ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల కమిటీలు, వార్డు కమిటీలు ఏర్పాటు చేసినా, ఎంపిక మాత్రం ఈ వార్డు కమిటీ సభ్యులు లేదా గ్రామ కమిటీ సభ్యుల ద్వారా చేయించలేదు, రెండు పర్యాయాలు కూడా మన అధికారులు వాటిని ఎంపిక చేయడం జరిగింది. థర్డ్ పార్టీ వెరిఫికేషన్ అయిపోయిన తర్వాత ఇందిరమ్మ కమిటీలతో సంతకాలు తీసుకోవడం జరిగింది. వరంగల్ కార్పోరేషన్‌లో వాస్తవంగా అది ఒక ప్రత్యేక పరిస్థితి. ఈ కార్పోరేషన్‌లో రెగ్యులర్‌గా జరిగిన ఎంపికలో తప్పు జరగలేదు. సభ్యులు, మంత్రివర్యులు చెప్పినట్లుగా గతంలో వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్‌లో 36 వేల పెన్షన్లున్నాయి. అందులో 25 వేల పెన్షన్లు మాత్రమే genuine గా వున్నాయి, మిగతా 11 వేలు బోగస్ పెన్షన్లున్నాయని చెప్పారు. ఈ 11 వేల పెన్షన్లు అడిషనల్ పెన్షన్లుగా శాంక్షన్ తీసుకోవడం జరిగిందనే మాట కూడా మనవి చేస్తున్నాను. మున్సిపల్ కార్పోరేషన్‌లో పని చేసే ఒకరిద్దరు ఉద్యోగస్తులు, వార్డులలో వుండే కొంత మంది రాజకీయ నాయకుల ప్రమేయంతో మనుష్యులున్నా లేకపోయినా వారి పేర్లు రాసుకోవడం జరిగిందనే విషయాన్ని సవినయంగా మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ అనుమానం వచ్చిన తర్వాత వరంగల్ జిల్లాలో కేవలం నాలుగు మండలాలలో ' స్మార్ట్ కార్డు ' పద్ధతి ద్వారా పెన్షన్లు, యన్ఆర్ఇజిపి పేమెంట్స్ చేయడం జరిగింది. అదే విధంగా కరీంనగర్ జిల్లాలో రెండు మండలాలలో చేయడం జరి

గింది.  ఆ మున్సిపల్ కార్పోరేషన్‌లో తప్పులు జరిగాయనే ఉద్దేశ్యంతో, అక్కడ స్మార్ట్ కార్డును ప్రవేశపెట్టిన తర్వాత, ఆ 11 వేల పెన్షన్లను క్లెయిమ్ చేయడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. అప్పుడు ఈ కుంభకోణం బయట పడిందనే విషయాన్ని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ 11 వేల అడిషనల్ పెన్షన్లలో తప్పులు జరిగితే, దీనికి సంబంధిత మున్సిపల్ కార్పోరేషన్ సిబ్బంది ఎవరైతే సహకరించారో,అతనిపై క్రిమినల్ కేసు పెట్టడం జరిగింది . అదే విధంగా ఇలాంటి తప్పుడు పనులు చేయడానికి వార్డులలో ఎవరైతే సాహసం చేశారో వారి మీద కూడా కేసులు పెట్టడం జరిగింది. గౌరవ మంత్రివర్యులు చెప్పినట్లుగా వాళ్లు ఈరోజు కూడా జైళు లోనే వున్నారు. తప్పకుండా రికవరీ జరుగుతుంది . వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్, పార్వతీపురం మున్సిపాలిటీలో ఈ తప్పుల జరిగాయనే విషయం మాదృష్టికి వచ్చింది. ఇలాంటి పొరపాట్లు పునరావృతం గాకుండా తగిన చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ స్మార్ట్ కార్డు పద్ధతిని ప్రవేశపెట్టడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు తన ఆమోదం తెలియజేయడం జరిగింది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఒక ఆరు జిల్లాలలో ఈ స్మార్ట్ కార్డు పద్ధతిని ప్రవేశబెట్టబోతున్నారు. రాబోయే సంవత్సర కాలంలో ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 23 జిల్లాలలో కూడా స్మార్ట్ కార్డ్ పద్ధతి రాబోతోంది. అధికారుల్లో కొంతమంది కుమ్మక్కై ఈ విధంగా తప్పుడు పేర్లు నమోదు చేస్తున్నారనే ఉద్దేశ్యంతో మూడో విడత ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో ఎంపిక బాధ్యత ఇందిరమ్మ ఆదర్శ గ్రామ కమిటీలకు ఇవ్వడం జరిగింది. గ్రామ కమిటీలో గ్రామ సర్పంచు ఛైర్మన్‌గా వున్నారు, యంపిటిసి సభ్యులుగా వున్నారు, మున్సిపాలిటీ వార్డులలోనైతే , మున్సిపల్ కౌన్సిలర్, ఏ పార్టీ వారైనా అతనే ఛైర్మన్‌గా వున్నారు. ఈనాడు ప్రభుత్వం నామినేట్ చేసిన వాళ్లే సభ్యులుగా వుంటూ ఇళ్లిల్లూ తిరిగి, గ్రామాలలో , వార్డులలో పేర్లు నమోదు చేయడం జరుగుతోంది. saturation పద్ధతిలో అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఈనాడు గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకు పోతున్నారు. కొంత మంది అధికార్లు చేసిన తప్పుల మూలంగా కొంత ఎమౌంటు దుర్వినియోగం అయింది. ఆ విషయం మా దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు తీసుకోవడం జరిగింది. దానికి సంబంధించి ఏదో పెద్ద ఎత్తున తప్పులు జరిగాయని చెప్పడం ఏమాత్రం న్యాయంగా లేదు. దుర్వినియోగం అయిన డబ్బును రికవరీ చేయడానికి తప్పకుండా ప్రయత్నం జరుగుతుందనే మాట సవినయంగా మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, చాలా exhaustive గా చిన్నారెడ్డిగారు చెప్పారు. ముఖ్యంగా వరంగల్ జిల్లాలో స్మార్ట్ కార్డును ప్రవేశపెట్టింది గానీ, ఏదైనా మిస్టేక్ జరిగింటే దాన్ని బయట పెట్టాలనే ఆలోచన చేసిందిగానీ, ఎవరు చేశారు, మేము చేశాం . వాళ్లు చేశారా లేక మేము చేశామా? ఇంత పెద్ద కార్యక్రమం ఎక్కడైనా జరుగుతున్నపుడు చిన్నా, పెద్ద తప్పులు జరుగుతుంటాయి. మాకు విషయం చెప్పండి, మేము ఎంక్వైరీ చేయిస్తామని చెబుతున్నాం . వరంగల్ విషయానికి సంబంధించి అనుమానం మాకు వచ్చింది, అనుమానం వచ్చిన తరావత టోటల్‌గా వెరిఫికేషన్ చేయిస్తే బాగుంటుందని అన్నది మేము, ఈ స్మార్ట్ కార్డుకు ఆలోచన చేసింది మేము ఎంక్వైరీ చేయిస్తే 11 వేల బోగస్ కార్డులు తేలాయి. వాటిని తీసేయడం జరిగింది, అనుమానాలున్న వారి మీద క్రిమినల్ కేసులు పెట్టి, ప్రాసిక్యూషన్ చేసే కార్యక్రమాలు చేస్తున్నాం . అలాగే హౌసింగులో కూడా సంవత్సరానికి ఇందిరమ్మ ఫేజు – 1 క్రింద 19 లక్షలకు పైగా ఇళ్లు శాంక్షన్ చేశాం . ఇందిరమ్మ ఫేజు–2 లో 25 లక్షలకు పైగా ఇళ్లను శాంక్షన్ చేశాం . మరొక రెండు, మూడు మాసాలలో ఇందిరమ్మ ఫేజు–3 లో మరొక 25 లక్షలు శాంక్షన్ చేయబోతున్నాం . ఇంత పెద్ద సంఖ్యలో శాంక్షన్ చేసినపుడు అక్కడో, ఎక్కడో ఏవైనా పొరపాట్లు జరుగుతాయి. Some black-sheep will always be there. అటువంటి బ్లాక్‌షీప్ ను ఐడెంటిఫై చేయడానికి We are evolving every possible method . మొత్తం లబ్ధిదారులకు సంబంధించిన పేర్లు గ్రామాల వారీగా వెబ్‌సైటులో పెట్టడం జరిగింది. ఆ షో పై

టుకు సంబంధించిన డీటెయిల్స్, సిడి లు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులకు ఇవ్వడం జరిగింది. దయచేసి మీ మీ పార్టీలకు సంబంధించిన కార్యకర్తలతో ఎంక్వైరీ చేయించండి. ఎక్కడైనా తప్పులు జరిగి వుంటే మాదృష్టికి తీసుకరండి . హౌసింగ్ కార్యక్రమంలో తప్పులు జరిగాయని ఎవరైనా రుజువు చేస్తే, వారికి పారితోషికం ఇచ్చే పద్ధతిని కూడా ఏర్పాటు చేశాం, ఒక్కొక్కరికి రూ. 1000 ల ఇచ్చే పద్ధతిని ఏర్పాటు చేశాం . కొన్ని చోట్ల కొంతమందికి ఇచ్చాం కూడా . ఇందులో ఏదో దాచుకోవాలనో మరొకటో మాకు లేదు. మంచి టెక్నాలజీని ప్రాపర్‌గా వాడుకొన్నపుడు ఇటువంటి సమస్యలు పూర్తిగా లేకుండా చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. మంచి టెక్నాలజీ అంటే ఏమిటి? సమస్యలకు పరిష్కారం కనుక్కొనే సాంకేతిక పద్ధతి. ఈవి ధంగా హౌసింగ్‌కు సంబంధించి మేము చేయడం జరిగింది. ఈరోజు రాష్ట్రం మొత్తం మీద 1.82 కోట్ల మందికి తెల్ల కార్డులు ఇచ్చాం . మేము అధికారంలోకి వచ్చేసరికి టోటల్ నెంబర్ 1.40 కోట్లు, కానీ చాలా చోట్ల బోగస్ కార్డులున్నాయి. ఒక్కొక్క డీలరు దగ్గర 30 నుంచి 300 వరకు బోగస్ కార్డులున్నాయి. ఈ బోగస్ కార్డులను తీసేయాలనే ఉద్దేశ్యంతో Iris identification పద్ధతి పెట్టారు. పేపర్లలో ఎలా వచ్చిందనే విషయాన్ని మనం చూశాం . ఒక పెద్ద మనిషి ముందురోజు ఒకామెను తీసుకెళ్లి ఫోటో దిగాడు, రెండో రోజు ఇంకొక మహిళను తీసుకెళ్లి ఫోటో దిగడానికి ప్రయత్నం చేస్తే అప్పుడు వాస్తవం వెల్లడైంది. ఇది ఐరిస్ ఐడెంటిఫి కేషన్ పద్ధతి వల్లే సాధ్యమైంది. ఈ విషయం పత్రికలలో పతాక శీర్షికన వచ్చింది. ఇలాంటి టెక్నాలజీని వాడి ఎక్కడా కూడా తప్పు జరగకుండా చూసే బాధ్యతను ఈ ప్రభుత్వం బాగానే నెత్తిన పెట్టుకుంది. Saturation అనే కాన్‌సెప్ట్ ఈ ఆలోచన విధానం ప్రకారమే వచ్చింది. అంతకు ముందు 1.40 కోట్ల తెల్ల కార్డులుంటే వాటిల్లో కూడా కనీసం 20 లక్షలు, 30 లక్షలు, 40 లక్షల బోగస్ కార్డులున్నాయి. ఐరిస్ ఐడెంటిఫికేషన్ పెట్టిన దాని వల్ల టోటల్ నెంబర్ 1.82 కోట్లకు పెరిగింది. అంతకు ముందున్న బోగస్ కార్డులు చాలా పోయాయి, 60, 70 లక్షల మందికి కొత్త కార్డులు వచ్చాయి.

ఉ.11.00

అంతకు ముందున్న కార్డులు రఫ్‌గా కోటి 20 లక్షలైతే ఇప్పుడు దాదాపు 60 లక్షల మందికి కొత్త కార్డులు వచ్చాయి. ఈ కోటి 80 లక్షల కార్డులు సక్రమంగా ఉన్నాయని మేము అనుకోవడం లేదు అధ్యక్షా. ఐరిస్ ఐడెంటిఫికేషన్ పెట్టి చేసినా కూడా కొన్ని చిన్న చిన్న పొరపాట్లు ఉండే అవకాశం ఉంది. ఈ ఐరిస్ ఐడెంటిఫికేషన్ నుం ఒక్కొక్క మండలం ను ఒక్కొక్క యూనిట్‌గా తీసుకుని చెయ్యడం జరిగింది. ఈ మండలానికి సంబంధించిన గ్రామస్థులు పక్క మండలానికి వెళ్లి అక్కడ కూడా కార్డును తీసుకునే అవకాశం ఉంటుంది. ఇది జరగకుండా చూడడానికి కొత్త సాఫ్ట్‌వేర్‌ను తయారు చేయించవలసి వస్తోంది. అయితే ఇది కాస్త ఖర్చుతో మరియు సమయంతో కూడుకున్న పని. ఈ సాఫ్ట్‌వేర్‌కే దాదాపు రు. 20 కోట్ల రూపాయలు ఖర్చు అవుతోంది. పక్కపక్కగ్రామాల కోసం రు.20 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం భావ్యమా కాదా అనే విషయం కూడా ఆలోచించాము. ముందైతే మండలాలకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ ను తయారు చెయ్యమని ఆదేశించడం జరిగింది. తరువాత ఒక జిల్లాకు సంబంధించిన వాళ్లు వేరొక జిల్లాలో కార్డులు తీసుకోకుండా అంటే జిల్లా వారీగా డూప్లికేషన్ లేకుండా చేసేందుకు ప్రయత్నాలు చేస్తాము. ప్రతిచోట ఇలాంటి సమస్యలు ఉండనే ఉంటున్నాయి.

ఈ మధ్యనే మన శాసన సభ్యులు హాస్టళ్లకు వెళ్లి చూశారు. చాలా చోట్ల హాస్టళ్లలో 100, 150 మంది వరకుపిల్లలు ఉన్నారు. ఒక్కొక్క చోట పిల్లలకు సంబంధించిన అటెండెన్స్‌లో కూడా డూప్లికేషన్స్ ఉంటున్నాయి. హాస్టళ్లకు సంబంధించి డూప్లికేషన్స్ లేకుండా ఇంతకు ముందు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో

ఉన్నప్పుడు బయో మెట్రిక్ పద్ధతి ఏర్పాటు చేశారు. 7,8 సంవత్సరాల క్రితమే ఫింగర్ ప్రింట్స్ ప్రతి రోజు వేసే ప్రయత్నం చేశారు. somehow that did not catch up. దానివల్ల ప్రయోజనం పెద్దగా రాలేదు. కాని ఇవాళ దానిని కూడా ఆలోచిస్తున్నాము. హాస్టళ్లలో భోజన వేళల్లో ప్రతిరోజు కూడా fool proof డెవలప్ చేసే ప్రయత్నం చేస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. నేనదేమంటే ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేస్తున్నప్పుడు with so much of human element is involved, ఎక్కడైనా తప్పులుంటే చెప్పండి. What exactly is good governance Sir? గుడ్ గవర్నెన్స్ అంటే పదిమందికి ఇవ్వవలసిన డెలివరీ సిస్టమ్స్, గవర్నమెంట్ చేసే మేలు అంతా సక్రమంగా అందించగలగడము. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పనికి ఆహారం పథకంలో 45 లక్షల టన్నుల బియ్యం ఇచ్చారు.ఈ బియ్యం ఏ విధంగా డిస్ట్రిబ్యూట్ అయింది? తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పచ్చ చొక్కాల వాళ్లు పందికొక్కుల్లా భోజనం చేశారని ప్రతిరోజు వార్తా పత్రికలలో వచ్చింది. ఈ పక్కనే అశోకగజపతిరాజుగారు కూర్చొని దాదాపు 20 నుండి 30 శాతం వరకు మిస్ అప్రొప్రియేట్ అయిందని వారు ఒప్పుకున్నారు. నాలుగు వేల కోట్ల రూపాయల వరకు పనికి ఆహారం పథకం కింద బియ్యం వస్తే , అందులో 20, 30 శాతం మిస్ అప్రొప్రియేట్ అవుతుందని అది కామన్ అనే పద్ధతి లో ఆయన మాట్లాడారు. అంటే అంటే 5,6 వందల కోట్ల రూపాయలు కూడా ఆయనకు పెద్ద తప్పుగా అనిపించలేదు. అప్పటికి ఇప్పటికి తేడా చూడండి అధ్యక్షా . పనికి ఆహారం పథకమే ఇంకొంచెం పెద్ద ఎత్తున చేపట్టాము అదే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము. దీనికి సంబంధించిన ఖర్చులో కేంద్రప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం భరిస్తుంది. అధ్యక్షా, ఆ రోజు 45 టన్నులు పూర్తిగా మిస్ అప్రొప్రియేషన్ అయిపోతే కేవలం పనులు రైతు కూలీలు చేసి పనికి ఆహారం పథకం క్రింద బియ్యం వారికి చెందాల్సి వస్తే అలా చెయ్యకుండా కొన్ని చోట్ల పనులే చెయ్యలేదు. కొన్ని చోట్ల మిషన్లతో పనులు చేయించి విపరీతంగా సొమ్ములు తిన్నారు. ఆ రోజులలో తెలుగుదేశం పార్టీకి సంబంధించినవాళ్లు సైకిల్‌కు గతిలేని వాళ్లు మారుతీ కార్లల్లో, బుల్లెట్ మోటర్ సైకిళ్లపై తిరిగిన విషయం అందరికీ తెలిసినదే. ఆ రోజు కాకినాడ నుండి విదేశాలకు బియ్యం ఎక్స్‌పోర్టు అయ్యింది. బాంబేకి ట్రాన్స్‌పోర్టు అయిన బియ్యానికి సంబంధించిన డి.డి.లు వస్తే ఆ డిడిలకు సంబంధించిన డిటైల్స్‌ను మేము అసెంబ్లీలో ప్రవేశపెట్టాము.

రైస్‌మిల్లులలో సాధారణంగా ఏంజరుగుతుంది ? వరి ధాన్యం బియ్యమవుతుంది. కానీ ఆ రోజు తెలుగుదేశం పార్టీ ఆధికారంలో ఉన్నప్పుడు బియ్యం వరిధాన్యం ఆయ్యాయా, లేదా? అధ్యక్షా, మేము చెప్పేదేమంటే ఇంతకుముందల్లా వాళ్లు తప్పు చేశారు కాబట్టి మేము తప్పులు చేసినా ఊరుకోమని మేము అనడం లేదు. వాళ్లు తప్పులు చేసినా కూడా అటువంటి తప్పలు దొర్లకుండా చూడవలసిన బాధ్యత మాపైన ఉంది. అధ్యక్షా, ఇవాళ ఎన్ఆర్ ఇపి కి, పనికి ఆహార పథకానికి ఉన్న తేడా చూడండి. దాదాపు 70, 80 లక్షల మందికి దాదాపు రెండువేల కోట్ల రూపాయల పేమెంట్ ప్రతిఒక్కరికి వారికి సంబంధించిన పేమెంట్ పోస్టాఫీసు అకౌంట్స్ ద్వారా గానీ, బ్యాంకు అకౌంట్ల ద్వారా అందించబడుతున్న విషయం వాస్తవం అవునా? కాదా? కానీ మేము ఇంతటితో తృప్తి పడడం లేదు. ఇవన్నీ సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనే విషయాలు తెలుసుకోవడానికి ప్రతి గ్రామంలోను గ్రామ సభలు పెట్టి , లోకల్ వాలంటరీ ఆర్గనైజేషన్స్‌ను ఇన్వాల్వ్ చేయడము, అధికారులను, వాలంటరీ ఆర్గనైజేషన్స్‌ను గ్రామస్థులముందు నిలబెట్టి పనులు ఎంత వరకు జరుగుతున్నాయో ఫిజికల్ వెరిఫికేషన్ చెయ్యడం జరుగుతోంది. Social audit అనే పద్ధతి ఇంతకు ముందు ఉన్నదా అని ప్రశ్నిస్తున్నాను. ఒక పక్కన ఎవరి అకౌంట్లలో వాళ్లకి డబ్బులు అందేటట్లు చేస్తున్నాం . మరొక పక్క సామాజిక తనిఖీ ( Social Audit ) అనేది చేస్తున్నాము. ఇవాళ National Rural Employment Guarantee Programme లో ఇతర రాష్ట్రాలకంటే కూడా ఆంధ్రప్రదేశ్ బాగా చేస్తోందని అందరిచేత

చెప్పించుకుంటున్నాము. అంటే ఒకటి బాగా చేశాము కాబట్టి మిగతావి ఏం చేసినా ఫరవాలేదని మమ్మల్ని మేము సమర్ధించుకునే పద్ధతి కూడా చెయ్యడం లేదు. ప్రభుత్వానికి సంబంధించి ఎక్కడ చిన్న మోసం జరిగినా కూడా, we will take very very serious action. ప్రభుత్వానికి సంబంధించిన ఎర్ర ఏగాని కూడా వృథాపోనివ్వము. ఎందుకంటే ఇది పేద ప్రజల స్వేద బిందువులనుండి వచ్చిన డబ్బు. టాక్స్‌లు ట్రేడర్సు కడతారు, ఇండస్ట్రియలిస్ట్‌లు కడతారు గానీ, అల్టిమేట్ గా దీనికి సంబంధించిన పేమెంట్ అంతా కూడా పేదవాడే కడతాడు. కాబట్టి అధ్యక్షా, ఏ ఒక్క పైసా కూడా పొరపాటుగా వాడడానికి తావు ఇవ్వము. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ పరంగా, కేంద్రంలో ఉన్న యుపిఏ ప్రభుత్వ పరంగా inclusive growth ఉద్దేశ్యమేమంటే రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న సంపద పేద ప్రజలకు పంచడం . ఇందులో పొరపాటు జరగకూడదు. ఈ సంపదను పంచే విషయం సక్రమంగా జరగాలి. రైతులకు గానివ్వండి, రైతు కూలీలకు గానివ్వండి, పెన్షనర్లకు గానివ్వండి, ఇళ్లకు సంబంధించిన లబ్ధి దారులకు గానివ్వండి, తెల్లకార్డు హోల్డర్స్‌కు గానివ్వండి ఎవరికైనా కూడా తప్పనిసరిగా సక్రమంగా చేరాలి.

ఉ.11-10

సక్రమంగా వెళ్లే విషయంలో ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగినా, వాటిని మా ప్రభుత్వం సహించే సమస్యే లేదని చెబుతున్నాను. స్మార్ట్ కార్డుల గురించి గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి చిన్నారెడ్డిగారు చెప్పారు. వచ్చే మూడు నెలల్లో చాలా నగరాల్లో, జిల్లాలలో వీటిని అమలుచేయాలని ప్రయత్నం చేస్తున్నాం . డిపార్టుమెంట్ అనుకున్న విధంగా ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . టెక్నికల్ గా ఫీజిబుల్ అయినమేరకు ఎంత త్వరగా కార్యక్రమాన్ని పూర్తిచేయగలిగితే అంత త్వరగా చేస్తున్నాం . హాస్టళ్లలో బయోమెట్రిక్ పద్ధతి కూడా ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా, తర్వాత కాలంలో దానివలన మేలు జరుగుతుంది కాబట్టి పది రూపాయల ఖర్చు ఎక్కువైనా సరే చేయాలనుకుంటున్నాం . ఇందులో ఏమాత్రం తేడా లేకుండా ఎంత త్వరగా వీలైతే అంత తొందరగా స్మార్ట్ కార్డులు ఇప్పించే ఏర్పాట్లు ఈ ప్రభుత్వం చేస్తున్నదని, ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకుండా, తప్పకుండా చేస్తుందని మనవిచేస్తున్నాను.

MR. SPEAKER: Question Nos. (218) 8843, (220) 9476 are postponed at the request of the Members. The rest of the questions are deemed to have been answered(అనుబంధము -1). Both the Short Notice Questions are postponed.

Now, tea break for ten minutes.

(The House then adjourned at 11.12 a.m., for ten minutes tea break)

( తేనీటి విరామానంతరం సభ తిరిగి ఉదయం 11 గంటల 37 నిముషాలకు ప్రారంభమైంది)

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

## ప్రకటన

## బి.జె.పి. శాసనసభ్యుడు శ్రీ జి .కిషన్ రెడ్డి అరెస్టు మరియు విడుదల గురించి

MADAM DEPUTY SPEAKER : I am to announce to the House that Sri G. Kishan Reddy, MLA was arrested at 13.00 Hours on 14.03.2008 in Crime No. 165/2008 under Section 151 Cr.P.C. of Saifabad Police Station, Hyderabad City, while raising the slogans against the Government and in the support of Pro-Telangana and obstructing the free flow of traffic at Gun Park. Later, the Hon'ble Member was released on bail on the same day.

రిలీజ్ అయిన తరువాత శ్రీ జి.కిషన్‌రెడ్డి గారికి స్వాగతం. ఇప్పుడు డిమాండ్స్ మీద కిషన్‌రెడ్డి గారు మాట్లాడతారు.

## 2008- 09 సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై పన్నెండవ రోజు ఓటింగ్

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ కొత్తపలి సుబ్బారాయుడు చే సభకు అంతరాయం)

సుబ్బారాయుడు గారూ, మొన్న మీరు ఒక గంటా పది నిముషాల సేపు మాట్లాడారు. ఇంకా ఎంతసేపు మాట్లాడతారు?

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు (నర్సాపూర్) : ఒక అరగంట సేపు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి, మేడమ్.

మేడమ్, డిప్యూటీ స్పీకర్ : కిషన్‌రెడ్డి గారిని మాట్లాడమన్నాను. వారి తరువాత పది నిముషాల సేపు మాట్లాడటానికి అవకాశం ఇస్తాను.

(అంతరాయం)

ఇంతమంది సపోర్ట్ చేయాలా, సుబ్బారాయుడు గారు మాట్లాడలంటే? అవకాశం ఇస్తానని చెప్పాను కదా? కిషన్‌రెడ్డి గారి తరువాత సుబ్బారాయుడు గారు మాట్లాడుతారు. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

సుబ్బారాయుడు గారూ, 15 నిముషాలలో ముగించండి. ఇప్పుడు సుబ్బారాయుడు గారికి సపోర్టు వచ్చిన వారందరూ 15 నిముషాలలో ఆయన ప్రసంగాన్ని ముగించేలా చూడాలి.

(సభలో నవ్వులు)

ఉ. 11.40

శ్రీ కె. సుబ్బారాయుడు : సమయం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు మేడమ్. ప్రధానంగా స్త్రీ, మహిళా సంక్షేమం మీద మొన్న కొన్ని అంశాలు చెప్పాం. ప్రధానంగా ఈనాడు మహిళా లోకాన్ని పట్టిపీడిస్తున్నటువంటి ఈ మధ్యపానం ఏదైతే వుందో, ఈ నాడు వున్న కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది, కాంగ్రెసు పార్టీకి మహిళా సోదరీమణులంతా ఓట్లు వేస్తే కాంగ్రెసుపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మధ్యపాన నిషేధం అంచెలవారీగా చేసి, పూర్తి స్థాయిలో మధ్యపాన నిషేధం అమలుపరుస్తామని ఆ రోజు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది....

(ఈ సందర్భంలో ఎన్.టి. రామారావు గారు ఏం చెప్పారు అని కాంగ్రెసుపార్టీకి చెందిన గౌరవ సభ్యులు అన్నారు)

ఎన్.టి. రామారావు గారి ప్రభుత్వం తరువాత చాలా ప్రభుత్వాలు వచ్చాయండి. కానీ ఈనాడు మనం చూసినట్లైతే గ్రామాల్లో బడులు లేకపోయినా, హాస్పిటల్స్ లేకపోయినా, మంచినీటి సౌకర్యం లేకపోయినా, ఫెయిర్ ప్రైస్ షాపులు లేకపోయినా బెల్ట్ షాపులు మటుకు ఖచ్చితంగా వున్నాయి. అధ్యక్షా, ఎంత ఆశ్చర్యమంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇక్కడ కేవలం 50 మంది ప్రజలు మాత్రమే నివసిస్తున్నారు, ఇక్కడ స్కూలు బిల్డింగ్‌లు ఎందుకని, 50 మంది కంటే స్ట్రెంగ్త్ తక్కువగా వుందని స్కూలు బిల్డింగ్‌లు రద్దు చేసారు, స్కూళ్లు రద్దు చేసి బెల్ట్ షాపులు పెట్టడం జరిగింది. మీరు ఇచ్చినటువంటి హామీని ఏదైతే అంచెలంచెలుగా మధ్యపాన నిషేధాన్ని పూర్తిగా తీసుకువస్తామని అన్నారో, దానికి భిన్నంగా ఈనాడు ఇంటింటికి బెల్ట్‌షాపులు పెట్టే స్థాయికి దిగజారింది, రు. 3 వేల కోట్లు వున్న ఆదాయం ఈ నాడు రు. 10 వేల కోట్లకు పెరిగింది. ఇది పూర్తిగా పేద వాడి రక్తం, చెమట అన్న విషయం ఈ ప్రభుత్వం గమనిస్తుందా, లేదా? ఎప్పటిలోగా మీరు ఈ హామీని అమలుపరుస్తారని అడుగుతూ, మహిళా సోదరీమణులకు కనీసం కొంత ఊరట కలిగిస్తారని మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ప్రధానంగా వికలాంగుల గురించి మనం ఆలోచన చేసినప్పుడు వికలాంగుల విషయంలో 1983 వ సంవత్సరంలో ఎన్.టి. రామారావు గారు అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని జిల్లాల్లో వికలాంగుల శాఖలను ఏర్పాటు చేసాము. అదేవిధంగా మా పార్టీ అధినేత గౌరవనీయులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత 7 వ జన్మభూమి కార్యక్రమంలో ప్రత్యేకంగా వికలాంగుల యొక్క సమస్యలను తెలుసుకొని, వాళ్లు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని 'చేయూత' అనే ఒక కొత్త పథకాన్ని ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చేపట్టిన విషయం వాస్తవమా, కాదా? వికలాంగుల గురించి ప్రతి సంవత్సరం కూడా ఈ పథకం క్రింద రు. 150 కోట్లు ఇచ్చి వాళ్లకు కావాల్సిన మూడు చక్రాల సైకిళ్లు కానివ్వండి, లేకపోతే వినికిడి యంత్రాలు గాని, నడవడానికి హ్యాండ్ స్టిక్స్ గాని, విద్యార్థినీ విద్యార్థులకు కావాల్సిన ఎన్నో పరికరాలను ఆ రు. 150 కోట్లు ప్రతి సంవత్సరం ఖర్చు పెట్టి కొంతవరకు వాళ్లకు సహకారం అందించాము. మరి ఆనాడు వున్నటువంటి ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా హర్యానా, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రత్యేకంగా వికలాంగులకు ఏవిధంగా చేస్తున్నారని ఇక్కడికి వచ్చి చూసి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్నటువంటి ఈ కార్యక్రమాన్ని వాళ్లు కూడా అమలుపరిచినటువంటి విషయం వాస్తవం కాదా? కానీ ఈనాడు మీరు అవన్నీ కూడా రద్దు చేసారు. మొదటిసారిగా వికలాంగులకు మల్టీపర్పస్ ఐడెంటిటీ కార్డ్‌లు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఇవ్వడం జరిగింది. వాళ్లకు ఇళ్ల పట్టాల విషయంలో గాని, గృహ నిర్మాణం విషయంలో గాని 3 శాతం ఇచ్చినటువంటి

ఘనత కూడా ఆనాడు తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. ఈనాడు మనం చూస్తున్నాం, ఆనాడు బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని మీరు చెప్పారు. ఇంతవరకు అది లేదు. ఉన్నటువంటి చేయూత పథకానికి గండి కొట్టారు, దానికి ప్రత్యామ్నాయం కూడా ఏమీ లేదు. కానీ ఏదో మొన్న మొక్కుబడిగావికలాంగులు చేసిన అజిటేషన్ ప్రభావం ఎక్కడ సోనియా గాంధీ గారి మీద పడుతుందోనన్న ఆందోళనతో ఏదో చిన్న చిన్న తాయిలాలు చెప్పడం తప్ప, వికలాంగుల గురించి మనస్ఫూర్తిగా ఆలోచన చేయలేదు. నేను ఒకటే అడుగుతున్నాను. ఈనాడు దేవుడు మనకు కాళ్లూ, చేతులు అన్నీ సవ్యంగా ఇచ్చినా కూడా జీవనం సాగించడానికి ఈ రోజున మనకు చాలా ఇబ్బందులుంటున్నాయి. ఎన్నో లక్షలాది ప్రజానీకం అన్ని అవయవాలు సక్రమంగా వుండి కూడా జీవనం సాగించలేకపోతున్నారు. ఈనాడు దైవం కూడా వాళ్లను చిన్నచూపు చూస్తే, వికలాంగులైనటువంటి వాళ్ల మీద కనీసం ఈ ప్రభుత్వం కనికరం చూపాలని తెలుగుదేశం పార్టీ పరంగా మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ సిహెచ్ రామకృష్ణారెడ్డి : సుబ్బారాయుడు గారూ... రు. 300, 600 ఇస్తున్నారు కదా?

శ్రీ కె. సుబ్బారాయుడు : దాని విషయం కూడా చెబుతున్నాను. అది కూడా ఎందుకిస్తున్నారంటే, మర్నాడే సోనియా గాంధీ గారి మీటింగ్ వుంది కాబట్టి, ఈ వికలాంగులందరూ వచ్చి ఎక్కడ సోనియా గాంధీ గారి మీటింగ్ జరక్కుండా అడ్డుకుంటారోనన్న భయంతో ఇచ్చారే తప్ప, వికలాంగుల మీద ప్రేమతో మీరివ్వలేదని ఖచ్చితంగా చెబుతున్నాను.

(అధికార పక్ష గౌరవ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

అదేవిధంగా అధ్యక్షా, ప్రధానంగా గృహనిర్మాణం. మంత్రి గారు సభలో లేరు. మరి గృహ నిర్మాణం విషయం చూస్తే మా చిన్నప్పుడు మాయాబజార్ సినిమా చూసాం. మాయాబజార్ సినిమాకి, ఈనాడు గృహనిర్మాణ శాఖకు ఏమీ తేడా లేదు. పూర్తిగా మాయాబజారే అధ్యక్షా ఇది. ఎందుకంటే ఒకే విషయం చెబుతున్నాను. మంత్రి గారు క్లారిఫై చెయ్యాలి. మంత్రిగారు చెబుతారు, ముఖ్యమంత్రి గారు చెబుతారు, మీరు పుస్తకాల్లో ఇస్తారు మాకు. ఒకటే నేను కోరేది. మంత్రిగారు ఇచ్చినటువంటి పుస్తకంలో చూస్తే కట్టినటువంటి ఇళ్లు మొదటి దశలో 5,73,846 ఇళ్లని గౌరవ మంత్రిగారు ఇచ్చారు. ఇదే మంత్రి గారు మళ్లాప్రశ్నకు సమాధానం చెబుతూ వారిచ్చినటువంటిదే అది కూడా, దాంట్లో సుమారుగా 11,86,031 ఇళ్లు కట్టామని చెప్పారు. ఇదే మంత్రిగారు మొదటి దశలో 5 లక్షల ఇళ్లని చెప్పారు, ఆయనే ప్రశ్నకు సమాధానం చెబుతూ 11 లక్షల గృహాలని చెప్పారు. దీన్ని సమీక్ష చేసేటువంటి ముఖ్యమంత్రి గారు 5 లక్షలు కాదు, 11 లక్షలు కాదు, 8,91,000 ఇళ్లు కట్టామని అన్నారు. ఎవరి మాటలను నమ్మాలి మేము. ముఖ్యమంత్రి గారిని పరిగణనలోకి తీసుకోవాలా? గౌరవ మంత్రి గారిని పరిగణనలోకి తీసుకోవాలా? లేక మీరిచ్చే పుస్తకాలను పరిగణనలోకి తీసుకోవాలా? అని నేనడుగుతున్నాను. ఈ విధంగా అంతా గందరగోళమే తప్ప మీరు చేసినటువంటి విషయం ఏమీ లేదు. ఒకటే నేను చెబుతున్నాను. మీరిచ్చినటువంటి లెక్కల ప్రకారం స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి హయాములో కానివ్వండి, లేకపోతే ఈనాటి మా పార్టీ అధినేత గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారి హయాములో కానివ్వండి 38 లక్షల ఇళ్లు కట్టామని మీరిచ్చిన రికార్డుల్లో వుంది. ఈ 38 లక్షల ఇళ్లు కాక, ఆనాడు చెన్నారెడ్డి గారు గాని, జనార్ధన రెడ్డి గారు గాని, విజయభాస్కరరెడ్డి గారు గానివ్వండి, వారి సమయంలో 10 లక్షల ఇళ్లు కట్టినట్లుగా మీరిచ్చిన రికార్డుల్లో వుంది. అంటే ఈనాడు మీరు చెబుతున్నటువంటి ఈ 75 లక్షల ఇళ్లు ఏవైతే వున్నాయో అందులో 50 లక్షల ఇళ్లు మీరు రాకముందే నిర్మాణం చేసినట్టుగా వుంది. మరి నేనడుగుతున్నాను, మరి ఈ రోజు మీరు చెబుతున్నారు

ఇన్ని లక్షల ఇళ్లు కట్టాం, ఇన్ని లక్షల ఇళ్ల కట్టాం అని. నేనొకటే మిమ్మల్ని అడిగేది. మీరు చెప్పే లెక్కప్రకారం 25 లక్షల ఇళ్లు కట్టామని చెప్పారు. నేనొక్కటే అడుగుతున్నాను ఆ 25 లక్షల ఇళ్లు కొత్తగా నిర్మాణం జరిగితే గ్రామాల్లో కనపడాలి. కానీ ఏ గ్రామం వెళ్లినా ఆనాడు ఎన్. టి. రామారావు గారి టైంలో కట్టిన ఇళ్లు కానివ్వండి, చంద్రబాబునాయుడు గారి టైంలో కట్టిన ఇళ్లు కానివ్వండి, లేకపోతే విజయభాస్కరరెడ్డి గారో, చెన్నారెడ్డి గారో, జనార్థన రెడ్డి గారో కట్టిన ఇళ్లు కనపడుతున్నాయే తప్ప కొత్తగా కట్టిన ఇళ్లు లేవు. నేనొకటే చెబుతున్నాను మీరు చెప్పే 25 లక్షల ఇళ్లు కూడా గతంలో ఎన్‌టి రామారావు గారు, చంద్రబాబు నాయుడు గారు కట్టినటువంటి ఇళ్లకు మూడు రంగులు వేసి వాటికి బిల్లులు ఇచ్చారే తప్ప ఈనాడు ఇళ్ల నిర్మాణం జరగలేదని మేము ఖచ్చితంగా చెబుతున్నాం. ఒకటే చెబుతున్నాను అధ్యక్షా, హైకోర్టు కూడా అక్షింతలు పెట్టింది.
ఉ. 11.50

నిజంగా గృహ నిర్మాణం గురించి ఆలోచిస్తే ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మూడు రంగులు వెయ్యడం, ఇందిరమ్మ బొమ్మలు వెయ్యడం కాదు ఎన్‌టిఆర్ గారి గుడి కట్టాలని నేను మీద్వారా మనవి చేస్తున్నాను.

( అంతరాయం)

అధ్యక్షా, నేనేమీ సొంత కవిత్వం చెప్పడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ఆధారంగా గౌరవ మంత్రిగారు , ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాల ఆధారంగా మాట్లాడుతున్నాను తప్ప సుబ్బారాయుడు కవిత్వం ఏమీ చెప్పడం లేదు. ఇళ్ల స్థలాల విషయానికి వస్తే గడచిన రెండు సంవత్సరాల కాలంలో రు.5 వందల కోట్లు, రు.5 వందల కోట్లు రిలీజ్ చేశామన్నారు, కానీ ఖర్చు పెట్టింది ఎంత? రు.191 కోట్లు ఖర్చుపెట్టారు. ఈ సంవత్సరంలో 75 ఇళ్లు కంప్లీట్ చెయ్యాలని చెబుతున్నారు. ఇప్పటికీ నిజమైన పేదవాళ్లకి, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ బడుగు బలహీన వర్గాల వాళ్లకి ఇళ్ల స్థలాలు లేవు. వీళ్లందరికీ స్థలాలు ఇవ్వాలంటే ప్రభుత్వం భూములను అక్వైర్ చెయ్యాలి. కానీ, ఈ సంవత్సరం బడ్జెట్‌లో గ్రామీణ ప్రాంతాలకు కేవలం రు.177 కోట్లు ఇచ్చారు. పట్టణ ప్రాంతానికి రు.50 కోట్లు ఇచ్చారు. హైదరాబాదులో ఎకరం వేలం పెడితే రు.50 కోట్లు, రు.100 కోట్లు పలుకుతోంది. మీరు బడ్జెట్‌లో పెట్టినటువంటి రు.50 కోట్లతో అర్బన్‌లో ఎన్ని ఎకరాలు వస్తాయని నేను ప్రశ్నిస్తున్నాను. ఎన్ని లక్షల ఇళ్లు మీరు కడతారు? అదే విధంగా గ్రామాలలో మీరు ఇచ్చే రు.177 కోట్లతో ఎన్ని వేల ఎకరాలు మీరు కొంటారు? ఎన్ని లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తారు? "పిల్లి పాలు తాగుతూ ఎవరూ చూడడం లేదు అనుకుంటుందట " అలాగే ఈ ప్రభుత్వం ఏదో చెప్పుకుంటూ పోతే ప్రజలు వింటారులే అనుకోవడం మంచి పద్ధతి కాదు. కాబట్టి మీరు ఏదైతే చెబుతున్నారో దానిని బడ్జెట్ రూపంలో పెట్టండి. ఖమ్మం జిల్లా ముదిగొండ ప్రాంతంలో ఇళ్ల స్థలాల గురించి పేద ప్రజానీకం వెడితే వారిని ఏవిధంగా పిట్టలను కాల్చినట్టు కాల్చారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : త్వరగా కంప్లీట్ చెయ్యండి.

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు : అమ్మా, ఈ నాడు ఇందిరమ్మ గృహాలు ఏ విధంగా ఉన్నాయో తమద్వారా ఈ ప్రభుత్వానికి విన్నవించాలి ఎందుకంటే మేము అసెంబ్లీ ఉన్నప్పుడు హైదరాబాదు వస్తున్నాము, మిగతా సమయమంతా గ్రామాలలో ప్రజల మధ్యనే గడుపుతున్నాము. మేము ప్రాక్టికల్‌గా కూడా ఈ ప్రోగ్రామ్‌ని సపోర్ట్ చెయ్యడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాము. అధికారులు ఇళ్ల గురించి సెలెక్ట్ చేసినప్పుడు ముందు అక్కడ ఉన్న పాత ఇళ్లను తీసివెయ్యమంటున్నారు. సరే ప్రభుత్వం చెబుతోంది,

ఎమ్ఎల్ఏలు చెబుతున్నారు, కొత్త ఇళ్లు వస్తాయని పాపం వాళ్లు ఉంటున్న తాటాకు పాకగానీ, పూరి గుడిసెగానీ కూలగొట్టుకుంటున్నారు. ఇళ్లను విప్పిన తరువాత ఎమ్ఆర్వో, ఆర్డివో ఇళ్ల దస్తావేజులు అడుగుతున్నారు. తరతరాల బట్టీ ఉంటుంటే దస్తావేజులు ఎక్కడ ఉంటాయి అధ్యక్షా? ఒకవేళ దస్తావేజులు పట్టుకువస్తే ప్రభుత్వ పరంగా ఇస్తున్న డబ్బులు సరిపోవడం లేదు. గ్రామాలకు వెళ్లి చూస్తే అక్కడ ఇందిరమ్మ గృహాలు కాదు పందిళ్లు కనిపిస్తాయి. పేద ప్రజానీకం పందిళ్ల కింద కాపురాలు చేసే దౌర్భాగ్య పరిస్థితి నేడు మనకు కనిపిస్తోంది. ఈ నాడు సిమెంట్, స్టీలు, ఇసుక, ఇటుకలు మున్నగు వాటి ధరలు బాగా పెరిగిపోయాయి. ఈ నాడు ప్రభుత్వం ఇచ్చేటువంటి డబ్బుకి ఇళ్లు కట్టేటువంటి పరిస్థితి లేదని సభద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకొక విషయం "సునామీ హౌసింగ్" గురించి మనవి చేస్తాను. మనకున్నటువంటి సీకోస్ట్ ప్రాంతంలో సునామీ వచ్చి అనేక మంది అశువులు బాసారు. వాళ్లల్లో 90 శాతం ఫిషర్మెన్ వృత్తికి సంబంధించిన వాళ్లు. మా నియోజక వర్గంలో కూడా 8 మంది చనిపోవడం జరిగింది. సునామీ వచ్చిన సమయంలో ప్రభుత్వంతోపాటు అనేక స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి సహకారం అందించాయి. ప్రధానంగా సునామీ బాధితుల పునరావాస విషయంలో సోషల్ సర్వీస్ సెంటర్ ఎక్కువగా సహకారం అందించింది. ఆ సెంటరుకు నాయకుడైన జాన్ మునగాల గారు, ఫాదర్ మోసెస్ గారు,బెనర్జీ గారు ప్రభుత్వం ఇచ్చిన డబ్బు కాకుండా వారు 50 శాతం వాళ్ల సొంత డబ్బుతో ఇళ్ల నిర్మాణం చెయ్యడం జరిగింది. అదే విధంగా World Vision సంస్థ ద్వారా, ఎల్లార్ జోషిగారు, జేమ్స్ వాట్ గారు, ఏసురత్నం గారు ప్రభుత్వం నుండి ఒక్క పైసా తీసుకోకుండా వారే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు. విష్ణు సిమెంట్ సంస్థ వారు ఒక కోటి రూపాయల విలువ చేసే సిమెంట్ ను ఇవ్వడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇందిరమ్మ హౌసంగ్ ప్రోగ్రామ్ ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు సునామీలో స్వచ్ఛంద సంస్థలు కట్టినటువంటి ఇళ్లనే ఇనాగ్రేట్ చేయించారంటే ఇందిరమ్మ పథకం ఏ విధంగా ఉన్నదో ఒక్కసారి ఆలోచించండి. ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి ఇవ్వడమనే లక్ష్యం చాలా మంచిది. మేము పూర్తి స్థాయిలో సహకారం అందిస్తాము. కానీ ఈ నాడు సిమెంట్, స్టీల్, ఇసుక, ఇటుక ధరలన్నీ బాగా పెరిగిపోయాయి. అందువల్ల మీరు ఇచ్చేటువంటి రు.25 వేలు, బ్యాంకుల ద్వారా ఇచ్చే రు.10 వేలు, 20 వేల రుణాలు పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ఏ మాత్రం సరిపోవడం లేదనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచన చెయ్యాలి. ఇప్పుడు ఆల్రెడీ ఇళ్లను కూలగొట్టుకుని, పాకలలో కాపురం చేసే పేదవాళ్లకు త్వరగా ఇళ్లు కట్టించి ఇచ్చే విషయంలో ప్రభుత్వం సహకరించాలని నేను కోరుతున్నాను. సునామీ వచ్చినప్పుడు కేంద్రప్రభుత్వం ఎంత నిధులు ఇచ్చింది? అనేక దేశాల స్వచ్ఛంద సంస్థలనుండి ఎంతెంత నిధులు వచ్చాయి? సునామీ ఏరియాలో ఎక్కువ మంది ఎస్సి, ఎస్టి, బిసి, చేపలు పట్టేవారు ఉంటారు. అక్కడ అగ్రవర్ణాల వారు ఉండరు. కేంద్రప్రభుత్వం ఇచ్చినటువంటి నిధులు, వివిధ స్వచ్ఛంద సంస్థలనుండి వచ్చిన నిధులు ఇప్పటివరకు ఒక్క పైసా ఖర్చు పెట్టలేదు. కొన్ని స్వచ్ఛంద సంస్థలు కట్టించి ఇచ్చిన కొన్ని ఇళ్లు తప్ప ఈనాటివరకు కూడా అక్కడ రోడ్ల నిర్మాణంగానీ, మిగిలిన ఏ ఇతర నిర్మాణాలు గానీ జరగలేదు.

మ.12.00

వచ్చిన నిధులు ఎంత? మీరు ఖర్చు పెట్టిన నిధులు ఎంత? తెలియపర్చవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఎండు చేపలు, బోట్లు, ఇటువంటివి నష్టపోయిన వాళ్లను ఆదుకోవాలని, రోడ్లు అన్ని కంప్లీట్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగాప్రధానంగా ఫ్లడ్ సమయంలో ప్రభుత్వం ఎన్ని ఇళ్లు శాంక్షన్ చేసింది? ఇళ్లు ఎక్కడ కూడా లేవు. మేము 2 లక్షల 35 వేల ఇళ్లు ప్రత్యేకించి వరదల ప్రాంతాలలో శాంక్షన్ చేస్తామని చెప్పారు. మాకు ఉన్న సమాచారం ప్రకారం వరద బాదితుల క్రింద 2 లక్షల 60 వేల ఇళ్లలో

500, 600 ఇళ్లు తప్ప ఒక్క ఇల్లు కూడా పూర్తి చేయలేదు. ఇందిరమ్మ స్కీమ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్లు అడిగితే వాళ్ల మీద దౌర్జన్యాలు చేస్తున్నారు. ఒక ఉదాహరణ చెబుతున్నాను. శ్రీకాకుళం జిల్లా పాలకొండ నియోజకవర్గానికి సంబంధించిన మా తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ గౌరవ సభ్యులు జోగులు మీద మీ పార్టీ సభ్యులు కొండ్రు మురళి మోహన్‌గారు ఏవిధంగా దౌర్జన్యం చేశారో మనందరికి తెలిసిందే. గౌరవ సభ్యులు జోగులు చేసిన తప్పు ఏమిటి? అక్కడ అవినీతి జరిగింది, అక్రమాలు జరుగుతున్నాయి పేద వాళ్లు డబ్బులు అన్యాక్రాంతం అవుతున్నాయి అంటే దౌర్జన్యం చేశారు. రంగారెడ్డి జిల్లా కర్నూలు జిల్లాలో డిడిఆర్‌సి మీటింగ్‌లలో ఎంఎల్ఏలం మనమే తప్పులు చేయిస్తున్నాము, డబ్బులు అన్ని మనం తీసుకుంటున్నాము ఈ నాడు అధికారుల మీద చర్యలు ఏవిధంగా తీసుకుంటామని అడిగారు. చరిత్రలో ఎక్కడ లేని విధంగా ప్రత్యేక స్కీమ్ పెట్టారు, ఆ స్కీమ్ పేరు నేను చెప్పలేను. ఎందుకంటే ఎన్నడూ కూడ లేదు. అవినీతి చేసిన వాళ్లు మీరు తెలియపర్చుకుంటే దానికి పనిష్‌మెంటు లేకుండా మేము మిమ్ములను క్షమించివేస్తాము అనేటటువంటి స్కీమ్ ఒక్క హౌసింగ్ డిపార్టుమెంటులో పెట్టడం జరిగింది.

రాజీవ్ గృహ నిర్మాణం 3 సంవత్సరాలు అయినది లక్షా 75 వేల ఇళ్లు వచ్చిన మాట వాస్తవం కాదా? వచ్చిన లక్షా 75 వేల ఇళ్లలో ఈ 3 సంవత్సరాల కాలంలో ఒక్కరికి కూడా ఒక్క ఇల్లు కూడా కట్టలేదనేది వాస్తవం కాదా? లక్షా 75 వేల ఇళ్లు ఎప్పుడు పూర్తి చేస్తారు? మిమ్ములను నమ్మి వాళ్లు డబ్బులు కట్టారు ఎప్పటి లోపల పూర్తి చేస్తారు? ఎంత కాలానికి వాళ్లకి ఇళ్లు ఇస్తారు అన్నది మా ప్రధానమైన డిమాండ్. మేము మాట్లాడేది బడుగు బలహీనవర్గాల అట్టడువర్గాల ప్రజానీకానికి సంబంధించి నేను అడుగుతున్నాను. మీరు ఇచ్చిన బడ్జెటు చూసినట్లయితే బడ్జెటు కేటాయింపులు ఇస్తున్నారు, కేటాయింపులు ఎక్కడ కూడా ఖర్చు పెట్టని మూలంగా బెనిఫిట్సు రావడం లేదు. పేదప్రజల పేరుతో బడ్జెటు ఇవ్వడం ఆ బడ్జెటు ఏమైపోతుందో ఎవరికి తెలియడం లేదు. గృహ నిర్మాణ విషయంలో మిగిలిన డిమాండ్స్ విషయంలో కాని ఖర్చు ఏ విధంగా జరుగుతుంది, న్యాయం ఏ విధంగా జరుగుతుంది అనేది ప్రభుత్వం ఖచ్చితంగా సమాధానం చెప్పాలి. మీరు ఎన్నికల ముందు హామీలు ఇచ్చారు. ఈ నాడు జరుగుతున్నటువంటి అవినీతి వేల కోట్ల రూపాయల కుంభకోణాలు జరుగుతున్నాయి. దాంట్లో ఒక శాతం, రెండు శాతం ఈ పేద ప్రజానీకానికి బడ్జెట్‌లో కేటాయించినట్లయితే వాళ్లకి శాశ్వతంగా తరతరాలుగా అభివృద్ధి చెందడానికి అవకాశం వుంటుంది. బడుగుబలహీన వర్గాల ప్రజానీకానికి ఎటువంటి బెనిఫిట్సు లేవు. మిగిలిన వర్గాల వారు వందల వేలాది కోట్ల రూపాయలు నిజంగా ప్రభుత్వానికి ఈ డబ్బు గురించి లెక్క చెప్పడం లేదు. ఎవరో బిల్‌గ్రేట్సు, లేకపోతే అమెరికాలో లేకపోతే ఎక్కడ ఎవరో, ప్రపంచంలో డబ్బు అధికంగా ఉన్నవటువంటి పేర్లు వస్తున్నాయి. మన రాష్ట్రంలో దీనిని బయట పెట్టగల్గితే తప్పనిసరిగా యావత్తు ప్రపంచంలో కూడా ఆర్థిక పరంగా ఈనాడు ఉన్నారు అంటే మన ప్రభుత్వ అధినేత, ప్రభుత్వ అధినేత చుట్టూ వున్న మంత్రులు తప్ప ఎవరు వుండరనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఈ నాడు గుట్టలులాగా కొండలు లాగా పైకి పెరిగిపోతున్నారు. సమాజంలో ఉన్నటువంటి బి.సి., ఎస్.సి, ఎస్.టి., మైనారిటీస్, వాళ్లు దిగజారిపోతున్న విషయాన్ని ఈ ప్రభుత్వం గమనించడం లేదని తెలియచేస్తున్నాను. ఎట్టి పరిస్థితులలో కూడా పేద బడుగుబలహీనవర్గాల ప్రజానీకానికి ఈ ప్రభుత్వం న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ తరుపున డిమాండ్ చేస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక నమస్కారాలు తెలియపర్చుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, 2008-09 సంవత్సరానికి ఆదాయనికి సంబంధించి బడ్జెటు పైన గృహ నిర్మాణం, సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, అల్పసంఖ్యాకుల సంక్షేమం, మహిళలు, శిశు, వికలాంగుల సంక్షేమంపైన ఈ రోజు చర్చ జరుగుతున్నది. ప్రధానంగా వెనుకబడిన వర్గాలు, గ్రామీణ చేతి వృత్తులకు సంబంధించి నేను మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఎన్నికల ముందు పల్లె కన్నీరు పెడుతుంది అనే పాటను ఈ రోజు ముఖ్యమంత్రిగా వున్నటువంటి రాజశేఖరరెడ్డిగారు పాదయాత్రలో ఎన్నికల ప్రచారంలో ఆ పాటను విస్తృతంగా ఉపయోగిస్తూ గ్రామీణ చేతి వృత్తుల దయనీయ గాథను ఆయొక్క పాటలో రచయిత వర్ణిస్తే అధికారంలో వున్న తెలుగుదేశం పార్టి ఈయొక్క గ్రామీణ చేతి వృత్తులను నిర్లక్ష్యం చేస్తుంది. కాబట్టి మాకు అధికారం ఇచ్చినట్లయితే ఈపాటలో వున్నవంటి దయనీయగాథను మేము నిర్మూలన చేసి వాళ్లకు అన్నీ రకాలుగా సహాయసహకారాలు కల్పిస్తామని చెప్పారు. 4 సంవత్సరాలు పూర్తి అయిపోయింది ఇది చివరి బడ్జెటు. ఈచివరి బడ్జెటులో ఒకసారి ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. గ్రామీణ చేతివృత్తులు ఏ రకంగా అంతరించిపోతున్నాయి. ఈ 4 సంవత్సరాలలో చేతి వృత్తులకు సంబంధించి ఏరకమైన సహాయం మీరు అందించారు? భారతీయ జీవన విధానంలో పట్టుకొమ్మలైన భారతీయ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలైన ఈ గ్రామీణ చేతివృత్తులు ఏ రకంగా నిర్వీర్యం అయిపోతున్నాయి? మీరు ఎన్నిక ల ముందు ఏమి చెప్పారు? ఈ 4 సంవత్సరాలలో ఏమి చేశారు ఈ ప్రభుత్వం ఆలోచన చేయవలసిందిగా జ్ఞాపకం చేయడం కోసం మీ ద్వారా ఒకవిషయాన్ని అడుగుతున్నాను. వేదాల కాలం నుంచి చేతి వృత్తుల పైన ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కొన్ని లక్షల కుటుంబాల మనుగడ ఈ రోజు ప్రశ్నార్థకంగా మారింది. నూతన ఆర్థిక విధానం వచ్చిన తరువాత ప్రపంచ బ్యాంకు అజ మాయిషీ ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికైన ప్రభుత్వాల మీద ఏర్పడిన తరువాత ఈ రోజు బహుళజాతి కంపెనీలు, భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో వస్తున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బహుళజాతి కంపెనీలు ఏ రకంగా దెబ్బతీస్తున్నాయో, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తేనే భారతదేశం మా మీద ఆధారపడి పరిపాలన చేయగలదు అనే ఆలోచనతో, ఈ ప్రపంచ బ్యాంకును అడ్డం పెట్టుకొని బహుళజాతి కంపెనీలు పాశ్చాత్య దేశాలకు సంబంధించిన కంపెనీలు ఈ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తామని పోటాపోటీగా విదేశాల్లో గ్రామీణ చేతి వృత్తులు తయారు చేస్తు న్న అట్టి వస్తువులు మనం తయారుచేసి అతిస్వల్పంగా ఈ రోజు గ్రామీణ ప్రజలకు సరఫరా చేసే అలవాటు వుండేది సాంప్రదాయం ఏర్పడింది. శ్రమనే నమ్ముకొని గర్భ దారిద్ర్యం అనుభవిస్తున్న సామాజిక చట్టంలో కట్టుబానిసగా బ్రతుకుతీస్తున్నటువంటి చేతి వృత్తులకు సంబంధించి ఈరోజు గళం విప్పుతావున్నారు. తమగోడు వినిపించే పరిస్థితి కూడా లేనటువంటి పరిస్థితులలో వాళ్ల ఆక్రందన వినాల్సిందాగా మీ ద్వారా కోరుతున్నాను.

ఉ. 12.10

ఈ రోజు రాజకీయ పార్టీలు చొరవ తీసుకోవలసిన అవసరం వుంది. రాజకీయ పార్టీలు చొరవ తీసుకొని గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిరక్షించాలని, మీ ద్వారా అడుగుతున్నాను. వాళ్లు సామాజిక న్యాయం కోసం ఈ రోజు ప్రయత్నం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వున్నటువంటి బలహీన వర్గాల వారి expectations కూడా పెరిగాయి. విద్య విషయంలో గాని, ఆర్థిక విషయంలో గాని, రాజకీయ విషయంలో గాని, సామాజిక విషయంలో గాని గౌరవ ప్రధమైన జీవనాన్ని వారు కోరుతున్నారు. 60 సంవత్సరాలు అయిన తర్వాత కూడా ఈ రోజు గ్రామీణ ప్రాంతంలో ప్రజలు మా గోడు వినండని అల్లాడుతున్నారు. కులాల వారిగా సంఘటితం అవుతున్నారు. వృత్తుల వారిగా సంఘటితం అవుతున్నారు. వాళ్ల విషయంలో ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఈ రోజు పోరాటాలకు సిద్ధం అవుతున్నారు. పేదలకు విద్యను

అందుబాటులో వుంచాల్సిందిగా వారు కోరుతున్నారు. ఈ రోజు అనేక రకాలుగా మనం గ్రామీణ చేతి వృత్తులను చూస్తే, ఒక వృత్తి తర్వాత ఒక వృత్తి ఏ రకంగా దెబ్బతింటుందో, మీరు తెలుసుకోవాల్సిందిగా నేను కోరుతున్నాను. ఈ రోజు నూతన లిక్కర్ పాలసీని తీసుకొని వచ్చి, బహుళ జాతి కంపెనీల యొక్క లాభాల కోసం, కల్లు గీతను ఏ రకంగా దెబ్బతీస్తున్నారో, మనం చూస్తున్నాము. కల్లు గీత వృత్తి ఇప్పటికే 50 శాతం కనుమరుగైపోయింది. చీఫ్ లిక్కర్‌గాని, అక్రమంగా బెల్ట్ షాపులు గాని, అక్రమంగా సారాయి షాపులు గాని, కల్లు దుకాణాలు లేక వున్నటువంటి ఊరును, ఈ రోజు ఏ రకంగా వాటిని అక్రమించుకొని, గ్రామీణ ప్రజలను చీఫ్ లిక్కర్‌కు ఎట్లా గురి చేసిందో, అలవాటు చేసిందో మనం చూస్తున్నాము. ఈ రోజు సారాయి దొరకని గ్రామాలు లేవు. అనేక రకా లైన గ్రామాలలో అక్రమ సారాయి ఏరులైపారుతుంటే, ప్రభుత్వం మాత్రం గీత కార్మికులను అణిచివేయాలనే దృక్పధంలో ఆలోచిస్తున్నది. ఈ రోజు పట్టణ ప్రాంతాలలో జీఓ నెం.76 ప్రభుత్వం తీసుకొని వచ్చి, ఈ కల్లు గీత కార్మికుల అన్ని దుకాణాలను మూసి వేస్తే, వారు ఈ రోజు ఆత్మ హత్యలు చేసుకుంటుంటే, కనికరం లేదు. వాళ్లకు జరుగుతున్న అన్యాయం విషయంలో వాళ్లు హై కోర్టుకు వెళ్లారు. హై కోర్టు మానవతా దృక్పధంతో జడ్జిమెంట్ ఇచ్చింది. కల్లు గీత కార్మికుల విషయంలో ఇచ్చిన జీఓ ను ఉపసంహరించుకోండి. కల్లు గీత కార్మికుల చేత కల్లు దుకాణములు తెరిపించండని హై కోర్టు జడ్జిమెంట్ ఇస్తే, ఏ మాత్రం మానవతా దృక్పధం లేని ప్రభుత్వం, ఈ ప్రభుత్వం హై కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌ను అంగీకరించకుండా, సుప్రీం కోర్టుకు వెళ్లింది. సుప్రీం కోర్టుకు వెళ్లి, హైకోర్టు ఇచ్చిన తీర్పు మీద స్టే తీసుకొని వచ్చి, ఈ రోజు గీతా కార్మికులకు వ్యతిరేకంగా ఏ రకంగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందో, ఒకసారి మీ ద్వారా ప్రభుత్వాన్ని తెలియజేయవలసింగా కోరుతున్నాను. చేనేత కార్మికులు ఏ రకంగా ఇబ్బంది పడుతున్నారు? మన ఆర్థిక శాఖ మాత్యులు రోశయ్య గారి నియోజక వర్గంలో ఒక చేనేత కార్మికుల కుటుంబంలోని అందరు కూడా ఉత్తరము రాసి ప్రభుత్వ విధానాల కారణంగా మేము చనిపోతున్నామని, కాబట్టి మా చావుకు ఈ ప్రభుత్వమే కారణమని చేనేత కుటుంబం ఉత్తరం రాసి చనిపోవడం గతంలో ఎప్పుడు లేదు. కాని, ఈ రోజు చేనేత రంగం సంక్షోభంలో కూరుకపోయింది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: రోశయ్య గారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, పోలీసులకు మొదటి రోజు ఉత్తరం గాని, చీటీ గాని కనిపించలేదు. రెండవ రోజున స్టూల్ మీద ఒక చిన్న స్లిప్ దొరికింది. దాంట్లో ప్రభుత్వ వైఫల్యం వల్ల రోశయ్య, పురందరేశ్వరి మాకు సహాయం చేయనందున, మాకు గతి లేక ప్రాణం తీసుకుంటున్నాము అని వ్రాశారు. ఎవరో ఆ స్లిప్ రాసిన మహానుబావుడు రోశయ్య, పురందరేశ్వరి అని రాసాడు. కాని గవర్నమెంట్ అని వ్రాయలేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి: సార్, నాకు అర్థం కాని విషయం రోశయ్య గారు చెప్పింది కరెక్టే, ఎందుకంటే వారి నియోజక వర్గం సమాచారం నా కంటే రోశయ్య గారి దగ్గర ఎక్కువ వుంటుంది. రోశయ్య కారణమంటే ఈ రాష్ట్రానికి ఆర్థిక శాఖ మంత్రి అదే విధంగా పురందరేశ్వరి ఈ దేశానికి మంత్రి. కాబట్టి వీరు ఇద్దరు కారణమంటే ఈ ప్రభుత్వానిది కారణము అనేటటువంటిది. ఆ చనిపోయిన ఆత్మహత్యలు చేసుకున్న వారు రాసి వుండవచ్చు. నేను మీ పేరు కూడా తీయలేదు. అదే విధంగా ఈ రోజు చేనేత రక్షణ కోసం ప్రభుత్వం ఏ రక్షణ చర్యలు తీసుకుంటున్నారు? ఈ రోజు ఆప్కో మీద రూ. 100 కోట్లు అప్పు వుంది. అదే విధంగా వివిధ సంఘాలకు సంబంధించి రూ.113 కోట్ల అప్పు వున్నది. ఈ రోజు అన్ని రకాలుగా అప్పులు మాఫీ చేస్తున్నాము. కాని, ఈ రోజు వ్యవసాయం తర్వాత, అత్యధికమైన జనాభా చేనేత రంగం మీద ఆధారపడి

జీవనం కొనసాగిస్తున్న మన భారత దేశంలో ఈ చేనేత నిర్వీర్యము అవుతున్న పరిస్థితులలో ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవడంలో ఆప్కో మీద వున్న రూ.100 కోట్ల రుణాన్ని కాని, వివిధ చేనేత సహకార సంఘాలకు సంబంధిచినటువంటి రూ. 113 కోట్ల అప్పులు ఏవైతే వున్నవో, వాటిని ఎందుకు ప్రభుత్వం రద్దు చేయడం కోసం ప్రయత్నించడం లేదని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఈ రోజు చేనేత కార్మికుల ఆత్మ హత్యలు పెరిగిపోతున్నాయి. అనేక ప్రాంతాలలో చేనేత కార్మికులకు సంబంధించి ఈ ఆత్మ హత్యల విషయంలో ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వని పరిస్థితి వున్నది. ఈ రోజు క్షౌర వృత్తి చేసేటువంటి వాళ్ల వృత్తి కూడా నిర్వీర్యము అయ్యే పరిస్థితి వున్నది. ఆ వృత్తికి సంబంధం లేని వారు కూడా ఆ వృత్తిలోకి వస్తున్నారు. ఇటీవల పత్రికల్లో రిలియెన్స్ కూడా క్షౌర వృత్తిలోకి వస్తున్నదని వచ్చింది. మరల తర్వాత పత్రికలలో రిలయెన్స్ వారు క్షౌర వృత్తిలోకి రారని వచ్చింది. కాని బ్యూటీపార్లర్ పెడుతున్నారు. ఈ యొక్క రిలియెన్స్ ఫ్రెష్ మరి ఈ రోజు అనేక రకలైనటువంటి చేతి వృత్తుల ద్వారా కూరగాయలు అమ్ముకునే దుకాణాలు గాని, బండ్లు గాని, మల్టీనేషనల్ కంపెనీలు అందులో వస్తున్నాయి. ఆ వృత్తిని ప్రొఫెషనల్ చేయడం కోసం ఈ యొక్క కూరగాయలు అమ్ముకునే వారు రోడ్ల ప్రక్కన ఎవరైతే పేద ప్రజలు వున్నారో, బండ్ల మీద అమ్ముకునే వారు, చిన్న చిన్న దుకాణాలు పెట్టుకొని అమ్ముకునే పేద వ్యాపారులు ఎవరైతే వున్నారో, చిరు వ్యాపారులు ఎవరైతే వున్నారో, వారిని ఆదుకోవడం కోసం ప్రభుత్వం ఏ రకమైన చర్య తీసుకోవడం లేదు. కాని, రిలియెన్స్ కంపెనీ గాని, బహుళ జాతి కంపెనీలు పెద్ద పెద్ద సూపర్ బజారులు పెట్టడం కోసం, మాల్స్ పెట్టడం కోసం, మల్టీనేషనల్ కంపెనీలు పెద్ద పెద్ద బిల్డింగ్స్ కట్టడం కోసం బ్యాంకుల నుంచి వందల కోట్ల రూపాయలు వారికి అప్పులు ఇస్తున్నారు, తప్ప, కూరగాయలు అమ్ముకునే వారు రోడ్ల ప్రక్కన ఎవరైతే పేద ప్రజలు వున్నారో, బండ్ల మీద అమ్ముకునే వారు, చిన్న చిన్న దుకాణాలు పెట్టుకొని అమ్ముకునే పేద వ్యాపారులు ఎవరైతే వున్నారో, చిరు వ్యాపారులు ఎవరైతే వున్నారో, మెడికల్ షాపులు పెట్టినటువంటి వారు, కటిక వృత్తి చేసేటటువంటి వారు, కోళ్ల వ్యాపారం చేసేటటువంటి వారు, వాళ్లకు సంబంధించి ఈ ప్రభుత్వం ఏ రకంగా ప్రొటెక్షన్ ఇవ్వడం లేదు. నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. బిసీ కార్పొరేషన్ నుంచి గత నాలుగు సంవత్సరాల కాలంలో 100 మందికి లోన్‌లు ఇచ్చారు. 12 శాతం జనాభా వున్నటువంటి హైదారాబాద్ నగరంలో మీరు బిసీ కార్పొరేషన్ ద్వారా ఎంత మందికి లోన్‌లు ఇచ్చారు? బిసీ కార్పొరేషన్ ద్వారా 100 మందికి లోన్‌లు ఇవ్వడం దాటడం లేదు. ఆలోచన చేయాల్సిదింగా నేను కోరుతున్నాను. ఈ వృత్తి చేసేటువంటి వాళ్లకు బిసీ కార్పొరేషన్ ద్వారా మార్జిన్ మనీ ఇస్తున్నారు. కొంత మందికి ఇస్తున్నారు. అసలు బ్యాంకులు ఇవ్వడం లేదు. కాబట్టి ప్రభుత్వం చిన్న వ్యాపారాలు చేసుకొనే వారు, చిరు వ్యాపారం చేసుకొనే వారు, బలహీన వర్గాలకు సంబంధించిన ఈ యొక్క స్వయం ఉపాధికి సంబంధించిన పథకాలకు సంబంధించి ఏ రకమైన సహాయ సహకారాలు ఈ ప్రభుత్వం అందిస్తుందో ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను. అదే విధంగా ఈ రోజు అనేక రకాలైన చేతి వృత్తులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించినటువంటి ప్రకారం అనేక చేతి వృత్తులు వున్నాయి. ఆ వృత్తులకు సంబంధించి ప్రభుత్వం ఏ రకంగా ఆదుకుంటుందో ఆలోచన చేయాల్సిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని కార్పొరేషన్‌లు ఏర్పాటు చేశారు. ఆ కార్పొరేషన్‌లకు నిధులు, విధులు కూడా లేవు. గొర్రెల, మేకల పెంపకం దారుల సహాయ సహకార సమాఖ్య ఏర్పాటు చేశారు. 2 సంవత్సరాలు అయింది. ఛైర్మన్‌ను వేశారు. ఆయనకు కారు ఇస్తామని అన్నారు. రూ. 10 కోట్లు ఇస్తామని చెప్పారు. కారు, ఫోన్, ఫ్యాన్ ఇచ్చారు ఆయనకు, ఇంకా నిధులు, విధులు లేవు. గొర్రెల, మేకల పెంపకం దారుల సహాయ సహకార సమాఖ్యకు కనీసం డైరెక్షన్స్ కూడా లేవు. ఈ రోజు గొర్రెల, మేకల పెంపకం దారులకు సంబంధించి 7500ల సొసైటీలు వున్నాయి. ఈ రోజు ఆ సొసైటీలను ఆదుకోవడం కోసము గాని, మీరు ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌కు నిధులు ఇచ్చి గాని, వారికి ఆఫీసు ఏర్పాటు చేసి, వారికి పూర్తి స్థాయిలో ఆ యొక్క వృత్తిని

ఆదుకోవడం కోసం నాలుగు సంవత్సరాలు అయినా ఇంకా వారికి ఏమి చేయ లేదు. ఇంకా వచ్చే సంవత్సరం ఎన్నికలు వస్తున్నాయి. ఎప్పుడు ఆ లబ్ధిదారులకు మీ సహాయ సహకారాలు అందుతాయనేది ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ వడ్డెర సహాయ సహకార సంఘాన్ని కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏర్పాటు చేశారు. ఛైర్మన్ వున్నాడు. దానికి కూడా నిధులు, విధులు లేవు. ఈ రోజు నేను ప్రభుత్వాన్ని కోరేది ఒకటే, బలహీన వర్గాలకు సంబంధించినటువంటి ఏవి అయితే కార్పొరేషన్లు వున్నాయో, ఆ కార్పొరేషన్‌లను ఏర్పాటు చేయండి. ఇంకా అనేక రకాలైన కార్పొరేషన్‌లు కొత్తవి కావాలని అంటున్నారు. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ముందుగా గ్రామీణ చేతి వృత్తులను ఆదుకోవల్సిన అవసరం వుంది. ఆ విషయాన్ని ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవల్సిందిగా కోరుతున్నాను. పశువుల పెంపకం చేసేటటువంటి యాదవులకు గాని, పాల విక్రయం చేసేటువంటి గవర్నమెంట్ గుర్తించినటువంటి గొర్రెల వృత్తిదారులకు గాని, గొర్రెల పెంపకం చేసేటటువంటి కురుమ గాని, కమ్మెలను వేసేటటువంటి కమ్మెలకు గాని, వీరికి సంబంధించి ప్రభుత్వం ఏ రకమైనటువంటి కార్యక్రమము తీసుకోవడం లేదు.

మ.12.20

పశువుల కోసం బంజరు భూములను ఇస్తామన్నారు. విద్యావంతులైన యువతకు, స్వయం ఉపాధి యూనిట్లు ఇస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల క్రితం ఇదే సభలో మినిస్టర్ గారు చేతివృత్తులకు సంబంధించి ప్రవేశ పెట్టిన నివేదికలో, గొర్రెలు మరియు పశువుల పెంపకం కోసం, బంజరు భూములను, యాదవ కులాలకు, గొల్ల కులాలకు, కురుమ కులాలకు ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రభుత్వం వ్రాత పూర్వకంగా నివేదికను సమర్పించింది. పాల ఆధారిత ఉత్పత్తులను తయారుచేయడం కోసం సహాయసహకారాలు అందిస్తామన్నారు. గొర్రెల సంరక్షణకు, ఈ రాష్ట్రంలో 7,500 సొసైటీలు ఉంటే, వాటి అభివృద్ధికి ఈనాడు ప్రభుత్వం ఏ విధమైన సహాయం చేస్తోందని నేను అడుగుతున్నాను. కల్లు గీయడం కోసం తాటి,ఈత చెట్లను పెంచేందుకు, బంజరు భూములను కేటాయిస్తామని ప్రభుత్వం నివేదికలో చెప్పింది. గౌడ, ఈడిగ, సెట్టిపెరక, యాట, గంబ్లేరు, గుండ్ల కులాల వారందరూ కూడా ఎటువంటి ఇబ్బందులూ లేకుండా కల్లు విక్రయించుకొనే విధంగా సహాయసహకారాలు అందిస్తామని ప్రభుత్వం నివేదిక ఇచ్చి ఇంతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. చేపలు పట్టేవారికి కోల్డ్ స్టోరేజ్ సౌకర్యం ఏర్పాటు చేసి ఆదుకుంటామని ప్రభుత్వ అధికారులు చెప్పారు. మార్కెటి ంగ్ అవకాశాలను మెరుగుపరుస్తామన్నారు. చేతివృత్తులకు సంబంధించిన కులాలలో క్షత్రియ, బెస్త, గంగపుత్ర, ముదిరాజ్, వడ్డెర, జాలలు, గంగవారు, పల్లె అనేకమైన వారి గురించి ఈ నివేదికలో ప్రభుత్వం వివరించింది.

చేనేత కార్యకలాపాల ఆధునికీకరణ, నైపుణ్య స్థాయిలను పెంచడం కోసం, మార్కెట్‌కు ముడిసరుకును సబ్సిడీ మీద అందచేస్తామని చెప్పారు. మర మగ్గాలను సమకూర్చలేక, మిల్లు వస్త్రాల పోటీ తట్టుకోలేని చేనేత వృత్తుల వారికి అధునాతన యంత్రాలతో సహాయం అందిస్తామని చెప్పారు. పద్మశాలీ, దేవాంగ, క్షత్రియ, పట్‌కార్, జంధ్ల, అంచుకుట్ల కులాలను చేతి వృత్తుల వారి నివేదికలో పొందుపరచారు. రాళ్ల పనులు చేసే కులాల గురించి కూడా ప్రభుత్వం నివేదిక ఇచ్చింది. అందులో ఉప్పర, వడ్డెరలు, సగరలను అధునాతన యంత్రాల సమీకరణ ద్వారా ఆదుకుంటామని చెప్పారు. బృందాలకు గనుల ప్రవేశాలు, రాళ్లను పగలకొట్టడానికి సదుపాయాలు కల్పిస్తామని ప్రభుత్వ అధికారులు చెప్పారు. ఈ చివరి బడ్జెట్‌లో అయినా, ఎంతమంది మట్టి పని చేసేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందో చెప్పమని కోరుతున్నాను.

దూదేకుల వారికి దూది ఏకడానికి సాంప్రదాయ చేతి పరికరాలను ఇస్తామన్నారు. మైనారిటీలకు సంబంధించిన లద్దాకులు, పింజారీలకు ప్రభుత్వం ఏ విధమైన సదుపాయాలూ కల్పించలేదు. దూది ఏకడానికి విద్యుత్ యంత్రాలను సమకూరుస్తామని ప్రభుత్వం చెప్పింది. ఆస్పత్రులు, హాస్టళ్ల వంటి ప్రభుత్వ సంస్థల నుంచి దూదేకుల వారికి కాంట్రాక్టులు ఇప్పిస్తామని ప్రభుత్వం చెప్పింది. ఎంత మంది దూదేకుల కుటుంబాలకు, దుది ఏకడానికి సహాయసహకారాలు అందించారో చెప్పాలని, నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కుండలు తయారు చేసే కుమ్మరి కులాల వారికి కూడా ఈ ప్రభుత్వం యాంత్రిక చక్రాల వంటి ఆధునిక పరికరాల పనిముట్లను, వాటికి పెట్టుబడిని కూడా సమకూరుస్తామని చెప్పారు. వృత్తి పరమైనటువంటి మట్టి కుండలకు గిరాకీ ఎక్కువగా లే దు కాబట్టి పింగాణీతో అలంకార ప్రాయమైనటువంటి కుండలను తయారు చేయడానికి , మట్టితో తయారుచేసే హస్తకళా నైపుణ్యం పెంచడానికీ శిక్షణా సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కుమ్మరి వారికి ఆర్థిక సహాయం చేసి కుండలు తయారుచేసుకొనే విధానంలో ఆధునికీకరణ చేస్తామని చెప్పారు. ఇప్పటివరకూ ఎంతమంది కుమ్మరి వారిని ప్రభుత్వం ఆదుకుందో చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నాయీబ్రాహ్మణులు అంటే, మంగళివారికి సంబంధించి హెయిర్ డ్రస్సింగ్‌కు అధునాతనమైన సెలూన్లను ప్రారంభించడానికి, ఈ హైదరాబాద్ నగరంలో, ఎంతమందికి బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్లను ఇచ్చారో చెప్పవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో ఎంతమంది నాయీబ్రాహ్మణులకు, అధునాతన సెలూన్లను ప్రారంభించేందుకు ఆర్థిక సహాయం చేస్తామనీ, జుట్టుకు సంబంధించిన ఉత్పత్తి యూనిట్లను పెంచుతామని, అధునాతన సంగీత వాయిద్య పరికరాలను సేకరించేందుకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పారు. ఈ రాష్ట్రంలో ఉన్న లక్షలాది నాయిబ్రాహ్మణుల కుటుంబాలలో, ఎంతనుందికి సంగీత వాయిద్య పరికరాలను ఈ ప్రభుత్వం అందించిందని నేను అడుగుతున్నాను. నూనెను గానుగ పట్టే గానుగ కులస్థులకు కూడా సహాయ సహకారాలందిస్తామని ఇదే సభలో ప్రభుత్వం నివేదికను ఇచ్చింది. వీరికి కూడా ఆధునికీకరణ యంత్రాలను సేకరించేందుకు ఆర్థిక సహాయం చేస్తామని, పెట్టుబడికి గానూ మూలధనాన్ని సమకూరుస్తామని లిఖిత పూర్వకంగా ఈ ప్రభుత్వం ఇదే సభలో చెప్పింది. ఈ వృత్తిలో ఉన్న ఎంతమంది కుటుంబాలకు సహాయం చేశారో కూడా చెప్పమని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః కిసన్ రెడ్డిగారూ, ఇప్పటికే సమయం అరగంట అయ్యింది. ఐదు నిముషాలలో ముగించండి.

శ్రీ జి.కిసన్ రెడ్డిః కసాయి పని చేసే ఆర్యకటిక లేక కటిక వారు మాంసపు వ్యాపారం చేస్తుంటారు. వారికి మాంసపు ముక్కలు కొట్టడానికి అధునాతన పనిముట్లు సేకరించి ఇస్తామని, మాంసమును నిల్వ చేసేందుకు సౌకర్యాలు చేకూరుస్తామనీ ప్రభుత్వ అధికారులు చెప్పారు. మాంసం అమ్ముకునే వృత్తుల వారికి రవాణాఖర్చుల భారాన్ని తగ్గిండడానికి, మాంసమును జంతువధశాలల నుండి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు. మాంస నిల్వల సదుపాయాన్ని ఎన్ని ప్రాంతాలలో ఎంతమందికి కల్పించారని, ఎంతమందికి ముక్కలు కొట్టడానికి అధునాతన పనిముట్లను సేకరించి ఇచ్చారని మంత్రిగారిని అడుగుతున్నాను. హైదరాబాద్‌లో ఉన్న స్లాటర్ హౌస్‌లను మూసివేశారు. స్లాటర్ హౌస్‌లను ప్రారంభిస్తామని చెప్పి , ఒక్కొక్క స్లాటర్ హౌస్‌కు నాలుగు కోట్ల రూపాయలను మంజూరు చేసి, మూడు సంవత్సరాల కాలం పూర్తయ్యింది కానీ, ఇప్పటివరకూ ఒక్క స్లాటర్ హౌస్ కూడా పునఃనిర్మాణం జరగలేదు.

బుట్టలు అల్లే మేదర వాళ్లు, గుండ్ల, మదవ వారికి ముడిసరుకు లభ్యం కాకపోవడం, మూలధన పెట్టుబడులు లేకపోవడం కారణంగా వారు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వారికి వెదురు బుట్టల అల్లకందారుల సంఘాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. సంఘాలయితే ఏర్పాటు చేశారు కానీ, వారికి ఏ రకమైన సహాయం అందడం లేదు. ప్లాస్టిక్ వైర్ బుట్టలు, కుర్చీలకు ఫ్రేమ్‌లు అల్లడం, కేన్ వర్క్స్, ఫర్నిచర్ వంటి వృత్తులలో మేదరలకు, గుండ్ల వారికి సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఈ ప్రభుత్వం ఎంతమందికి సహాయం అందించారని అడుగుతున్నాను.

పూసల వర్తకులు మూలధనం పెట్టుబడి కొరత కారణంగా వారు అన్యాయానికి గురవుతున్నారు. బ్యాంకుల ద్వారా వారికి సహాయం అందిస్తామనీ, ఫ్యాన్సీ వస్తువులను ఆధునికీకరణతో డిజైన్ చేసే విధంగా శిక్షణను ఇస్తామన్నారు. ఈ మూడు, నాలుగు సంవత్సరాలలో ఎంతమందికి ట్రైనింగ్ ఇచ్చారు? ఈ విధంగా అనేక చేతివృత్తులకు సంబంధించి ఎంతమందికి ప్రభుత్వం సహాయ సహకారాలందించిందో, ఎంతమందికి ఆర్థిక సహాయం చేసిందో చెప్పవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బడ్జెట్ కేటాయింపులో వృత్తిదారులకు, జనాభా ప్రాతిపదిక ఆధారంగా నిధులను కేటాయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వృత్తిదారులకు ఇచ్చినటువంటి జీవోలు ఖచ్చితంగా అమలు జరుగుతున్నాయా లేదా అని ఈ ప్రభుత్వం ఎప్పుడయినా రెవ్యూ చేసిందా? చేతి వృత్తుల వారికి భూమి ఇస్తామని చెప్పారు. హైదరాబాద్ చుట్టుప్రక్కల ప్రాంతాలలో చేతివృత్తుల వారికి కేటాయించిన భూములను, అనేక ప్రాంతాల వారు ఆక్రమిస్తున్నారని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. చేతివృత్తులకు చెందిన కుమ్మర సంఘం, నాయీబ్రాహ్మణ సంఘం, సార సంఘాలకు చెందిన ప్రజలను ప్రభుత్వం ఏ రకంగానూ ఆదుకోలేదు.

మ.12.30

అదే విధంగా మైనార్టీల సంక్షేమం విషయానికి వస్తే, నేను మీ ద్వారా ప్రభుత్వానికి ఒక రిపోర్టు పంపిస్తాను. పేపర్లో వచ్చింది. ఇది యూనియన్ మినిస్ట్రీ ఆఫ్ మైనార్టీ వెల్ఫేర్‌కు సంబంధించిన రిపోర్టు. Ministry has grounded started the implementation of nine schemes of the 15 point programme. మైనార్టీల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 15 పథకాల్లో తొమ్మిది పథకాలకు సంబంధించి ఆ మినిస్ట్రీ ఒక రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి అందించింది. అందులో అన్ని రాష్ట్రాలకు మూడు గ్రేడ్స్ ఇచ్చారు. అవి 1. Good 2. Fair 3. Poor మైనార్టీల సంక్షేమ విషయంలో తీసుకుంటున్న చర్యలకు సంబంధించి మంచి రాష్ట్రాల్లో రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఒరిస్సా, హర్యానా చేరి ఉన్నాయి. ఫేయిర్ కింద వచ్చిన రాష్ట్రాలు మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, బీహార్, మహరాష్ట్ర, అస్సాం. ఇక పూర్ కింద ఆంధ్రప్రదేశ్. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రెండవది, ఢిల్లీ . ఇక్కడ కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది. మూడు గోవా. ఇక్కడా కాంగ్రెస్ ప్రభుత్వమే. నాల్గవ స్థానంలో జమ్మూ అండ్ కాశ్మీర్ రాష్ట్రం ఉంది. మరి పరిస్థితి ఈ రకంగా ఉంటే, ఈరోజు మైనార్టీల కోసం మేము చాలా చేస్తున్నామని చెప్పారు. నేను చాలాసార్లు ఇదే సభలో చెప్పాను అధ్యక్షా. క్రిస్టియన్ మతస్థులు తమ పవిత్ర స్థలమైన ఇజ్రాయిల్‌లోని జెరూసలెంలో బెత్లహమ్ సందర్శించడానికి రూ. రెండు కోట్లు కేటాయించారు. చాలా మంచిది. అదే విధంగా ముస్లిం మతస్థులకు హజ్ యాత్ర కోసం రూ. 5 కోట్లు కేటాయించారు. నేను అడుగుతున్నాను ఈ ప్రభుత్వాన్ని. నేను గతంలో ముఖ్యమంత్రిగారికి అనేకసార్లు లేఖ వ్రాశాను, స్వయంగా కలిసి మెమోరాండం ఇచ్చాను. రెండు, మూడు సంవత్సరాల నుండి అడుగుతున్నాను. మన చుట్టు ప్రక్కల ఉన్న మహరాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా, గుజరాత్ రాష్ట్రాలు హిందువులు అమరనాథ్, మానస సరోవర్ వంటి తమ పవిత్ర స్థలాలను దర్శించుకునేందుకు వీలుగా

సహాయ సహకారాలందిస్తున్నారు. ఆ విధానాన్ని ఇక్కడ ఎందుకు అమలు చేయరని అడుగుతున్నాను. ముస్లింలకు, క్రిస్టియన్లకు మాత్రమే ఎందుకు ఇస్తారు? హిందువుల్లోని పేద వాళ్లు కూడా వెళ్లాలనుకుంటున్నారు కదా, వారికి ఎందుకు మీరు ఆర్థిక సహాయం చేయరని అడిగాను. దానికి ఇంత వరకు అతీగతీ లేదు.

అదే విధంగా మైనార్టీల సంక్షేమ విషయానికి వస్తే, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి హైదరాబాద్ నగరంలో ఎంత మందికి మీరు ఋణాలు ఇచ్చారో చెప్పవలసిందిగా మైనార్టీల సంక్షేమ మంత్రిని అడుగుతున్నాను. 2004వ సం. నుండి వరసగా ఈ నాలుగు సంవత్సరాల్లో ఎంత మంది మైనార్టీలకు ఆర్థిక సహాయం అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు, మీరు ఎంత మందికి స్వయం ఉపాధి పథకం కింద ఋణం మంజూరు చేశారు, ఋణం పొందిన లబ్దిదారుల్లో ఎంత మంది తమ స్కీమ్‌లను గ్రౌండ్ చేశారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. ఈ నాలుగు సంవత్సరాల్లో 200, 300 మంది కంటే మించి లేదు. అది కాదని చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. 300 మంది కంటే మీరు స్వయం ఉపాధి పథకం కింద బ్యాంకుల ద్వారా ఋణం ఇచ్చి మీరు మైనార్టీల కుటుంబాల్ని ఆదుకున్న దాఖలాలు లేవని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

బి.సి. కార్పొరేషన్ పరిస్థితి అదే విధంగా ఉంది. ట్రైబల్ వెల్ఫేర్ కార్పొరేషన్ పరిస్థితి అదే. గిరిజనులకు సంబంధించి ప్రభుత్వం ఏ రకంగానూ వారిని ఆదుకోవడం లేదు. గిరిజనులకు సంబంధించి ఈ రోజు రాష్ట్రంలో వారి పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. గిరిజనులకు చెందిన భూముల్లో 48 శాతం భూముల్ని గిరిజనేతరులు అన్యాక్రాంతం చేసుకున్నారు. రూ. 10 వేల కోట్ల విలువైన ప్రభుత్వ మరియు గిరిజన భూములు అన్యాక్రాంతమయి పోయాయి. భద్రాచలం దేవస్థానంకు చెందిన వేయి ఎకరాల భూమి గిరిజనేతరుల చేతుల్లో ఉంది. చందాగూడెం మండలంలోని 40 వేల ఎకరాల్లో 26 వేల ఎకరాల భూమి ఆక్రమణకు గురయింది. ఇల్లందు మండలంలో 12 వేల ఎకరాల గిరిజన పట్టా భూమి ఈరోజు గిరిజనేతరుల చేతుల్లో ఉంది. కె.వి. పురం మండలంలోని 8200 ఎకరాల గిరిజనుల భూమి స్థానికేతరుల చేతుల్లో ఉంది. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలంలో 70,170 ఎకరాల భూమిలో 20,062 ఎకరాల భూమి గిరిజనేతరుల చేతుల్లో ఉంది. ఖమ్మం జిల్లా కొత్తగూడెం లోని దాదాపు 21 వేల ఎకరాల గిరిజనుల భూమి గిరిజనేతరుల చేతుల్లో ఉంది. విజయనగరం జిల్లా బాడంగి మండలంలోని 45 ఎకరాల అటవీ భూమి ఈ రోజు గిరిజనేతరుల చేతుల్లో ఉంది. శ్రీకాకుళం జిల్లా వీరఘట్టం మండలంలోని 450 ఎకరాల్లో గిరిజనుల పోడు వ్యవసాయం చేసుకుంటుంటే, ఆ భూమిలో నుండి వారిని అటవీ శాఖ వారు జబర్దస్తీగా ఖాళీ చేయించి ఆ గిరిజనుల భూమి తీసుకున్నారు. ఈ రకంగా గిరిజనల, దళితులకు సంబంధించి సంక్షేమ విషయంలో ఈ ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నదో చెప్పడానికే ఈ ఉదాహరణలు చెప్పాను. ఇవి కొన్ని మాత్రమే. ఈ రాష్ట్రంలో 76 మండలాలకు సంబంధించి షెడ్యూలుగా ఉన్న మరో 800 గ్రామాలను అన్ని విధాలుగా ఏజెన్సీ ప్రాంతాలుగా ప్రకటించవలసిన అవసరం ఉందని నేను ఇంతకు ముందు కూడా చెప్పాను.

ఈ రోజు బంజరాలు ఉన్నారు. వారికి ఏ రకంగానూ సహాయం అందడం లేదు. వాళ్లకు కూడా ఐటిడిఏ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అయితే ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నది అంటే, Special Central Assistance పొందడానికి అవకాశం ఉన్న ఈ స్కీమ్‌లో PTDA అనే మైదాన ప్రాజక్టు సమగ్ర అభివృద్ధి అనే సంస్థను నెలకొల్పారు. దాని హెడ్డాఫీసు హైదరాబాద్‌లో పెట్టారు. ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న

బంజర్లు కాని, కరీంనగర్ జిల్లాలో ఉన్న బంజర్లు కాని హైదరాబాద్ నగరానికి వచ్చి ఇక్కడ ప్రభుత్వాధికారులతో మాట్లాడి ఏ రకంగా సహాయం పొందుతారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. కాబట్టి ప్రభుత్వం PTDA బదులు ITDA ఏర్పాటు చేసి, రెండు జిల్లాలకు కలిపి ఒక ఆఫీసరును పెట్టి బంజర్లను ఆదుకోవలసిందిగా బంజర్ల తరఫున, గిరిజనుల తరఫున నేను ఈ ప్రభుత్వానికి మీ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా అధ్యక్షా, ఇళ్ల నిర్మాణం విషయం గురించి ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను ఈ సందర్భంగా హైదరాబాద్ నగరం గురించి అడుగుతాను. హైదరాబాద్‌లో గత నాలుగు సంవత్సరాలుగా ఎన్ని ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారు? రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని ఇళ్లు పూర్తి చేశారు? హైదరాబాద్ నగరానికి సంబంధించి జనాభా ఎంత ఉందో ఒకసారి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఉన్న జనాభాకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణ విషయంలో ఏ విధంగా ఆలోచన చేసి ఆదుకుంటారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. స్వర్ణయుగమన్నారు అధ్యక్షా. అయితే బలహీన వర్గాలకు సంబంధించి స్వర్ణయుగం ఏ రకంగా ఉందో విన్నారు. చేతి వృత్తుల వారికి సంబంధించి స్వర్ణ యుగం ఏ రకంగా ఉందో విన్నారు. గుప్తుల స్వర్ణయుగంలో బడుగు, బలహీన వర్గాల వాళ్లు ఏ రకంగా ఉన్నారు, ఇప్పుడు ఏ రకంగా ఉన్నారో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు హైదరాబాద్ నగరానికి సంబంధించి ఇళ్ల నిర్మాణ కార్యక్రమం గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాద్ నగరంలో నా నియోజకవర్గమైన హిమాయత్ నగర్ నడిబొడ్డున ఉంది. అసెంబ్లీ, సెక్రటేరియట్‌కు ఆనుకుని ఉంది. ఈ నియోజకవర్గంలో ఒక్క ఇల్లు అయినా కట్టించి, ఒక్క లబ్దిదారుడికైనా పంపిణీ చేశారా అని ఛాలెంజ్ చేసి అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు, ఆర్థిక శాఖ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. జెఎన్ఎన్‌యుఆర్ఎం పేరు మీద కాని, ఇందిరమ్మ పథకం కింద గాని, రాజీవ్ స్వగృహ పథకం కింద గాని, రాజీవ్ గృహకల్ప పథకం కింద కాని హిమాయత్‌నగర్ నియోజకవర్గంలో ఒక్క ఇల్లు అయినా కట్టించి ఇచ్చారా చెప్పవలసిందిగా ప్రభుత్వాన్ని సవాల్ చేస్తున్నాను. అనేక రకాల పథకాలు పెట్టారు. దరఖాస్తులు తీసుకున్నారు. హైదరాబాద్ నగరంలో మినిస్టర్ ముఖేష్‌గారి నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు ఇచ్చారు? ముషీరాబాద్‌లో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. నగరానికి సంబంధించి ఎన్ని ఇళ్లు కట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాద్‌లో మీ టార్గెట్ ఎంత? హైదరాబాద్ నగరం ఆంధ్రప్రదేశ్‌లో లేదా? భారతదేశంలో లేదా? మీకు కనిపించదా? ముఖ్యమంత్రిగారు, రోశయ్యగారు ఒకసారి నాతో వస్తే ఏ రకంగా పేద వర్గాల ప్రజలు అల్లాడుతున్నారో తెలుస్తుంది. మురికివాడల ప్రజలు, దళిత ప్రజలు ఏ రకంగా మాకు ఇళ్లు కావాలని డిమాండ్ చేస్తున్నారో చూపిస్తాను. కాబట్టి రావలసిందిగా ఈ రోజు మిమ్మల్ని కోరుతున్నాను. నేను పాజిటివ్‌గా చెపుతున్నాను. మీరు రండి, ఒకసారి ఆ కష్టాలు వినండి. నా నియోజకవర్గం ఎంతో దూరం లేదు. ఒక్క అయిదు నిమిషాల్లో ఏ స్లమ్‌కు అయినా చేరుకోవచ్చు. హెలికాప్టర్ అవసరం లేదు. కార్లో వెళ్లవచ్చు. మురికి వాడల్లో ఇళ్లు లేక ఏ రకంగా బీద ప్రజానీకం బాధపడుతున్నరో చూడవచ్చు. నిధుల విషయంలో Sky is high అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మా ప్రభుత్వం యొక్క పాలసీయే sky is limit అని అన్నారు. ఈ రాష్ట్రంలో ఎవరూ కూడా ఇల్లు లేని వాళ్లుగా మిగలకూడదు, ఎవరూ కూడా పేద వాళ్లు ఆకలితో అలమటించకూడదు అని ముఖ్యమంత్రిగారు ఈ పవిత్ర అసెంబ్లీలో అనేకసార్లు చెప్పారు. నేను అడుగుతున్నాను ఈ రోజు హైదరాబాద్ నగరంలో ఇళ్లకు సంబంధించిన విషయంలో గాని, పేదలకు సంబంధించిన విషయంలో గాని కనీసం దరఖాస్తులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.

ఈ ఇందిరమ్మకు సంబంధించిన పథకంలో మీరు కమిటీలు వేసుకున్నారు . నేను ఫరవాలేదు అనుకున్నాను . మా ప్రజలకు న్యాయం జరిగితే ఫరవాలేదు అనుకున్నాను . కానీ ఈ రోజు దరఖాస్తులు కూడా ఈ ప్రభుత్వం 60 శాతం కూడా ఈ ఇందిరమ్మకు సంబంధించిన దరఖాస్తులు పంపిణీ చేయని అసమర్థ ప్రభుత్వం అని ఆరోపణ చేస్తున్నాను . ఇది వాస్తవమా కాదా చెప్పాలని కోరుతున్నాను . అనేకమంది పెన్షన్లకు హైదరాబాద్‌లో గత నాలుగు సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నారు . ఒక్క కొత్త పెన్షను శాంక్షన్ కాలేదు . ఎవరన్నా ముసలివాళ్లు చనిపోతే కాచుకుని కూర్చుంటారు . పక్క ముసలామె చనిపోతే నాకు పెన్షన్ వస్తుందని ఆలోచిస్తారు . ఆమె చనిపోతే మీకు ఇస్తామని హైదరాబాద్ నగరంలో చెబుతారు . చనిపోయిన ప్లేస్‌లలో ఇచ్చారు తప్ప కొత్తగా ఒక్కరికి కూడా ఇవ్వలేదు . ఇందిరమ్మ పథకం వస్తుంది . హైదరాబాద్ ప్రజలను ఆదుకుంటామని చెప్పారు . కానీ ఈ రోజు నాలుగు సంవత్సరాలయింది . ఇందిరమ్మ పథకం వస్తుంది . దారిలో ఉంది అనుకుంటే మొన్న దరఖాస్తులు వచ్చాయి కానీ ఇంకా థర్డ్‌పార్టీ వెరిఫికేషన్ కాలేదు . ఇంతవరకు ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదు . ఇండ్లు ఇవ్వలేదు . ఈ రకంగా ఈ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న పేదవారిని మోసం చేస్తున్న విషయం మీద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను . ఇక అధికధరలు పేదప్రజలకు సంబంధించి మహిళా సంక్షేమం . ఇటీవల ప్రభుత్వానికి సంబంధించిన ఒక పుస్తకం వచ్చింది . స్కీములన్నీ కూడా ఆంధ్రప్రదేశ్ బుక్ కవర్‌పేజీలో రాశారు . మహిళా సాధికారత , మహిళా రిజర్వేషన్, వితంతు పెన్షను, ఆరోగ్యశ్రీ, ఆస్థిలో సమానవాటా, ఇందిరా క్రాంతి పథకం , గృహహింస నిరోధక చట్టం, భూముల హక్కు పత్రాలు, పావలా వడ్డీ, ఉజ్వల, కళ్యాణమస్తు, చదువుల తల్లి, బాలబాలిక సంంక్షణ పథకం, జననీ సురక్ష, మాతా శిశు రక్షణ, ఇంకా చాలా కనిపించకుండా ఉన్నాయి, ఇవేవీ కూడా మా కానిస్టిట్యుయెన్సీలో లేవు . నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను . మహిళా సంక్షేమం విషయంలో మీరు చిత్తశుద్ధతో వ్యవహరించండి . మహిళలపైన జరుగుతున్న అత్యాచారాలు, పలిపిల్లలను కిడ్నాప్ చేస్తున్నారు . అనేకరకాలుగా హాస్టల్స్‌లో వున్న పిల్లలను మానభంగాలు చేసి హత్యచేస్తున్నారు . రోడ్లమీదికి వెళ్లిన మహిళలు సురక్షితంగా వస్తారో రారో అనే పరిస్థితి ఉంది . కళాశాలలకు స్కూల్స్‌కు పిల్లలను పంపాలంటే భయపడే పరిస్థితి వస్తున్నది . మహిళా సంక్షేమం, రక్షణ విషయంలో గానీ పూర్తిగా ప్రభుత్వం సహకరించాలని కోరుతున్నాను . రోశయ్యగారికి ఒక చిన్నవిషయం చెప్పి నేను ముగిస్తాను . పిల్లలకు సంబంధించి బడ్జెట్ విషయంలో ఈ ప్రభుత్వం ఏ రకంగా చేయాలని నిర్ణయం తీసుకుందో చెప్పాలని కోరుతున్నాను . అనేకరకాలుగా ఆంధ్రప్రదేశ్‌లో బాల కార్మికులు 45 వేల మంది ఉన్నారు . 13 లక్షల మంది పసిపిల్లలు అనేకరకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారు . కాబట్టి ప్రభుత్వం పిల్లలకు సంబంధించిన విషయంలో 2128 జనవాసాలలో ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటుచేయడానికి బడ్జెట్ అవసరం ఉంది . రాష్ట్రంలో కొరత ఉన్న 7373 ప్రాథమికోన్నత పాఠశాలలకు అదనపు బడ్జెట్ కేటాయించాల్సిన అవసరం ఉంది . సింగిల్ తరగతి గది ఉన్న 23335 పాఠశాలలకు అదనపు తరగతి గదులు , టీచర్లను ఏర్పాటుచేయాలి . రాష్ట్రంలో 25160 త్రాగునీటి సౌకర్యం లేని పాఠశాలలకు సౌకర్యం కల్పించాలి . రాష్ట్రంలో శిథిలావస్థలో వున్న 3435 పాఠశాలలకు 27490 అదనపు తరగతి గదులు నిర్మాణం చేయాలి . ఈ రకంగా రాష్ట్రంలో పోషకాహార లోపం ఉన్న 73 .3 లక్షల మంది పసిపిల్లలకు ఐసిడిఎస్ పథకం క్రింద అదనపు పోషకాలు అందించడం కోసం బడ్జెట్ కేటాయింపులు జరగాలి .

ఈ రకంగా పసిపిల్లలకు మహిళలకు సంబంధించి గృహనిర్మాణానికి సంబంధించి, బలహీన వర్గాలకు సంబంధించి, సాంఘికసంక్షేమ వసతిగృహాలు దళితులు, మైనారిటీల విషయంలో ఈ ప్రభుత్వం ప్రచారానికి ప్రాధాన్యత ఇస్తుంది తప్ప నిజంగా గ్రౌండ్‌మీద పేదలకు సంబంధించిన కార్యక్రమం అమలులో రేపు 2009 లో జరిగే ఎన్నికలలో ప్రజలు మీరు ఎంత ప్రచారం చేసుకున్నా నాకు ఏమి వచ్చింది, ఏమి జరిగింది అనే విషయం ప్రజలు తప్పకుండా స్పందిస్తారనే విషయాన్ని హెచ్చరించుతూ, ఇప్పటికైనా నేను చెప్పిన చేతివృత్తులకు సంబంధించి , బలహీనవర్గాలకు సంబంధించి మహిళా సంక్షేమానికి గానీ , పసిపిల్లల విషయం గానీ బడ్జెట్‌లో మార్పులు చేసుకుని, వారి సంక్షేమానికి కేటాయింపులు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

MADAM DEPUTY SPEAKER: Statement by the Hon'ble Chief Minister.

## వివరణ: – యస్‌సి, యస్‌టి, బిసి, మైనారిటీస్, మహిళలు, వికలాంగుల కార్పొరేషన్ల లబ్ధిదారుల కోసం ప్రతిపాదించిన మార్జిన్‌మనీ, రుణం మాఫీపై గౌరవ ముఖ్యమంత్రిగారి వివరణ

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అప్పటి భారత ప్రధానమంత్రి కీ .శే . ఇందిరాగాంధీగారు ప్రతిపాదించిన సంపూర్ణ పేదరిక నిర్మూలన కార్యక్రమానికి ( గరీబీ హటావో ) అనుగుణంగా, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, శారీరక వికలాంగులు, మహిళలు వంటి బలహీనవర్గాల అభివృద్ధి కోసం ఉద్దేశించి పలు కార్పొరేషన్లను ప్రభుత్వం ఏర్పాటుచేసింది . ఈ కార్పొరేషనుల ప్రధానవిధులు ఈ క్రిందివిధంగా వున్నాయి .

1 బలహీన వర్గాల ప్రజలకు అప్పులను ఇచ్చేందుకు బ్యాంకులను ప్రోత్సహించే విధంగా మార్జినుమనీ, సబ్సిడీని మంజూరుచేయడం .
2 బ్యాంకులనుండి రుణాలను అందజేయడం .
3 సంబంధిత జాతీయ కార్పొరేషన్ల నుండి రుణాలను మంజూరుచేయడం .
4 లబ్ధిదారుల సామర్థ్యం పెంపుదల .

రాష్ట్రంలో అనేక బలహీన వర్గాల కుటుంబాలకు వర్తింపజేస్తూ, వార్షిక కార్యాచరణ ప్రణాళికలు సంవత్సరం, సంవత్సరానికి పెరిగిపోతున్నాయి . అయితే, పథకం పెట్టుబడి వ్యయాలు తగినంతగా లేక తగ్గిపోవడం, లబ్ధిదారులు మొదటి తరం యజమానులు అయినందున అనేక పథకాల పూర్తి ప్రయోజనాలు వనగూరలేదు . తత్ఫలితంగా లబ్ధిదారులు బకాయిలతో మరింత ఆర్థికభారానికి గురయ్యారు .

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | ఎస్‌సి కార్పొరేషను | 17,80,842 | 692 .20 | 484 .62 | 1176 .82 |
| 2 | ట్రైకార్ | 13,36,379 | 99.53 | 45 .47 | 145 .00 |
| 3 | బిసి కార్పోరేషన్ | 10,28,974 | 224 .17 | 68 .57 | 292 .74 |
| 4 | మైనారిటీ కార్పొరేషన్ | 1,96,174 | 125 .83 | 49 .36 | 175 .19 |
| 5 | మహిళ కార్పొరేషన్ | 33,715 | 24 .75 | .... | 24 .75 |
| 6 | వికలాంగుల కార్పొరేషన్ | 8,598 | 2 .74 | 3 .22 | 5.96 |
| | మొత్తం | 43,84,682 | 1169 22 | 651 241820 46 | |

బలహీన వరాల సంక్షేమమే ఈ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం . అందుచేత, వారి అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్నాము . ఈ విధంగా బలహీన వర్గాల కార్పొరేషన్ల రుణ గ్రహీతలకు వెసులుబాటు కలిగించే ఉద్దేశ్యంతో, ప్రతీ రుణ గ్రహీతకు రు .1 00 లక్షకు మించని బకాయిలను మాఫీ చేయాలని నిర్ణయించడమయినది . తద్వారా రు . 1690 .60 కోట్ల మొత్తాన్ని తీసుకున్న 43,84,682 మంది రుణగ్రహీతలు లబ్ధిపొందుతున్నారు .

## 2008-09 ఆర్థిక సంవత్సరం నుండి పాటించబడే కొత్త సమగ్ర అభివృద్ధి నమూనా

ప్రతిపాదిత మాఫీ అంశం అనుకూల దృక్పథంలో భాగంగా వుంది. ఇందులో భారమైన రుణ చెల్లింపు బాధ్యత గల డీఫాల్టర్లకు ఊరటను కలిగించే చర్యలు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో మరి ఎక్కువమంది లబ్దిదారుల అవసరాలను తీర్చగలగడానికి సంబంధిత సంక్షేమ కార్పొరేషన్లను సన్నద్ధం చేయడానికి వీలవుతుంది.

1. 2008-09 ఆర్థిక సంవత్సరంలో రు.50 కోట్ల అదనపు కేటాయింపుతో సంక్షేమ కార్పొరేషన్లన్నీ సహాయమందించే స్థితిలో వుండేలా చేయడమవుతుంది. అయితే కార్పొరేషన్లు తమ సహాయాన్ని సబ్సిడీ రూపంలో మాత్రమే అందిస్తాయి. ఆ విధంగా ప్రస్తుతం సబ్సిడీ లబ్దిదారుని ఒక్కొక్కరికి సమకూరుస్తున్న రు.10000 లకు బదులు రు.30000 లకు మించకుండా యూనిట్ వ్యయంలో 50 శాతాన్ని సబ్సిడీగా ప్రతి లబ్దిదారునికి అందించడమవుతుంది. ప్రాజక్ట్ వ్యయంలో మిగిలిన మొత్తాన్ని వివిధ ఆర్థిక సంస్థల ద్వారా ఏర్పాటు చేయడమవుతుంది. ప్లానింగు, పరపతి లింకేజ్, పథకాలను అమలు పరచడం, చేయూతనిచ్చే కార్యక్రమాలు, పర్యవేక్షణ రుణాలను సకాలంలో వసూలు చేయడం వంటి వాటిపై బలహీనవర్గాల ఆర్థిక సహాయ కార్పొరేషన్లు దృష్టి సారిస్తాయి.

2. పావలా వడ్డీ పథకం విస్తరణ : పావలా వడ్డీ రుణాలను పొందడంలో సంబంధిత కార్పొరేషన్లు వడ్డీ రేట్ల సబ్సిడీని సమకూరుస్తాయి. ఈ చర్య వల్ల బ్యాంకులు మరింత బాధ్యతాయుతంగా రుణాలను మంజూరు చేయడమే కాకుండా, లబ్దిదారులు మరింత సులువుగా రుణాలను తిరిగి చెల్లించడానికి వీలవుతుంది.

3. పరిపాలనా ఖర్చులను భరించడం : ప్రస్తుతం కార్పొరేషన్లను రుణాల రికవరీ నుండి తమ జీతాలు ఇతర పరిపాలక ఖర్చులను భరిస్తున్నాయి. ప్రస్తుతం ప్రతిపాదించిన మాఫీ దృష్ట్యా, బడ్జెట్ కేటాయింపుల

ద్వారా ప్రభుత్వం ఈ కార్పొరేషన్ల పరిపాలన ఖర్చులను భరించాలని ప్రతిపాదించడమయింది. వచ్చే సంవత్సరంలో ఇందు మూలంగా రు.41.47 కోట్ల అదనపు భారం వుంటుందని అంచనా వేయడమయింది.

4. ఆర్థిక సహాయ పరిమితి : గతంలో కార్పొరేషన్లు ఒకేసారి ఎలాంటి గరిష్ట పరిమితి లేకుండా రుణాలను మంజూరు చేస్తూ వుండేవి. ఇది కొంతమంది ప్రయోజనదారులు అధికంగా మార్జిను పైకం రుణాలను డ్రా చేసుకునేందుకు దారితీసింది. మరింత న్యాయోచితంగా ప్రయోజనాలను విస్తరింప జేయాలనే దృష్టితో రు.10.00 లక్షల వరకు మాత్రమే యూనిట్లకు ఆర్థిక సహాయాన్ని పరిమితం చేయాలని ఇపుడు ప్రతిపాదించడమయింది. అయితే ప్రతి లబ్ధిదారుకు యూనిట్ ధరలో 50 శాతం లేదా రు.30,000 లు ఏది తక్కువైతే ఆ మొత్తానికి సబ్సిడీని పరిమితం చేయడం జరుగుతుంది. రు.10 లక్షల వ్యయానికి మించిన ప్రాజక్టులకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ ద్వారా ప్రత్యేకించబడిన ఏజన్సీలు సహాయాన్ని అందిస్తాయి.

5. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన అర్హమైన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పూచీకత్తు ఏర్పాటు : కేంద్ర ప్రభుత్వ పరపతి హామీ పథకాన్ని ఉపయోగించి బలహీన వర్గాలకు చెందిన అర్హమైన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన పూచీకత్తు ఏర్పాటు చేయడానికి ఏర్పాటు చేయబడును.

మ.12.50

శ్రీ నోముల నర్సింహయ్య: ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇంటర్‌ఫీయర్ అయితే ప్రయోజనం ఉంటుంది.

మేడం డెప్యూటీ స్పీకర్: మంత్రిగారు చెప్పిన తరువాత ఇస్తాను.

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్: సాంఘిక సంక్షేమ అభివృద్ధికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను..

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : ముందుగా ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద క్లారిఫికేషన్ ఇవ్వమనండి. అది పద్ధతి, సాంప్రదాయాలు లేకుండా ఇలా కూర్చోవడం ఏమిటి?

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్: ఈ సాంఘిక సంక్షేమ శాఖ డిమాండ్ మీద మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ డిమాండ్ మీద గౌ.వ సభ్యులు రంగారెడ్డి, స్వర్ణసుధాకర్, రవీంద్రకుమార్, శైలాజానాథ్, దేముడు, శ్రీమతి లాజరస్, అక్బర్, సుబ్బారాయుడు, కిషన్‌రెడ్డిగార్లు మొత్తం 11 మంది సభ్యులు అనేక విమర్శలతోబాటు కొంత మంది సభ్యులు ప్రశంసలు సలహాలు, సూచనలు ఇచ్చినందుకు నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: కీలకమైన స్టేట్‌మెంట్ ఇచ్చారు. క్లారిఫికేషన్ ఇవ్వాలి.

( అంతరాయం )

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా, నాకు ఈ డిమాండ్ మీద మాట్లాడడానికి అవకాశం ఇస్తామన్నారు.

మేడం డెప్యూటీ స్పీకర్ః చాలా డిమాండ్స్ ఉన్నాయి. ఏ డిమాండ్ మీద మీరు మాట్లాడతారు?

( అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, మన రూల్స్ చాలా క్లియర్‌గా ఉన్నాయి. ట్రెడీషన్స్ చాలా క్లియర్‌గా ఉన్నాయి.

మేడం డెప్యూటీ స్పీకర్ః రూల్స్ పాటించే వాతవరణం కనబడుతోందా? నేను నాలుగుసార్లు ఈ సభలో ఉన్నాను. రూల్స్ పాటించడం లేదు.

( అంతరాయం )

మీరు బిఏసిలో మాట్లాడుకోండి. సభ్యులు అడిగే విధానం మారవచ్చు.

శ్రీ వై. రామకృష్ణుడుః స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్‌కి సమయం ఇవ్వాలి. ఆ డిమాండ్స్‌ని, దీనిని మిక్స్‌అప్ చేయరాదు. డిమాండ్స్ వేరు. స్టేట్‌మెంట్ వేరు. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత తప్పకుండా క్లారిఫికేషన్‌కి సమయం ఇవ్వాలి. కనీసం ఫ్లోర్ లీడర్స్‌కి అయినా క్లారిఫికేషన్ అడగడానికి సమయం ఇవ్వాలి.

Sri N. Kiran Kumar Reddy: As per Rule 338 – Statement made by a Minister – Statement may be made by the Minister on the matter of the public interest with the consent of the Speaker. But, no question shall be asked when the Statement is made. As per Rules, after statement, there is no clarification. Rules are quoted.

ఇక్కడ కూడా సాంఘిక సంక్షేమానికి సంబంధించిన విషయాలే. అన్ని డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించి రాయితీలు ప్రకటించారు. మంత్రిగారు చెబుతారు. వారు చెప్పిన తరువాత ఖచ్చితంగా ఈ స్టేట్‌మెంట్ మీద అడగమనండి. క్లారిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది. ఒక్క డిమాండ్ అయినా పూర్తి చేయవలసిన అవసరం ఖచ్చితంగా ఉంది. కన్టెస్టెడ్ ఇష్యూ కాబట్టి మంత్రిగారు మాట్లాడిన తరువాత ఈ అంశం మీద ముఖ్యమంత్రిగారు క్లారిఫికేషన్ ఇస్తారని తెలియచేస్తున్నాను. రూల్స్ ప్రకారంగా, స్టేట్‌మెంట్ తరువాత అవకాశం ఉండదు. వారు రూల్స్ అన్నారు కాబట్టి చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ వై. రామకృష్ణుడుః అన్నీ అయిన తరువాత క్లారిఫికేషన్ అడగండి, ఇస్తామనేది సందర్భం కాదు. మేము క్వశ్చన్ అడగడం లేదు. క్లారిఫికేషన్ అడిగే సాంప్రదాయం ఉంది. కౌల్ అండ్ షక్దర్‌లో క్లియర్‌గా ఉంది. స్టేట్‌మెంట్ అయిన తరువాత క్లారిఫికేషన్‌కి అవకాశం ఉంది. క్వశ్చన్ అడగడం వేరు. క్లారిఫికేషన్ అడగడం వేరు. వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ని క్లారిఫై చేయమనండి. వారు చాలా ఘనంగా చేసినట్లు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ ఘనకార్యాలు మేము కూడా చెప్పాలికదా? ప్రజలూ తెలుసుకోవాలి. డిమాండ్స్ మీద క్లారిఫికేషన్ వేరే ఉంటాయి. స్టేట్‌మెంట్ మీద క్లారిఫికేషన్ వేరే ఉంటుంది. స్టేట్‌మెంట్ తరువాత సమయం క్లారిఫికేషన్‌కి ఉంటుంది. ఆ సాంప్రదాయం ఉంది.

( అంతరాయం )

ఏ సాంప్రదాయం, రూల్స్ అవసరం లేదు, మీ ఇష్టం వచ్చినట్లు అంటే ఎలా?

మేడం డెప్యూటీ స్పీకర్ః రూల్స్ సమగ్రంగా పాటించడానికిగాను సభ్యులందరూ సహకరించవలసిందిగా కోరుతున్నాను. మీరు రూల్స్ చెప్పారు. రెండూ కలిపి ఒకేసారి అడగండి.

( అంతరాయం )

మ.1.00

## 2008-09 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై పన్నెండవరోజు ఓటింగు(కొనసాగింపు)

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ః ఇటీవల కాలంలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు సాంఘిక సంక్షేమ శాఖ పని తీరు మీద ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచడం, అదే విధంగా ప్రజాహిత కార్యక్రమాలు జరగడం మనం చూస్తున్నాము.

( అంతరాయం )

మేడం డెప్యూటీ స్పీకర్ః రూల్ అవసరం లేదని ఎవరూ చెప్పలేదు.

శ్రీ నోముల నర్సింహయ్యః దీనిలో స్పష్టత లేదు.

( అంతరాయం )

మేడం డెప్యూటీ స్పీకర్ః రూల్ 338 అన్నారు. చదివి వినిపించారు.

శ్రీ నోముల నర్సింహయ్యః స్టేట్మెంట్‌లో కొంచెం అస్పష్టత ఉంది

మేడం డెప్యూటీ స్పీకర్ః 338 రూల్ కాదా?

శ్రీ నోముల నర్సింహయ్యః ఇక్కడ వారు కూర్చున్నప్పుడు ఏమి మాట్లాడారు? తమరు ఇక్కడ ఉన్నప్పుడు ఏమి మాట్లాడారు? ఆ సాంప్రదాయం లేదా?

మేడం డెప్యూటీ స్పీకర్ః రూల్ చెప్పారుకదా. రూల్ చెప్పిన తరువాత సంబంధం అంటే? రూల్ అనే మాట ఎత్తింది మీరేకదా.

శ్రీ నోముల నర్సింహయ్యః మీ పద్ధతి మీరు చేస్తారంటే మేము ప్రొటెస్ట్ చేస్తాము. మాకు అవకాశం ఇవ్వండి.

( అంతరాయం )

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ః అధ్యక్షా, ఈ మధ్యకాలంలో అన్ని రాజకీయ పార్టీలు ఈ సాంఘిక సంక్షేమ శాఖ మీద ఒక ప్రత్యేకమైన దృష్టి కనపరచడం ప్రజలకు విశ్లేషణ, ప్రశ్నించే తీరు పెరగడం వల్ల నిజంగా సాంఘిక

సంక్షేమ శాఖ పని తీరును మెరుగుపరచడానికి సహకరించదగినది. ఇది చాలా సంతోషకరమైనదని వ్యక్తం చేస్తున్నాను.

( అంతరాయం )

రాష్ట్రంలో 123.9 లక్షల మంది షెడ్యూలు కులాల వారున్నారు.

( అంతరాయం )

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల): అధ్యక్షా, తమరు చాలా ఉదారంగా సమస్యలను, చర్చలను తీసుకురావడానికి ఫ్లెక్సిబుల్‌గా ఉన్నందుకు సంతోషం. ఏది ఏమయినప్పటికీ గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ చేశారు. మొత్తం రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీనవర్గాలకు సంబంధించి అనేక సందర్భాలలో అనేక కార్పొరేషన్స్ నుండి తీసుకొని చెల్లించకుండా ఉన్న రుణాలకు సంబంధించిన ప్రకటన చేశారు. దాని మీద మన సాంఘిక సంక్షేమానికి సంబంధించి, ఇతర సంక్షేమాలకు సంబంధించిన అంశాలతో అలాగే ముడిపడడానికి వీలు లేదు. స్పష్టమైన పాలసీ ప్రకటన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా ఒక పాలసీనీ ప్రకటించింది. ఆ పాలసీని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం తీసుకునే చర్యల విషయం. క్లారిఫికేషన్‌లో అవకాశం లేదు కాబట్టి పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తుతున్నాను. ఇది చాలా రెగ్యులర్‌గా ఉందని గమనించి గుర్తించి రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు రు.1,690 కోట్ల గురించి చెప్పారు. అది సామాన్య మొత్తం కాదు . 43,84,682 మంది వారు తీసుకున్న రుణాలు మాఫీ చేయడం, ఆ విధంగా పాలసీ ప్రకటన చేశారు. దాని గురించి అభ్యంతరం లేదు. గౌరవ ముఖ్యమంత్రి తీసుకున్నది సంతోషమే. పాయింట్ ఆఫ్ ఆర్డర్ ద్వారా తమ దృష్టికి తెచ్చేదేమంటే, ముఖ్యంగా ఈ మొత్తాన్ని వారు బడ్జట్‌లో పొందుపరచలేదు. సాంఘిక సంక్షేమ శాఖ బడ్జట్‌లో ఈ మొత్తం ఇందు నిమిత్తం ఈ కార్యక్రమం కోసం మేము ఖర్చు పెట్టబోతున్నామని వారు సమర్పించిన బడ్జట్‌లో ఎక్కడ ఉంది? నా దృష్టిలో అది లేదు. దానిని బడ్జట్‌లో అడ్జస్ట్‌మెంట్‌గా చూపలేదు. చర్చలో పాల్గొన్న మేము ఎక్కడ వెతుక్కోవాలి? ఏ విధంగా అయినా ఖర్చును పొందుపరచారాఅనేది నా పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇక రెండవది, ముఖ్యమంత్రిగారు ఈ రైటాఫ్ గురించి అన్నారు. బాకీలుపడిన సామాన్య ప్రజలు బడుగు,బలహీనవర్గాలు అన్ని కార్యక్రమాల్లో ఉన్న ప్రజలంతా ఏ కారణం వల్ల పేదరికాని గురయినారు. ఎందుకు రుణాలు తీసుకొని అప్పులు చెల్లించలేకపోతున్నారు. వారిలో ఏ సృజనాత్మకమైన ఈ ఉత్పత్తిని పెంచి స్వావలంభనగా తయారుచేసి అవసరమయితే పొదుపు చేసుకుని బ్యాంకులో బ్యాలెన్స్ చేసుకుని అప్పులు తీసుకునే శక్తి హీనులుగా తయారుకావడానికి పరిస్థితులు ఏమిటి?

**మ. 1.10**

వాటిని తొలగించటానికి వీరు ఎన్నో వేల కోట్లు ఈ ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర కార్పోరేషన్ల ద్వారా కేటాయించి వారికి ఖర్చు చేస్తున్నారు. అది కూడా వారు తమ సంపద పెంచుకొని ఆర్థిక స్వావలంబన సంపాదించుకోవటానికి అవసరమైన శక్తినిసంపాదించుకునే దానికి బదులుగా వారు తీసుకున్న అప్పులు చెల్లించటానికి వారిని తయారు చేసేదానిపైన శ్రద్ధ కల్పించేబదులు బడ్జెట్‌లో మీ పాలసీ ద్వారా వారి అప్పుల్ని రద్దు చేయటానికి చర్య తీసుకోవటం మంచిదే అయినప్పటికిన్నీ అది మంచి పాలసీ మాత్రం కాదు. నిజమైన పాలసీ కూడా కాదు. పేదరికాన్నిశాశ్వతంగా తొలగించే పాలసీ కాదు. ఏదియేమైనప్పటికిన్నీ నా పాయింటాఫ్ ఆర్డర్ ద్వారా నేనడిగిన వాటికి సమగ్రమైన సమాధానం ఇప్పించాలని నేను కోరుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః రద్దు చేసే ప్రతిపాదన వద్దంటున్నారు రాజేశ్వర రావు గారు...... ఒకవేళ దీన్ని మటుకే వద్దంటారా లేక కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన దాదాపు రు. 60 వేల కోట్ల విలువైన రైతుల బకాయిలు కూడా వద్దంటారా? ఆ రు. 60 వేల కోట్ల రైతుల బకాయిలు కూడా వద్దందామా? వద్దని మనం ప్రపోజల్ పంపిద్దామా?

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ముఖ్య మంత్రి గారు మాట్లాడుతూ కేంద్రం రైతాంగం యొక్క రు. 60 వేల కోట్ల రుణాలు రైటాఫ్ చేసిందని, అట్లాగే రాష్ట్రం కూడాబడుగు బలహీన వర్గాలకు సంబంధించిన వాటిని కొంతైనా రైటాఫ్ చేస్తున్నదని చెప్పారు. దానిని వద్దనడం కాదు. అసలు మీకున్న చిత్తశుద్ధి గురించి అడుగుతున్నాము. ఎంచేతంటే చిత్తశుద్ధి వున్నట్లయితే దాని కోసం బడ్జెట్‌లో ప్రావిజన్‌వుండాలి. అలా పెట్టకుండా ఆ తరువాత సప్లిమెంటరీ పద్దుల క్రింద కూడా పెట్టొచ్చంటున్నారు. సప్లిమెంటరీ పద్దుల క్రింద పెట్టాలంటే వున్న బడ్జెట్‌లో కోత పెట్టి చేస్తారు. మీరు చేస్తామంటే మేం వద్దనడం లేదు. ఆ రోజు తెలుగుదేశం ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రైతుల కరెంటు బకాయిలు కూడా ఆ విధంగా రద్దు చేసింది. మీరు ప్రకటనలకే పరిమితమవుతున్నారు తప్ప మీకు ఏవిధమైన చిత్తుశుద్ధి లేదని నేను చెప్పదలచుకున్నాను. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం రు. 60 వేల కోట్లు రద్దు చేసినా అది కేవలం ఏడు శాతం మంది రైతులకు కూడా వర్తించటం లేదు. ఇప్పుడు కూడా మీరు చేసిన ప్రకటనకు సంబంధించి బడ్జెట్ ప్రావిజన్ చెయ్యలేదన్న అనుమానంతో మేము మీచిత్తశుద్ధిని శంకించాల్సి వస్తున్నది. మీరిచ్చిన స్టేట్‌మెంట్‌లో క్లారిటీ లేనందువల్ల మేం క్లారిఫికేషన్స్ అడుగుతున్నాము. అందుచేత దానిపై క్లారిఫికేషన్స్‌కు మీరు టైం ఇచ్చినట్లయితే మీ యొక్క చిత్తశుద్ధి తెలుస్తుంది. ఆ రోజున దేవీలాల్‌గారు ఉప ప్రధానిగా వున్నప్పుడు రు. 10 వేల లోపున్న రైతుల రుణాలను మాఫీ చేశారు స్వర్గీయ ఎన్‌టిరామారావు గారు నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా వున్నప్పుడు. అందుచేత ఈ రోజు మీరు చేసిన ప్రకటనలో చిత్తశుద్ధి లేదనేది మా ఆలోచన, మా ఆరోపణ. Please see Kaul and Shekdher at last paragraph on page 408. "As a rule no questions are permitted after a statement is made by the Minister because there is no formal motion before the House on which debate may take place. For some time a practice developed that the Speakaer in exceptional cases allowed a few clarifications in respect of the statement if it related to an important matter." ఇక్కడ మేమనేది మీరేదో ఇన్ని వందల కోట్ల రూపాయలు మాఫీ చేస్తున్నామంటున్నారు. ఇది పబ్లిక్ ఇంపార్టెన్స్ అవునా కాదా? మీరిచ్చిన స్టేట్‌మెంటును మేం క్వశ్చన్ చేయటం లేదు. దానిపై మేం క్లారిఫికేషన్స్ అడుగుతామంటే మీకు అభ్యంతరమేమిటి? మేం అడిగే క్లారిఫికేషన్స్‌కు సమాధానం చెప్పటానికి ఎందుకు మీకు భయం? అందుచేత మీకు నిజంగా చిత్తశుద్ధి, ధైర్యం వుంటే క్లారిఫికేషన్స్ ఇవ్వండి. మేం క్లారిఫికేషన్స్ అడుగుతామంటే మీరెందుకు పారిపోతారు? గతంలో అలాంటి ప్రెడిషన్స్ ఈ సభలో క్లియర్‌గావున్నాయి. కావాలంటేగాదె వెంకటరెడ్డి గారిని, నర్సింహయ్య గారిని, అప్పుడు ప్రతిపక్షనాయకులుగా వున్న ముఖ్యమంత్రి గారిని, రోశయ్య గారిని అడగండి. ఇంకా చాలామంది కాంగ్రెస్‌సభ్యులకు కూడా తెలుసు ఆ సాంప్రదాయం ఇక్కడ వున్నట్లు. ఒక స్టేట్‌మెంట్ సభలో ఇచ్చి దానిపై క్లారిఫికేషన్స్‌కు అవకాశమివ్వకుండా ఎందుకు పారిపోతున్నది ఈ ప్రభుత్వం?

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, జనరల్‌గా ముఖ్యమంత్రిగారు ఒక మంచి స్టేట్‌మెంట్ చేస్తే అందరూ సంతోషంగా ఆహ్వానిస్తారనుకున్నాం. సరే, అలా కాకుండా పెద్దలు రాజేశ్వర రావు గారు ఒక సలహా చెప్పారు. అలా చేయటం మంచిదేకాని ఇలా రైటాఫ్ చేస్తూ పోవటం తప్పు అనే మాట చెప్పారు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

వారు అన్న మాట చెబుతున్నాను. వారు చెప్పిన మాట చెబుతుంటే ఆయన అనలేదని మీరంటే ఎట్లా అయ్యా! అందరూ విన్నారు. రాజేశ్వర రావు గారినే చెప్పమనండి..... రికార్డు చూడమనండి....... ( మీ బుర్ర పెద్దది........మీరు ట్విస్ట్ చేస్తున్నారంటూ శ్రీ కరణం బలరామకృష్ణ మూర్తి గారి నుండి అభ్యంతరం ) నాబుర్ర పెద్దది సరే....... నీ తెలివితేటలు అంతకంటే పెద్దవి..... బలరాం, ఇక్కడ చర్చ అది కాదయ్యా......

అధ్యక్షా, ఒక మంచి స్టేట్‌మెంట్‌చేసినప్పుడు........

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావు: అధ్యక్షా, వారు నా పేరు తీసుకున్నారు..... కాబట్టి దానిపై నాకు సమాధానం చెప్పటానికి అవకాశమివ్వండి........

శ్రీ కె.రోశయ్య: అయితే అధ్యక్షా, సారీ...... వారి పేరు వెనక్కు తీసుకుంటున్నాను...... ఒకానొక పెద్దవారు మాట్లాడుతూ ఒక మాటన్నారు..... రైటాఫ్ చేసే పద్ధతి మంచిది కాదు...... కాని ముఖ్యమంత్రి గారు చేసిన ప్రకటన బాగానే వుంది. పేదవారికి సాయం జరిగితే మంచిదే అని చెప్పారు. ఏదియేమైనా ఇది బడ్జెట్‌లో లేదు కదా బడ్జెట్‌లో మీరు ప్రొవిజన్ పెట్టలేదు కాబట్టి మీ చిత్తశుద్ధిని శంకించాల్సివస్తుందని టెక్నికల్‌గా కొన్ని పాయింట్స్ రెయిజ్ చేశారు. మొదట్నుంచీ కుశంకతోప్రారంభించే వారికి ప్రొద్దున లేచినప్పట్నుంచి రాత్రి పడుకోబోయే వరకు కుశంక వుంటుంది. వాళ్లకు కుశంక తప్పసవ్యంగా ఆలోచన రాదు. మేం ఫ్రీ పవర్ ఇస్తామని చెప్పినప్పుడు కూడా ఎట్లా ఇస్తారని ఇలాగే అన్నారు. మేం అన్న విధంగా గత నాలుగేళ్లుగా ఇస్తూనే వున్నాం. రు. 1287 కోట్ల మేరకున్న రైతుల విద్యుత్ బకాయిలను రద్దు చేస్తామని చెప్పాం. దానికి బడ్జెట్ ప్రొవిజన్ పెట్టలేదే? అయినా చేశామా లేదా?

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

సవ్యమైన నాలుకతోనే ననేను మాట్లాడుతున్నా ను.......... రైతులకు ఉచిత విద్యుత్ ఏడు గంటలు మాత్రమే ఇస్తామని చెప్పాం కాబట్టే ఏడు గంటల పాటు ఉచిత విద్యుత్ ఇచ్చాం. మీరేమో డబ్బులు తీసుకొని ఏడు గంటల పాటు ఇచ్చారు. అది కూడా రెండు, మూడు విడతలుగా ఇచ్చారు. మేం వాగ్దానం చేసినట్లు ఏడు గంటల పాటు ఫ్రీ కరెంట్ ఇచ్చాం. కొన్ని చోట్ల అది రెండు విడతలుగా కావచ్చు. ఈనాడు 43 లక్షల మంది పేదప్రజలకు సాయం చేసేకార్యక్రమం చేస్తామంటుంటే రామకృష్ణుడు గారుటెక్నికల్‌గా మాట్లాడుతున్నారు . రామకృష్ణుడు గారు స్పీకర్‌గా చేశారు. బాగా విద్యావంతులు, న్యాయవాదిగా పని చేశారు. ఫైనాన్స్ మినిస్టర్‌గా కూడా చేశారు. దానికి బడ్జెట్‌లో ప్రొవిజన్ అక్కర్లేదు. ఎందుకంటే క్యాష్ ఔట్‌ఫ్లో వుండదు కాబట్టి. గతంలో రు.1287 కోట్ల మేరకు రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చెసిన తరహాలోనే దీనిని కూడా రద్దు చేశాము.

ఇక గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు రద్దు చేసిన రు. 60 వేల కోట్ల రుణాలకు సంబంధించి ఏడు శాతం మందికి కూడా ప్రయోజనం కలగదని వారన్నారు వారే మూడు శాతం మంది రైతులకు కూడా ప్రయోజనక కలగదని ఒకచోట అన్నారు. ఇంకోచోట ఐదు శాతం మందికి కూడా ప్రయోజనం కలగదని వారి పార్టీ వాళ్లే అన్నారు. 3,4,5,6,7 అది ఎంత శాతం మందికైనా ఎంతో కొంత మందికి సాయం అందితేచాలు. దానిపై ఇంకా ఎక్కువ మందికి లబ్ది చేకూరేందుకు మీరు మేమూ అందరం ప్రయత్నం చేద్దాం. ఇలాంటి రుణాల రద్దు వల్ల రుణాలు సక్రమంగా సకాలంలో చెల్లించని వారికి ప్రయోజనం కలుగుతుంది కాని చట్ట ప్రకారం, చట్ట విహితంగా జెన్యూన్‌గా టైంలీగా రుణాలు పే చేసే వారికి వారు సకాలంలో రుణాలు చెల్లించినందుకు ఏ ప్రయోజనం కలుగుతుందని కొంతమంది రైతులు అనే మాట కూడా వుంది. అలాంటి వారికి ఎలాంటిసాయం

చేయాలనే దానిపై ప్రభుత్వం ఆలోచిస్తుంది. అందువల్ల దీనిపైన పెద్దగా చర్చ అవసరం లేదు. ఇప్పటికే సమయం మధ్యాహ్నం ఒకటిన్నర కావస్తున్నది కాబట్టి దీనిపై మీరు ఏవైనా సలహాలూ, సూచనలు ఇవ్వదలచుకుంటే సంబంధిత మంత్రి గారి బడ్జెట్ పద్దుల ఆమోదం సందర్భంగా ఇవ్వవచ్చని సూచిస్తున్నాను.
మ. 1.20

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఎప్పుడు అవకాశం దొరికినా కూడా, వాళ్లు అధికారంలో ఉన్నంత వరకూ రైతాంగానికి తొమ్మిది గంటలు కరెంట్ ఇచ్చాం, అప్పుడప్పుడు 12 గంటలు కూడా ఇచ్చా మంటారు. నేను ఇంతకు ముందు ఇదే హౌస్‌లో అడిగాను. 2003 జనవరి నెల నుంచి మీరు రైతాంగానికి ఇచ్చిన కరెంటు, డబ్బులు తీసుకుని ఏడు గంటలు మటుకే ఇచ్చారు. ఆ ఏడు గంటలు కూడా రెండు విడత లుగా ఇచ్చారు. ఇది అవునా కాదా అని చెప్పడానికి, రుజువు చేయడానికి ఏదైనా ఎంక్వైరీ వేయించడానికైనా ప్రభుత్వం సిద్ధంగా వుంది, మీరు సిద్ధంగా వున్నారా?

రైతులకు సంబంధించి కేంద్రప్రభుత్వం రద్దు చేసిన రుణాలు కేవలం మూడు, నాలుగు శాతం రైతు లకు మాత్రమే వర్తిస్తాయని చంద్రబాబుగారు అన్నట్లు ఎక్కడో పేపర్లో చూశాను. ఇప్పుడేమో యనమల రామ కృష్ణుడుగారు – ఏడు శాతం మంది రైతులకు మాత్రమే వర్తిస్తాయని అంటున్నారు. ఏడు శాతం కాదు, మూడు శాతం కాదు, మాదగ్గర వున్న ప్రాథమిక లెక్కల ప్రకారం మన రాష్ట్రానికి సంబంధించి దాదాపు 60 శాతం చిన్న, సన్నకారు రైతులకు వర్తిస్తాయి. లెక్కలు కరెక్టుగా క్వాంటిఫై చేయాలంటే 55 లక్షల నుంచి 60 లక్షల మంది రైతులకు వర్తిస్తాయి. మేము కరెక్టుగా లెక్కలు చెబుతాం, ఎందుకు తొందరపడతారు? మీ మాదిరి రెండు శాతం, మూడు శాతమని లెక్కలు లేకుండా చెప్పడం బాగుండదు.

బడ్జెటులో ప్రొవిజను లేకుండా రూ. 1690 కోట్లు ఏవిధంగా మాఫీ చేస్తారని అంటున్నారు. ఈ రద్దు చేసిన వాటిలో గవర్నమెంటుకు వెనక్కి కట్టవలసింది చాలా తక్కువగా వుంటుంది. ఒక్క కేంద్ర ప్రభుత్వ కార్పొరేషన్ల నుంచి తీసుకున్న వాటికే వెనక్కి కట్టవలసి వుంటుంది. గవర్నమెంటుకు రావలసిన బకాయిలు రద్దు చేస్తాం , గవర్నమెంటు దగ్గర మార్జిన్ మనీ క్రింద పేద వారు తీసుకున్న అప్పును రద్దు చేస్తున్నాం . గవ ర్నమెంట్ అవుట్ ఫ్లో ఎక్కువగా వుండదు, రూ. 1690 కోట్ల అవుట్ ఫ్లో వుండదు. మీరు ఇంతకు ముందె న్నడూ ఇటువంటి ఆలోచన చేసి వుండరు కదా? మీరు అధికారంలో వున్న తొమ్మిది సంవత్సరాలలో ఇటు వంటి ఆలోచన చేసి ఉండరు కాబట్టి మీకు మేము చేసిన ఈ ఆలోచన తెలియదు.

రోశయ్యగారు ఇంతకు ముందే చెప్పారు. రూ. 1280 కోట్ల విద్యుత్ బకాయిలు రద్దు చేస్తున్నామని చెప్పి రద్దు చేశామా లేదా? చెప్పండి సార్. కుప్పం అసెంబ్లీ సెగ్మెంటులో 23643 సర్వీసులకు సంబంధించి 19.30 కోట్ల విద్యుత్ బకాయిలు రద్దు చేశాం . రూ. 17.07 కోట్ల subsidy given upto 01/2008. మా చిత్తశుద్ధి గురించి కూడా మాట్లాడారు అధ్యక్షా . మీరు బడ్జెటులో పెట్టకుండా రూ. 1690 కోట్లు రద్దు చేస్తా మంటున్నారు, మీకు చిత్తశుద్ధి ఎక్కడ వుందని అంటున్నారు. మేము అధికారంలోకి వచ్చి ఇప్పటికి నాలుగు సంవత్సరాలైంది. మాకు చిత్తశుద్ధి వుందో లేదో ప్రజలందరికీ తెలుసు . చెప్పిన ఏ ఒక్క వాగ్దానాన్నైనా నిలబె ట్టుకోలేకపోయామా? ఇంతకు ముందు చెప్పనివి కూడా చేస్తున్నాం, ఉదాహరణకు రెండు రూపాయలకు కిలో బియ్యం . రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని మేము ఎన్నికలలో చెప్పలేదే . చెప్పకుండా నే చేస్తు న్నామా లేదా? మీరేమో రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ

రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని రద్దు చేసింది మీరే, అవునా కాదా? మేము రూ. 1690 కోట్ల బకాయిలను రద్దు చేస్తామని ఎన్నికలపుడు అనలేదే ! మేము అనకపోయినా ఇప్పుడు రద్దు చేస్తున్నాం . Because, we are a compassionate government. చాలా compassionate గా ఆలోచన చేస్తాం . ప్రతిచోటా పేద, బలహీన, బడుగు వర్గాలవారికి ఎక్కడ, ఎప్పుడు ఏవిధమైన చిన్న ఇబ్బంది ఉన్నా, ఆ ఇబ్బందులను తీర్చడానికి ప్రయత్నాలు చేయాలనే ఒక చిత్తశుద్ధి మాకుంది. డబ్బు ఉన్నా లేకపోయినా అప్పు చేసైనా సరే, ఏదో ఒక విధంగా వారికి సంబంధించిన ఇబ్బందులను అధిగమించాలనే ప్రయత్నం మేము చేస్తాం .

ఒక్కటి కాదు అధ్యక్షా . ఆరోగ్య శ్రీ లాంటి పథకాన్ని పెడతామని మేము ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పామా? చెప్పలేదే . ఈరోజు ఒక లక్ష, రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు కాగల గుండె ఆపరేషన్లు .......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

ఎందుకు అంతగా తట్టుకోలేకపోతున్నారు? మీరైతే మా చిత్తశుద్ధి గురించి మాట్లాడవచ్చా? మాకు చిత్తశుద్ధి వుందని చెప్పుకోవడానికి, రుజువు చేసుకోవడానికి మేము మాట్లాడితే తప్పు వచ్చిందా? మీ ప్రక్కన వున్న ఆయనను అడగండి, మా చిత్తశుద్ధి గురించి క్వశ్చన్ చేశారో లేదో . ఆ చిత్తశుద్ధి వుందని రుజువు చేసుకోవడానికే మేము మాట్లాడుతున్నాం . మీరేమో ఇష్టమొచ్చినట్లు దాడి చేసి వెళ్లిపోతారు, కనీసం మీరు చేసిన దాడికి మేము జవాబు చెప్పనీయకుండా చేస్తారా? ఇదెక్కడి న్యాయం సార్? ఇది చాలా తప్పు సార్ ! ఆరోగ్య శ్రీ పథకాన్ని మేము ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టలేదు కదా . 2007-08 సంవత్సరానికి సంబంధించిన బడ్జెటులో ప్రొవిజను లేకుండానే దాదాపుగా రూ. 100 కోట్లు ఖర్చు పెట్టినట్లు నాకు గుర్తు. 2007-08 బడ్జెటులో నాకు తెలిసినంత వరకు ఆరోగ్య శ్రీ కి నిధులు ప్రొవైడ్ చేయలేదు, ఒకవేళ ప్రొవైడ్ చేసినా చాలా తక్కువ చేసి వుంటాం . వచ్చే సంవత్సరం ఆరోగ్య శ్రీ కి ఎంత అవుతుందనే విషయం కరెక్టుగా చెప్పలేకపోయినా, రూ. 400, 500, 600 కోట్లు గానీ, ఎక్కువైందని చెప్పి, ఒకవేళ బడ్జెటులో తక్కువగా వుంటే, ప్రొవైడ్ చేయకుండా వుంటామా? దాన్నే అంటారు సప్లిమెంటరీ బడ్జెటని. ఆ సప్లిమెంటరీ బడ్జెటులో కావలసిన విధంగా ఇబ్బంది లేకుండా మేము చేయగలుగుతాం అధ్యక్షా . మొన్న మాపార్టీ అధ్యక్షురాలు, యుపిఏ ఛైర్‌పర్సన్ కూడా చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరపున మేము ఎన్నికల కంటె ముందు చెప్పిన ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకున్నాం, లేదా నిలబెట్టుకునే కార్యక్రమంలో ప్రయత్నం చేస్తున్నాం .

మ. 1.30

లేదా నెలబెట్టుకునే ప్రయత్నం చ్తోము. చెప్పిన వాగ్ధానాలపై మాట నిలబెట్టుకొని కార్యక్రమాలు చేస్తున్నాము. ఇంతకు ముందున్న ప్రభుత్వాలు చెయ్యలేదు. వాళ్లు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా హెలికాప్టర్‌లో బండలు తీసుకొని వెళ్లి అక్కడ ఒకటీ, ఇక్కడ ఒకటీ వేసేవారు. ఒక్క ప్రాజెక్ట్ కట్టిన పాపాన పోయారా? గాలేరు నగరి, హంద్రీ నీవ సుజల స్రవంతికి పునాది రాళ్లు వేశారా లేదా? అనంతపురం జిల్లాలో మూడు సార్లు పునాది రాళ్లు వేశారా లేదా? ఎన్నికలు వచ్చినప్పుడల్లా పునాది రాళ్లు వేస్తారు. మీకు గుర్తు ఉండే ఉంటుంది. వాళ్లు పునాది రాళ్లు వేసినప్పుడల్లా, మనందరం కూడా వెళ్లి చెట్లు నాటాము. వీళ్లు ఒక్క పనీ చెయ్యలేదని ప్రజల దృష్టికి తీసుకెళ్లిన మేము ఏ విధంగా పొరపాట్లు చేస్తాము. వాళ్లు చెప్పిన వాగ్ధానాలను చెయ్యలేదని, అవి ఎక్స్‌పోజ్ చెయ్యడానికి చెట్లు నాటి, ప్రజలలోకి తీసుకెళ్లిన మేము చేసిన వాగ్ధానాలను నెరవేర్చకుండా ఉంటామా? చెప్పిన వాగ్ధానాలు నెరవేర్చకపోతే మాకు గుండె దడదడలాడుతుంది, భయం

వేస్తుంది. ప్రజలకు చెప్పిన వాగ్ధానాలను అమలుపరచకపోతే మాకు పుట్టగతులు ఉండవని మేము అనుకుంటాము.

అధ్యక్షా, మా పార్టీ అధ్యక్షురాలైన సోనియా గాంధి గారు అంటుంటారు. మీరు, ఎప్పుడైనా ప్రజలకిచ్చిన వాగ్ధానాలను నిలబెట్టుకోకపోతే, తప్పు చేసిన వారవుతారని వారు ఎప్పుడూ అంటారు. ఆలోచించకుండా మాట ఇవ్వొద్దు, ప్రజలకు మాట ఇస్తే మాత్రం నూటికి నూరు పాళ్లు ఆ మాటను నిలబెట్టండని సోనియా గాంధి గారు అంటుంటారు. అటువంటి వాటి దగ్గర వెనుకాడేది లేదు.

అధ్యక్షా, మా చిత్తశుద్ధి గురించి యనమల రామకృష్ణుడు గారు మాట్లాడడం ఏ మాత్రం సవ్యంగా లేదు. ఈ నాలుగు సంవత్సరాలలో మేము చిత్తశుద్ధితో, చేసిన ప్రతి వాగ్ధానాన్ని నిలబెట్టుకున్నాము. నిలబెట్టుకునే ప్రక్రియ కొనసాగుతుంది. ప్రజలకు సంబంధించి ఎక్కడ ఏ విధమైన ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందిస్తున్నాము. ఆ ఇబ్బందులను తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇంతకు ముందున్న ప్రభుత్వానికి, మా ప్రభుత్వానికి తేడా చూడమని కోరుతున్నాము. 1994 వ సంవత్సరంలో వీళ్లు అధికారంలోకి వచ్చారు. అప్పుడు వీళ్లు మూడు ప్రధానమైన వాగ్ధానాలు చేశారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, సంపూర్ణ మద్యపాన నిషేధం, యాభై రూపాయలకు కరెంట్ అని మూడు వాగ్ధానాలను వీళ్లు చేశారు. 1994 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తొమ్మిది మాసాలకు, వాగ్ధానాలు చేసిన రామరావు గారు పదవీచితుడు అయిపోయాడు. ఆయన్ను మిగిలిన వారు పదవీచితుడ్ని చేశారు. ఆయన్ని తోసి వేశారు. ఆయన్ను తోసి వేశారు అనడం బాగానే ఉంది. అంతకంటే ఎక్కువ వద్దులే! అంతకంటే పరుషమైన పదజాలన్ని మేము వాడదలచుకోలేదు. ఆయన్ని తోసేసి వీళ్లు అధికారంలోకి వచ్చారు. అప్పుడు ఏమన్నారు వీళ్లు? రామారావు గారు మూడు ఆకులు చదివితే మేము ఆరు ఆకులు చదివాము, ఆయన సంపూర్ణ మద్యపాన నిషేధం అంటే మేము పరిపూర్ణ మద్యపాన నిషేధం అంటాము అని హెల్త్ పర్మిట్స్ రద్దు చేశారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, సంపూర్ణ మద్యపాన నిషేధం, యాభై రూపాయలకు కరెంట్ ఇవ్వాలని మూడు వేల కోట్ల రూపాయలు అదనంగా పన్నులు వేశారు. ఆరు నెలలు అయినా మాటను నిలబెట్టుకున్నారా? మూడు ప్రధాన వాగ్ధానాలను తుంగలో తొక్కిన చరిత్ర వీరిది కాదా? రెండు రూపాయలకు కిలో బియ్యం ఉన్నదానిని, మూడున్నర రూపాయలు ఒకసారి చేశారు, అయిదు రూపాయల పావలా ఒకసారి చేశారు. అంచెలంచెలుగా పెంచుకుంటూ పోయి సామాన్య ప్రజల యొక్క స్థితిగతులను పూర్తిగా దిగజార్చుకుంటూ పోయిన ఘనత వీరిది.

అధ్యక్షా, కరెంట్ ఛార్జీల విషయానికి వద్దాము. యాభై రూపాయలకు కరెంట్ ఇస్తామని అధికారంలోకి వచ్చాకా యాభై రూపాయలకు కరెంట్ ఇవ్వకుండా, రెండు వందల యాభై రూపాయలు, మూడు వందల యాభై రూపాయలు, నాలుగు వందల యాభై రూపాయలు, అయిదు వందల యాభై రూపాయలు ఈ విధంగా పెంచుకుంటూ పోయారు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు గృహావసరాలకు, పరిశ్రామికావసరాలకు, వాణిజ్యావసరాలకు సంబంధించిన కరెంట్ ఛార్జీలను ఏడు సార్లు పెంచిన ఘనకీర్తి వారిది కాదా? కరెంట్ ఛార్జీలు కట్టలేకపోతున్నారని, మేము, మా కమ్యూనిస్ట్ సోదరులు 11 రోజులు నిరవధిక నిరాహారదీక్ష చేస్తే, కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అత్యంత దారుణంగా కాల్చిన క్కీర్తి వారిది కాదా? ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? ప్రజలకు సంబంధించి మేలు చేసే విషయంలో వాళ్లకు చిత్తశుద్ధి ఉంది అంటారు, మాకు చిత్తశుద్ధి లేదంటారు. ఎవరికి చిత్తశుద్ధి ఉంది? మేము చెప్పిన మాటలను నిలబెట్టుకున్నామా లేదా? ఈ

నాలుగు సంవత్సరాల మా చరిత్ర, తొమ్మిది సంవత్సరాల వాళ్ల చరిత్ర చూడమని అంటున్నాము. ఏ ఒక్క రోజూ చెప్పిన మాట నిలబెట్టకుండా పోయింది లేదు. మాట నిలబెట్టుకునే విషయంలో మేము ముందు ఉంటాము. చిత్తశుద్ధిని గురించి వాళ్ల దగ్గర నుండి పాఠాలు నేర్చుకునే పరిస్థితి రాకూడదని భగవంతుడిని ప్రార్థిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 8.30 AM tomorrow i.e., on 18th March, 2008)

.

(The House then adjourned at 1.38 PM to meet again at 8.30 AM tomorrow i.e., on 18th March, 2008)